ఆంధ్ర సచిత్ర వారపత్రిక

31-7-81
125 పైసలు



SARASWATA NIKETANAM
NO
VETAPALEM

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు
[1938 1972]

శుక్రవారం : 31-7-'81
దుర్మతి నామ సం. ఆషాఢ , అమావాస్య
సంపుటము 74 : సంచిక 46

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్ట్‌లో ఏడాది చందా రు. 67-60
ఆరు మాసాల చందా రు. 33-80
విడిప్రతి వెల రు. 1-25 పైసలు
ఆంధ్ర పత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక



ఈ ఏటి "వింబుల్డన్"

3.7.1981 సంచికలో ప్రచురించిన వింబుల్డన్ చాలా బాగుంది.


ఇక ఈ ఏటి వింబుల్డన్‌కి వద్దాము. 'సూపర్ బ్రాట్' జాన్ పీటర్ మెక్‌న్రో జాన్‌బోర్గ్‌ని 4–6, 7–6, 7—6, 6–4 స్కోరుతో ఓడించి బోర్గ్ 5 సంవత్సరాలుగా ఏలుతొస్తున్న వింబుల్డన్‌ని తన స్వంతం చేసుకున్నారు. మెక్‌న్రో వింబుల్డన్ టైటిల్‌ని మాత్రమే గెలుచుకున్నాడు. ప్రజా హృదయాలను గెలువలేకపోయాడు. ఆయన తన చెడ్డ నడవడిక వలన దగ్గర దగ్గర 14,000 డాలర్లు జుర్మానా కట్టవలసి వచ్చింది. ఆయన తన దేశీయుడే అయిన పీటర్ ఫ్లెమింగ్‌తో కలిసి డబుల్స్ టైటిల్ రెండవసారి గెల్చుకున్నారు.

స్త్రీల చాంపియన్‌షిప్‌లో క్రిస్ ఎవర్ట్ లాయిడ్ 19సంవత్సరాల హానా మాండికోవాను 6—2, 6–2 స్కోరుతో ఓడించి తన గొప్పతనాన్ని మరొక్కసారి ఋజువు చేసుకున్నారు. ఆమె వింబుల్డన్ గెలవడం ఇది మూడవసారి. ఇంతకుముందు 1974—76లలో గెలిచారు. మరియు 1976 1980 సం.ల మధ్య మూడు సార్లు ఫైనల్‌కు చేరుకున్నారు. డబుల్స్ మార్టినా నవ్రటిలోవా, పామ్‌ష్రివర్‌లు, మిక్సిడ్ డబుల్స్ మాక్‌మిలన్, బెట్టీస్టోవ్‌లు గెల్చుకున్నారు.

అమృతరాజ్ బ్రదర్స్ భారతీయులు కూడా టెన్నిస్‌లో మేటివారే అని నిరూపించారు. విజయ్ అమృతరాజ్ బహు చాకచక్యంగా ఆడి సింగల్స్, డబుల్స్, మిక్సిడ్ డబుల్స్ మూడిటిలోను క్వార్టర్ ఫైనల్స్ చేరుకున్నారు. విజయ్, కానర్స్‌ల మాచ్ చాలాకాలంవరకు గుర్తు ఉంటుంది. వచ్చే సంవత్సరం విజయ్ ఇంకా ముందుకి వస్తాడని ఆశిద్దాం.

బి. నాగభూషణం [హైదరాబాదు]

(58 వ పేజీ చూడండి)



సీరియల్

నర్సింగ్‌హోం

శ్రీరంగం

(గత సంచిక తరువాయి)

రాధాకృష్ణ ప్రాక్టీసు ఎక్స్‌ప్రెస్ రైలులాగా వేగం అందుకుంటూంది. అతను వొచ్చినవాళ్లకు సర్టిఫికెట్‌లు దండిగా రాసేయడం మొదలుపెట్టేడు. అతనికి రోజుకి నలభై రూపాయలు వొట్టి సర్టిఫికేట్‌ల మీనే ఉంది. యీమధ్యే వొక వెస్పా కూడా కొనేసాడు. వొకరోజు ఎక్స్‌కౌన్సిలర్ అతనితో 'డాక్టరూ! యిక్కడ వొక లేడీ డాక్టరు కూడా ఉంటే మంచిదోయ్. నువ్వు ఎక్కడినుంచైనా వొక లేడీ డాక్టర్ని పట్టుకురా' అన్నాడు.

రాధాకృష్ణ ఆలోచించ సాగాడు. తను ఒక లేడీ డాక్టర్ని పెట్టుకుంటే కనీసం ఒక ఆరువందలయినా యివ్వాలి నెలకు. అలాచేసే దానికంటే తన వాళ్లనే ఉంచుకుని ఆ ఆరు వందలు కూడా దక్కించుకుంటే!

ఆరోజు రాత్రంతా అతని బుర పనిచేసి వేడెక్కిపోయింది. మర్నాడు ప్రొద్దున్న నిద్ర లేస్తూనే భార్యతో 'నిన్ను కొద్దిరోజుల్లో డాక్టర్ని చేసేస్తున్నాను' అన్నాడు.

'ఏంటండీ, కలలో మాట్లాడుతున్నట్టు ఉందే! నిద్ర లేవండీ' అంది.

'కలకాదే తల్లీ! యిదంతా భవిష్యత్ ప్లాన్ మనది. నేను మేల్ డాక్టర్ని, నువ్వు లేడీ డాక్టరుని. మొగ కేసులు నేను చూస్తే, ఆడకేసులు నీవు చూడు పూని.'

'వైద్యంగురించి నాకు ఏమీరాదు. నేనేం చూడగలను'

'నేర్చుకోవటం ఏంకష్టం కాదులే. నెల రోజుల్లో నీకు అంతా నేర్పించేస్తాను.'

'నాకు భయంగా ఉందండీ'

'నువ్వు యింకో మాట మాట్లాడకు, అంతా నేను చూసుకుంటాను' అని యీరోజునుంచి నివు క్లినిక్‌కిరా. కేసులు చూసేవిధానం, వాటికి వాడే మందులూ అన్నీ చెపుతాను. తొందరలో వొక ఆర్. ఎం.పీ. డిగ్రీ తీసి నీ బోర్డు వేసేస్తాను.

సుగుణ రోజూ రాధాకృష్ణతో క్లినిక్‌కి వెళసాగింది. అతను ఆమె చేత థీరప్టిక్ యిండెక్సులూ, మెడికల్ గైడూ చదివించి, తనకు తెలిసిన వైద్య విజ్ఞానం అంతా వొక వారం రోజులలో పంచేసేడు. మరో వారాని కల్లా డిగ్రీతీసి యిచ్చేడు.

రాధాకృష్ణ కాలేజీకి అయితే సాధారణంగా వెళ్లడు. కాని హాస్పిటల్‌కి మాత్రం రోజూ వెడతాడు. అక్కడ తన క్లినిక్ పేషంట్లకు కావలసిన పరీక్షలన్నీ చేయించి, ఫిజీషియన్‌కి కఠినమైన కేసుల్ని తల్లి అనో, అన్న అనో, తమ్ముడనో చూపించి అతను చెప్పిన ప్రిస్క్రిప్షన్ తన క్లినిక్‌లో యిచ్చేవాడు. బయట యాభై రూపాయలు అయ్యే పరీక్షలు ఆసుపత్రిలో ఫ్రీగా చేయించి అక్కడడాక్టరుకి యివ్వాలి అంటూ పేషంటు దగ్గరనుండి డబ్బు కొట్టేసేవాడు. అతని వీధిలోంచి ఎవరు ఆ ఆసుపత్రిలో చేరినా 'డాక్టరుగారూ! మా వాళ్ళు ఎడ్మిట్ అయేరు – కొంచెంచూసుకోండి' అనేవాడు. ఇతను తెల్లకోటు వేసుకుని మెళ్లో స్టెతస్కోపుతో ఆసుపత్రిలో అడుగులేని హీరోగా తిరుగుతూ, తన్ను చూడనున్న పేషంటును వొకసారి పలకరించి, మర్నాడు రోగి తాలూకు వాళ్లతో మీరు పెద్ద డాక్టరుకు కొంచెం ముట్టచెపితేబాగుంటుంది అన్న సలహాయిచ్చి, వాళ్ళ దగ్గరనించి వొక యాభయ్యో, వందో పిండేసి, అక్కడ వుండే అసిస్టెంటు డాక్టరుకి కాఫీయో టీయో వాటితో పని జరగకపోతే లంచమో యిచ్చి రోజుకు పేషంటుని రెండు మూడు సార్లు పలకరించేటట్టు చేసేవాడు.

ఇప్పుడు రాధాకృష్ణ జేబుల్లో పుష్కలంగా డబ్బు ఆడుతూంది. వీటికి తోడు భార్యకు ఆర్. ఎం పీ. యిప్పించి ఆమెను డాక్టరుగా చెలామణి చేసేస్తున్నాడు. ఆడ పేషంట్సను ఆమె చూసేస్తూంది.

రోజులు సాఫీగా దొర్లిపోతున్నా రాధాకృష్ణలో తృప్తి అంటూ లేదు. అతనికి క్లినిక్‌లో రెండూ మూడూ ప్రతీ పేషంటు నించీ తీసుకోడం, విసుగు అనిపిస్తూంది. ఈ చిల్లరగా సంపాయించేదానికంటే కొంచెం ఘనంగా సంపాయించాలనీ కోరిక పుట్టింది.

అతను ఆలోచించీ, ఆలోచించీ 'యివి ఎబార్షను రోజులు. తమకూడా ఎబార్షన్స్ మొదలుపెట్టాలి. ప్రజలలో అవినీతి అతిగా ప్రబలిపోయింది. అదే తనకి పెట్టుబడి.'

రాధాకృష్ణ ఎబార్షన్ కేసుల గురించి వెతకసాగేడు. ఎవరేనా బయట ఉండలేదు అంటూవస్తే ఎబార్షన్‌చేయాలి అని అనటం మొదలు పెట్టేడు. కొంచెం అనుభవంలో ఉన్న డాక్టరుతో మాట్లాడి, ఆ డాక్టరు ఎబార్షన్ యితని డిస్పెన్సరీలో చేసేటట్టూ ఆమెచేసినందుకు వొక యాభై ముట్టచెప్పేటట్టూ వొడంబడిక చేసుకున్నాడు.

వొక పదిహేను కేసులు ఆ డాక్టరు చేస్తున్నప్పుడు చూసిం తరువాత 'హోవ్ యింతేనా! యీ మాత్రం నేను చేయలేనా' అన్న తేలిక భావంతో ఆ డాక్టరును పిలవడం ఆపేసి తనే స్వతంత్రంగా మొదలుపెట్టేసేడు!

ఆ చుట్టుప్రక్కల రాధాకృష్ణ ఎబార్షన్ చేస్తున్నాడు అని తెలిసింది. దినం విడిచి

జరిగినకథ – 2: డాక్టర్ రాజా ఎం. డి. లో గోల్డ్‌మెడల్ సంపాయించుకొంటాడు. ఇప్పుడు అతను తన కుటుంబాన్ని మోయవలసి వున్నది. రాజా, మంజుల ఇరువురూ ఒకరినొకరు పరస్పరం ప్రేమించుకొంటారు. అతను ప్రాక్టీసు పెట్టి, కొంత ఆర్థికసామత చిక్కిన తరువాత పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకొంటారు. డా. విశ్వం సహాయంతో ప్రాక్టీస్ పెడతాడు రాజా. ఎం. బి. బి. యస్‌పూర్తి కాకుండానే కొంతడబ్బు ఖర్చుపెట్టి ఆర్. ఎం. పి డిగ్రీ తీసుకొని డిస్పెన్సరీ తెరుస్తాడు డా. రాధాకృష్ణ.

దినం వొక కేసు రాసాగింది కేసుకు రెండు వందలు నించి నాలుగు వందలదాకా తాహతుమబట్టి తీసుకొనేవాడు. తన అన్ని ఆదాయాలకంటే యీ ఆదాయమే చాలా బాగుంది. ఎంత తక్కువ చూసుకున్నా నెలకు రెండువేలు ఎక్కడికీ పోవటంలేదు.

రోజులు గడుస్తున్నకొద్దీ, అతనికి కేసులు ఆ చుట్టుప్రక్కల్నించే కాకుండా దూరంనించి కూడా రాసాగేరు. ఇప్పుడు అతను పద్ధతి కొద్దిగా మార్చేడు. కేసురాగానే వాళ్ళ పేరూ, అడ్రసూ తీసుకొనేవాడు. ప్రశ్నలడిగి తెలుసుకోవలసిన సంగతులు తెలుసుకుని ఫీజు యింత అని చెప్పేవాడు. 'వాళ్ళు రేపు వస్తాం' అని వెళ్ళి, మర్నాడు రాకపోతే రెండు రోజులు ఆగి వొక పోస్టు కార్డు రాసేవాడు. ఫీజులో యిరవై అయిదు తగ్గించేసేంటూ, ఇంకొక వారం చూపి మరో ఉత్తరం రాసేవాడు— యాభై తగ్గించానంటూ అలా వారం వారం ఉత్తరాలు పంపేవాడు— వాళ్ళు వొచ్చేదాకా, వాళ్ళు రావడం తప్పనిసరి అయేది. ఆ కార్డు ముక్కగాని మరెవరిచేతిలో అయినా పడితే రహస్యం బట్టబయలు అవుతుందనీ, ఉత్తరాలు ఆపించి తమ పరువు గుట్టుగా ఉంచుకొనేందుకు విధిగా తప్పనిసరి అని అతని వద్దకు వాళ్ళు రావలసి వచ్చేది

ఇప్పుడు రాధాకృష్ణ స్వంత యిల్లు కట్టుకునే ఉద్దేశంలో ఉన్నాడు. విక్స్ కౌన్సెలర్ 'డాక్టరూ! మనదగ్గర ఆడడాక్టరూ మొగడాక్టరూ ఉన్నారు వొక్క నర్సింగ్‌హోం తక్కువ. ఆలోచించు' అని అంటూండేవాడు.

* * *

డాక్టర్ శేఖర్‌ని వాకింగ్ ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ సర్జరీ అంటారు. అతను పొట్టిగా వీరగా ఉండీ, ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూన్నట్టు ఉంటాడు. అతన్ని సర్జరీలో ఏ ప్రశ్న వేసినా దానికి జవాబు గంటల తరబడి ఆపకుండా తడుముకోకుండా చెప్పగలడు. అతను ఏక సంథాగ్రాహి అని అంటారు. అతనిలోకం సర్జరీయే. వార్డు వర్కు పూర్తి చేసుకుని ఎప్పుడూ లైబ్రరీలో కూర్చుని జనరల్స్ రిఫర్ చేస్తూంటాడు. ఆ హాస్పిటల్ లైబ్రరీని క్షుణ్ణంగా వాడుకుంది అక్కడ అతను వొక్కడే! అతను స్టూడెంట్సులో చాలా పాప్యులర్. అతను క్లాస్ తీసుకుంటున్నాడంటే పిల్లలు విండిపోయేవారు. అతనికి వొట్టి నాలెడ్జే గకుండా, చెప్పేతీరు కూడా బాగా తెలుసు. అతను క్లాస్‌కి ఎప్పుడూ ప్రిపేర్ అయిరాడు. అయినా ప్రిపేర్ అయిన ప్రొఫెసర్లకంటే చాలా బాగా చెప్పగలడు. డాక్టర్ విశ్వం ఆసుపత్రిలో సివిల్ సర్జన్‌గా పనిచేస్తూన్న రోజుల్లో, డాక్టర్ శేఖర్ అతని అసిస్టెంటుగా చేరేడు. విశ్వానికి శేఖర్ అంటే అమిత అభిమానం, గౌరవం. డాక్టర్ విశ్వం ఎప్పుడూ కేసుల్లో చాలా బిజీగా ఉండడంవల్ల అతని సర్జరీ క్లాసులు అన్నీ శేఖరే తీసుకొనేవాడు

మొదటో వొకసారి విశ్వం శేఖర్‌తో 'డాక్టర్! మీకు ప్రయివేట్ క్లినిక్ లేదని



విన్నాను. విందుకు పెట్టరండీ?' అంటూ అడిగేడు.

'నాకు ప్రాక్టీస్‌మీద అంత యింటరెస్టు లేదు సార్.'

'యీ కాలంలో యింటరెస్టు అంటూ చివరికి ఉండి ఏడిపింది. అయినా యింటరెస్టు కడుపు నింపుతుందా? డబ్బోయ్! యీ కాలంలో—ధరలు రోజురోజుకీ హెచ్చేకాలంలో మనుషులకు కావలసింది డబ్బు. మరలా పనిచేసి దాన్ని సంపాయించాలి.'

'మరలానే కాదుసార్. దాన్ని సంపాయించాలంటే వ్యక్తిత్వాన్నీ చంపుకోవాలి.'

'అంటే?' అన్నాడు విశ్వం.

'ఫర్ ఎగ్జాంపుల్— మనం రోజూ ఎన్నో ఎపెండిసైటిస్ అంటూ కేసులకి ఆపరేట్ చేస్తాం. కాని అందులో అన్నీ ఎపిండిక్స్ ఉండవు. కడుపు చీరేంకదా అని ఎపెండిక్స్ తీసేస్తాం. పేషంట్లు తాలూకు వాళ్ళకు ఎపెండిక్స్ తీసేసేం నొప్పికి అని చెబుతాం. అంతేకాని ధైర్యంగా, నేను ఆనొప్పిని ఎపెండిసైటిస్ అని అనుకుని ఎబ్డామిన్ ఓపెన్ చేసేను. నా డయాగ్నసిస్ తప్పు — అయినా ఎప్పుడేనా ఎంపెడిసైటిస్ రాకుండా ఎపెండిక్స్ తీసేసేను అని ఎంతమంది ధైర్యంగా చెబుతారు? నూటికి వొక్కరైనా ఉన్నారా సార్?'

విశ్వం ముఖంలో రంగులు కొద్దిగా మారిపోయేయి. సాధారణంగా అతను ప్రతీ కడుపు నొప్పికి అపెండిక్సు రీజన్‌లో ఉండాలేగాని నొప్పిని అపెండిక్సు అని ఆపరేట్ చేస్తాడు. ప్రాక్టీసులో తను యింకో సంగతి చూసేడు. కొంచెం విపరీతంగా ఉన్న నొప్పిని, యిది మామూలు కడుపునొప్పి అంటే పేషంటు అసంతృప్తి చెందుతాడు. యింకో సర్జను దగ్గరకు పోతాడు. అదే యిది ఎపెండిక్స్ అని, మందులు వాడి చూద్దాం. తగ్గకపోతే ఆపరేట్ చేద్దాం అని అంటే పేషంటుకి డాక్టరు జబ్బు గుర్తు పట్టేరు అన్న తృప్తి కలుగుతుంది.

వీటిని విన్నింగ్ మానర్స్ అంటారు కాని దీన్ని తన వ్యక్తిత్వాన్ని చంపుకుని ఆ పేషంట్ యిచ్చే డబ్బుకు ప్రలోభ పడడం అనరు.

ఈ సంగతే శేఖర్‌కి చెప్పేందుకు ప్రయత్నం చేసి విఫలం అయేడు.

శేఖర్ ఉద్దేశ్యంలో ప్రయివేట్ క్లినిక్ అంటే తన్ను తాను చంపుకోవడం అన్న మాట. అతనికి యీ సంగతి తెలియదు చాలా సీరియస్ ఉన్నకేసుల్ని యింకో గంటలో చనిపోయే కేసుల్ని తను 'నీకేం ఫర్వాలేదోయ్ యింకో పదేళ్ళదాకా!' అని అన్న సందర్భాలు కూడా ఉన్నాయి. సివిల్ సర్జన్, ఫస్ట్ యూనిట్ ఛీఫ్, ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీ అయి వుండి తను గంటలో పోయే కేసును గుర్తు పట్టలేడా? అయినా అలా ఎందుకు చెబుతాడు తను?

ప్రతి మనిషికీ చావుఅంటే భయం దాన్ని ఎదుర్కొనేది బ్రతకుతాను అన్న ఆశతోనే. ఆ ఆశనే తను పేషంటులో కల్గిస్తున్నాడు. అది తప్పా? అంత మాత్రం చేత తన కాంషియస్‌ను చంపుకుంటున్నాడా? ఈ మెడిసన్ ఉద్దేశం ఆయుష్షను పొయ్యడం కాదు. టైము వస్తే చావును ఎవరూ ఆపలేరు. కాని బ్రతికున్నంత కాలం జీవితాన్ని భరించేటట్టు చెయ్యడమే. తగ్గించే బాధల్ని తగ్గించి, తగ్గించలేని బాధల్ని అణగగొట్టేందుకు ప్రయత్నించి, అణచలేనిబాధల్ని మనిషి భరించేటట్టు చేయుడమే యీ మెడికల్ సైన్సు చేసే సేవ.

తనకు ఎందరో ఎడ్వాన్స్‌కాన్సర్ పేషంట్లు తెలును వాళ్ళుపడే నొప్పి ఆ ఏడ్పులూ ప్రక్కనుండి ఎవరూ భరించలేరు. అనరకాన్ని వాళ్ళచేత చవిమాపిస్తూ యింకా యెందుకు బ్రతికుండాలా అనిపిస్తుంది. కాని...

మెడికల్ సైన్సుకు ఎవరి ప్రాణం తీసే అర్హత లేదు. మెర్సీకిలింగ్ అంటూ ఇందులో లేదు. బాధపడుతూ చావు గురించి ఎదురు చూసేవాళ్ళను పెథిడీన్ అనే మత్తు యింజక్షనులో ఉంచడమే. ఇవన్నీ కాంషియస్‌ని



చంపుకోవడం అయితే- తను చేస్తున్నదీ కాంషియస్‌ని చంపుకోవడమే. అలా అని వాదిస్తే ప్రయోజనం లేదు. ఈ శేఖర్ మైండ్ వన్‌వే ట్రాఫిక్కు అందులోంచి బయటకు రావడమేకాని ఏదీ ఎక్కదు. అందుకే తను నోరు మెదపకుండా కూర్చొని శేఖర్‌ని చూసేడు.

మామూల్మాలు కాటన్ చొక్కా, కాటన్ పాంటు, నొత్తుగా నూనెతో దువ్వుకున్న తలతో, యితను అసిస్టెంటు అంటే నమ్మ లేకుండా ఉండేటట్టు ఉన్నాడు.

నోరు విప్పితే అతని సర్జరీ ధాటికి ఎవరూ తాళలేరు. అలాంటి శేఖర్ ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నాడు. అతనికి సహాయం చెయ్యాలని తనకు చాలా గాఢంగా కోరిక ఉంది. అతను తన మనస్సులో అలా నొప్పించినా 'శేఖర్ పోనీ నీకు క్లినిక్ పెట్టుకోవాలని లేకపోతే నాదగ్గర అసిస్టెంటుగా క్లినిక్‌లో చేరు నేను...' తనని వాక్యం పూర్తి చేయ నీయలేదు.

'సారీసార్' అంటూ 'రొటీన్ కేసులు అంటే నాకు బోర్‌సార్. కేసు ఎప్పుడూ ఛాలెంజింగ్‌గా ఉండాలి. అంతేకాని మనం ఎమీబియాసిస్ డైయాగ్నిస్ చేస్తే — అదిఎమీబియాసిస్ అని స్టూల్‌రిపోర్ట్ వస్తే అందులో థ్రిల్ ఏం ఉంది సార్. యీ హైడ్రోసీల్‌లూ, హెర్నియాలూ, జీజేలూ, యివన్నీ ఎంత కంటే చేస్కోటానికి సార్ రేర్‌కేస్ సర్జరీ చేసి, అది సక్సెస్ చేస్తే అందులో ఉన్న ఆనందం సంవత్సరం రొటీన్ సర్జరీలో కూడా ఉండదుసార్.

శేఖర్ నైజం మనస్సులో ఉన్నది చెప్పేయడం. అతను మెప్పుకోసం మాట్లాడే మనిషికాదు. యీ సంగతి విశ్వానికి మొదటి నించే తెలిసి ఉండడం నించి యిలాంటి సమాధానాలే అతను ఆశించి ఉండడంవల్ల అతను అంతగా బాధపడలేదు.

'సరే, శేఖర్! నీకు కావలసిన ఛాలెంజింగ్ కేసులు ఎడ్మిట్ చేసుకుని మస్యేం ఆపరేషన్లు చేసుకోవాలనుకుంటావో చేసుకో. దానికి నా అభ్యంతరం ఏం ఉండదు' అన్నాడు విశ్వం.

''థాంక్యూసార్' అన్నాడు శేఖర్.

సాధారణంగా సివిల్ సర్జన్ చేతిలో బెడ్‌సు అన్నీ ఉంటాయి. అసిస్టెంట్లకు ఎడ్మిట్ చేసుకునే హక్కుగాని, స్వంతంత్రించి ఆపరేషన్ చేసే అధికారంగాని ఉండవు. అసిస్టెంటు కేసు ఎడ్మిట్ చేసి, ఆపరేషను చేసుకోవాలంటే బాస్ పర్మిషన్ తీసుకోవాలి. అందుకే అసిస్టెంట్లు ప్రయివేట్‌గా చిన్న చిన్న కేసులే పట్టుకుంటారు. ఎడ్మిషన్ అవసరంలేనివీ, మైనర్ థియేటర్లో ఆపరేషన్ జరిగే కేసులే వారిపాలబడుతూంటాయి. అంటే యాబ్సిస్ తెరవడం, కార్న్స్ కోయడం, చిన్న చిన్న సిస్టులు తీయడం యిలాంటివి అన్నమాట. ప్రతీ అడ్మిషన్ రోజూ, డ్యూటీ ర్లైన్, బాస్ ఎక్కడున్నా ఎడ్మిట్ చేసుకున్న ఎమర్జన్సీల గురించి ఫోన్ చేయాలి. వొకవేళ ఆపరేషన్ అవసరముంటే

ఈడాక్టరు లావుతగ్గటానికి
మందిస్తాడంటే నాకు నమ్మకం
కలగటంలేదు వదినా!



అతనికి ఆ కేసులో యింటరెస్టు ఉంటే అతనే వొచ్చిచేస్తాడు. వొకవేళ అతనికి అంత పట్టింపు లేకపోతే అసిస్టెంటునే కావలసింది చేయమంటారు. కొంతమంది సర్జన్లు ప్రతీ ఆపరేషనూ వాళ్ళేచేయాలంటారు. అలా కాకుండా 'నీ యిష్టం నీకేంకావాలో నీవు చేసుకో' అనే విశ్వంలాంటి సర్జన్లు చాలా తక్కువగా ఉంటారు.

శేఖర్ సర్జరీ చాలా నీట్‌గా ఉంటుంది. అతను తొందరపడడు. మెల్లగా కావలసినంత తీరిక తన దగ్గర ఉన్నట్టు చేసుకుంటూపోతాడు. అతను మామూలు కేసులు పట్టుకుని ఉంటే విశ్వం కంటే మంచి సర్జను, చాలా మంచి హస్తవాసి అన్న పేరు గడించి ఉండేవాడుకాని, అతను వట్టి కేసులన్నీ అందరూ విడిచివేసిన కేసులు. ఏ సర్జనూ కత్తిపెట్టననేవారు. పేషంటుగాని చేసే సర్జనుచేతిలో చనిపోయిందంటే అతనికి చెడ్డపేరు. మన పేషంట్లు వివరి ట్రీట్‌మెంటులో వయినాకేసు చనిపోతే విందుకు పోయింది? అని ఆలోచించరు. 'అతని హస్తవాసి మంచిది కాదు.అతను చేయి వడితే కేసు ఠక్కున విగురుతుంది'అని అంటారు.

శేఖర్‌కి కూడా అదే పేరొచ్చింది. పేషంటు అతన్ని యముడు అనేవారు. కాని కాంప్లికేటెడ్ కేస్, హోప్‌లెస్ కేసు ఉంటే శేఖర్ చేయట్టవలసిందే. అతని డేరింగ్ ఆపరేషన్లు చూసి, అందరూ ఆశ్చర్యపోయేవారు. ఎప్పుడయినా ఒక రోజు యితను నోబుల్ లారెట్ కాక మానడు అనుకునేవారు కూడా.

విశ్వానికి శేఖర్ ఆపరేషన్లు చూసి, 'శేఖర్ నువ్వు ఫారిన్ వెళ్ళిరా, నీకు స్కోపు చాలా ఉంటుంది. అక్కడ వుండే పరికరాలతో వసతులతో నీవు చాలా ముందుకు పోగలవు' అన్నాడు.

'వొద్దుసార్ ఇక్కడ బాగానే వుంది.'

'లేదయ్యా! నీ అంత నాలెడ్జి ఉండే డాక్టరుకు యీ హాస్పిటల్స్ సరిపోవు' అంటూ పోరుపెట్టి, అతనిచేత సరే అనిపించి రెండు సంవత్సరాల లీవ్ యిప్పించి ఫారిన్ పంపించేడు.

శేఖర్ ఫారిన్ వెళ్ళి మూడు నెలలయినా తిరక్కముందే ఇండియా తిరిగి వచ్చేసేడు. అతన్ని వార్డులో చూసిన విశ్వం 'యిదేంటి?' అన్నాడు.

'మనం ఏంటో యిక్కడ వించి ఫారిన్ ఫారిన్ అంటూ అనుకుంటాం సార్.అక్కడికి వెళితే మనకు కేష్ షీట్లు రాయడం, డ్రెస్సింగులు మార్చడం, యింజక్షన్లు యివ్వడం యిదీసార్ వాళ్ళు యిచ్చే పని— మొదట్లో నాకు— సింపుల్ స్ట్రెయిట్ ఆపరేషన్లు చెయడం అంటేనే విసుగు. అలాంటిది నేను డ్రెస్సింగులు చేస్తానా! తిరిగి వచ్చేసేను సార్.' అతను వెళ్ళి వచ్చేటప్పటికి పదివేలు ఖర్చు అయింది ఇక్కడా అక్కడా అప్పుచేసి ఎలానో సర్దేసేడు.

శేఖర్ భార్య మధు అతను ఫారిన్ వెళుతు

న్నాడంటే చాలా సంతోషపడింది. ఆమెకు ఫారిన్ వెళ్ళిన ప్రతివాడూ పెద్ద హీరో. అక్కడ వొక అయిదేళ్ళు ఉండి తిరిగొస్తే, వొక అయిదు లక్షల ఆసామి అయినట్టే. తన భర్తకీ ధనవంతుణ్ని కావాలనే కోరిక పట్టుకున్నదన్నమాట! అంటూ సంతోష పడింది. ఆమె శేఖర్ డబ్బు ఆర్జనలో పడే, సంవత్సరం పాటు శనివారాలు చేస్తానని వెంకటేశ్వరునికి మొక్కుకుంది. అతను ప్లేన్ ఎక్కిన వారంనించే మొదలు పెట్టింది– శనివారాలు ఉపవాసాలు చేయడం. డబ్బుతో కాకుండా పదివేల రూపాయల అప్పుతో మూడు నెలలు కాకుండా తిరిగివచ్చిన భర్తను చూస్తూ కసితో శనివారాలు వొదిలేస్తూ, ఆ రోజునించి ఆఖరికి దేవుడికి దీపం కూడా వెలిగించడం మానేసింది.

శేఖర్ తిరిగి వచ్చి తొందరలోనే తన పాత ప్రఖ్యాతి పొందసాగేడు. అతని దగ్గరకి కేసులు వెళ్ళాలంటే భయపడేవారు. హోపీలో విశ్వం అలా ఊపిరి తిరగకుండా కేసులు పరీక్ష చేస్తూంటే శేఖర్ సాధారణంగా ఖాళీ గానే కూర్చొనేవాడు. ఎవరినైనా విశ్వం శేఖర్ దగ్గరికి పంపిస్తే 'మీ దగ్గర చూపించుకోవాలనే వచ్చాం సార్. మీరు చూస్తే చూడండి లేకపోతే పొమ్మనండి, మాకు మీచేత పరీక్ష చేయించుకునే అదృష్టం లేదు అనుకుంటాం?' అనేవారు.

శేఖర్ మరీ పిచ్చికేసువస్తే, హోపిగ్గా పరీక్షచేసి, తను తీసుకుని చేసేవాడు.

శేఖర్ భార్య మధు భర్తతో చాలా విసిగి పోయింది, జీవితంలో. అతను వీం. యస్. పిపెష్లెంటు సర్జన్ అని పెళ్ళికి వొప్పుకుంది. ఆమెకు డాక్టర్లంటే చాలా చలాకీ అయిన వాళ్ళూ, ఉషారుగా, సరదాగా ఉండేవాళ్ళు అనుకుంది. కాని శేఖర్ని పెళ్ళి చేసుకున్న తర్వాత ఆమెకు 'డాక్టర్లలో కాదు అసలు మనుషుల్లో యిలాంటి మనిషి అంటూ ఉంటారా?' అన్న అనుమానం కలిగింది. అతనికి ఏ సరదాలేదు. వొక సిగరెట్ తాగడు, వొక్కపొడి వేసుకోడు. మంచి బట్టలు వేసుకోడు. యివన్నీ వొక ఎత్తు అతను తల దువ్వుకోవడం వొక ఎత్తు. శేఖర్‌కి జుత్తు పలచన. దీనికితోడు నీళ్ళు పెట్టి, ఇస్త్రీ చేసినట్టు దువ్వుతాడు 'అలా దువ్వకండీ, బాగుండదు కొంచెం ఎత్తుగా వొచ్చేటట్టు దువ్వుకోండి' అంటే 'బస్సులో

నర్సింగ్ హోం

నేను వెళ్తే ఆ గాలికి తలంతా చిందర వందరయి, చాలా అసహ్యంగా ఉంటుంది. అలాంటి తలతో ఆసుపత్రికి ఎలా వెళ్ళను?' అంటాడు.

అతను మూడు నెలలకోసారి క్షవరానికి వెళతాడు వెళ్ళి మంగలివానితో 'బాగా చిన్నగా చేసేయ్' అని తలవంచుకుని కూర్చుంటాడు. మంగలివాడు 'అయిందిసార్' అనేదాకా తల ఎత్తడు.

అయింతర్వాత తలఎత్తి 'యింకా అంత పెద్దవి ఉంచేసేవేంటి? ఇక్కడకాస తీసేయ్' అని అంటే అతను సార్ యింక తియ్యడం కాదండీ! ఇప్పటికే వెంట్రుకలు లేచి నిలబడు న్నాయ్. యింకా తీసేస్తే, మీ తల చర్మం కనిపిస్తుంది' అని బతిమాలి కుర్చీ లోంచి అతన్ని లేవగొడతాడు.

ఇంటికి వచ్చిన భర్తతో 'యిదేంటండీ, ఆ తలకట్టు' అంటూ మొత్తుకుంటుంది. 'ఏదోవొకటి ఉండనీలెమ్దూ, అయినా మనం ఏం? యింకాకాలేజీ స్టూడెంటమా? లేటెప్పుగా కత్తిరించుకోడానికి' అనేవాడు.

మధు మొదట్లో 'మీరు అందరిలాగే ప్రాక్టీసు పెట్టండీ!' అనేది.

దాన్ని గురించి యింట్లో కొన్నాళ్ళు వొక యుద్ధమే చేసింది. మాటలు విని, జవాబు చెప్పేవాళ్లతో యుద్ధం చేయడం సాధ్యంకాని, తలవొంచుకుని పుస్తకం చదువుతూ, ప్రక్కన పిడుగులు పడ్డా తెలియని వాళ్ళతో యుద్ధం యేంటి? ఆమె నోరుఎత్తి ప్రక్కవాళ్ళకు వినబడేలా అరుస్తున్నా, శేఖర్‌కి తెలిసేది కాదు తన సర్జరీ చదువులో తన్ను పరిస రాల్ని మరచిపోయేవాడు.

పోన్లే యితను ప్రాక్టీసు పెట్టడు, శుభ్రంగా సాయంత్రాలు అలా జంటగా సంతో షంతో గడుపుదాం అనుకుంది. కాని ఆసుపత్రి రెండుకే అయినా యితను ఏడు దాకా రాడు. లైబ్రరీ అంటూ దాన్నే పట్టు కుని ఊగులాడుతాడు! అది చాలదన్నట్టు యింటికి పుస్తకాలు తెచ్చుకుంటాడు.

మీ చదువేదో ఆ లైబ్రరీలోనే కానీండి; ఇంటికి వచ్చింతరువాత నాతో మాట్లాడండీ అంటే 'నాకు మాటలురావే!' అంటాడు.

అతనితో పోరుపెట్టి వేధించి వొకసారి సినిమాకి వెళింది. సినిమా మొదలుపెటి

వొక రీలు కూడా కాలేదు అప్పుడే తలపట్టు కుని 'సాధనా నేను అలా బయటికెళ్లి ఆస్ప్రో వేసుకొస్తాను తలనొప్పిగా వుంది' అంటూ వెళ్లిపోయాడు. ఆ వెళ్ళడం— వెళడం — అంతే!

పదినిముషాలు అయింది, అరగంట అయింది— గంట, రెండు, మూడు, సినిమా అయినా రాలేదు.

సినిమా అయిన తరువాత, తనకు తెలిసిన వాళ్ళ సాయంతో యింటికి వొచ్చింది. గుమ్మంలోనే సర్జరీ పుస్తకంలో తలదూర్చిన శేఖర్ కనిపించేడు.

'ఛీ,ఛీ అలనూ వొక మనిషేనా' అనుకుంది.

ఆ రోజునించి అతనితో యికపోరు పెట్టే సహనం నశించింది మధుకు

పిశ్వం రిజైన్ చేసిం తరువాత వచ్చిన కొత్త బాస్ ప్రతీదీ తనే చేయాలి అనే రకం

అతను వొచ్చింతర్వాత శేఖర్ స్వాతంత్రం అంతరించింది అతను రిస్కీ కేసులూ, కాంప్లికేటెడ్ కేసులూ తీసుకొనే అనుమతి యివ్వడం లేదు. ఎందుకంటే వార్డులో వివరు చనిపోయినా ఆ బాస్ పేరే చెడతుంది. అంతే కాని అసిస్టెంట్లది ఏం పోతుంది అనేరకం అతను.

అందుకే శేఖర్ చాలా మనో సంఘర్షణకు లోనవుతూ, యీ మధ్య కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నాడు.

* * *

రాధాకృష్ణకు యీ మధ్య వొక చిక్కు కేసువొచ్చింది. అతను మాటలు చెప్పటంలో మహాఘనుడు కాబట్టి మహాసున్నితమైన పరిస్థితినుండి తప్పించుకున్నాడు. అతని దగ్గరకు వొక ముప్ఫైఏళ్ళ పెళ్ళయిన ఆవిడ భర్తతో వచ్చి 'డాక్టర్ నేను నెలన్నర అయింది బయట ఉండక' అంది.

'మీకు ఎంతమంది పిల్లలమ్మా' అన్నాడు.

'అయిదుగురండీ' అంది ఆమె

'మీరు నెల దాటిన వెంటనే వస్తే నేను ఏదో యింజక్షనో మందో యిచ్చేవాడిని'

'మీరు పోయినసారి దూరం అవడానికి రాసిచ్చిన యింజక్షనూ మందూ తీసుకున్నాను. అయినా కాలేదు డాక్టర్'

రాధాకృష్ణ భార్యను పరీక్షచేయమన్నాడు ఆమె నెలన్నర కడుపు అంటూ తేల్చిచెప్పింది.

రాధాకృష్ణ 'ఎబార్షన్ చేయాలి' అన్నాడు.

'ఎంతవుతుందండీ' అన్నాడు ఆమెభర్త.

'రెండువందలు' అన్నాడు రాధాకృష్ణ.

'అయిదుగురు పిల్లలవాళ్ళం, రెండు వందలు యిచ్చుకోలేం. వొక వంద కావాలంటే...'

రాధాకృష్ణ నోరు విప్పేడు 'అమ్మా మీరు అయేతారీకుకు అవక ఆ మర్నాడు వొచ్చి ఉంటే వందకాదమ్మా వొక పదికే మందిచ్చి అయేటట్టు చేసేవాణ్ణి. కాని మీరేమో ఆ డబ్బులు ఆదాచేద్దామనీ నేను రాసిచ్చిన పాత కాగితాలు చూపి ఆ మందులు తిని రోజులు పెంచివస్తే ఎలా ?'

'అవి తీసుకుంటే పోయినసారి అయిందండీ.'

'ఏదో గుడ్డిదెబ్బలా పోయినసారి తగిలింది అని యీసారీ తగలాలని ఉందేంటి ? అయినా వొక సంవత్సరం నాటి పాతమందులు వాడ్తే అవేం పనిచేస్తాయ్ చెప్పమ్మా రోజుకో కొత్త మందు వస్తూంది. అసలు పాతవే చాలా మంచివి అయితే యీ క్రొత్త మందులు రావలసిన అవసరం ఏం ఉందీ అంట. పాత మందు తన విధిని సరిగా చేయకపోతే మనుషులు క్రొత్తవాటి గురించి పోతారు అవునా !'' ఆమె బుర్రఊపింది.

''యీసారి యిలాంటివేం అయినా అయితే వెంటనే నాదగ్గరికి వొచ్చేయండి. అంతేకాని యీ మందూ, ఆమందూ మింగి నా పనికి అడ్డంపడే పన్లేం చేయకేం' అని కొంచెం మందలించి ఆమె భర్తతో 'యీ కేసు కాస్త కఠినమైనదండీ, పోగొట్టుకోవాలనే మందులు వాడడం వించి లోపల పిండం గట్టి పడిందండీ. అన్ని ఎబార్షన్‌లా కత్తిపెట్టి యిలా కెలికితే యీసారి పడిపోదు. నిన్న వొక కేసుకు తొంభైకే చేసేను. మొన్నో ? డబ్బైకే చేసేను. అటుమొన్న యాభైయే పుచ్చుకున్నాను. ఎందుకంటారు ? అవి చాలా సులభం అండీ, కాని యిదో ! మేంచాలా కష్టపడాల్సి వొస్తుంది బాగా ఆలోచించుకొని ఏ సంగతీ చెప్పండి.'

'డాక్టరుగారూ మానించి కాదండీ.'

'అలా అంటే ఎలా అండీ! ఈ కేసులో మత్తుమందు వాడాలండీ, తర్వాత గ్లూకోజ్ యివన్నీ చాలా ఖరీదయినవి. మీరిచ్చేవాందలో చాలా భాగం దానికే ఖర్చు అయితే మాకు ఏం గిట్టిందండి? చెరో పదేనా అది సర్జను ఫీజేనా! కూలీ అండీ?'


'డాక్టరుగారూ! మేం వొస్తాం' అన్నారు వాళ్లు.

'ఏంటీ! ఏ సంగతీ తేల్చి చెప్పకుండానే వెళ్లిపోతున్నారు.'

'వొంద రూపాయల కంటే పైన ఇవ్వడం మానించి కానిపని.'

'సరే యీ కేసు ఫ్రీగా చేసేము అనుకుంటాము' అని అతని దగ్గరనించి వొంద తీసుకుని 'మీరు రేప్రొద్దున్న రండి చేసేస్తాము' అన్నాడు.

మర్నాడు ప్రొద్దున్న ఆమె వొచ్చింది.





లేడీడయానా, ప్రిన్స్ ఛార్లెస్

"కాబోయే రాణి కన్యే"

బ్రిటిషు రాణి కాబోతున్న లేడీ డయానా స్పెన్సర్‌ని డాక్టరులు పరీక్షచేసి ఆమె ఇంకా కన్యే అని నిర్ధారణ చేశారు.

అయితే డాక్టరుల నివేదిక ఆమె తన కన్యాత్వాన్ని పోగొట్టుకోలేదనటానికి బదులు "ఆమె నిష్కళంకమయిన చరిత్ర" కలది అంటోంది.

ఆమె తల్లి కాగలదని కూడా వైద్యులు హామీ ఇచ్చారుట.

ఇటువంటి పరీక్షలు కాబోయే రాణికి జరుగటం ఆక్కడ ఆనవాయితీట...కాబోయే రాజుగారు అస్ఖలిత బ్రహ్మచారి అవునా, కాదా అని ఎందుకు అడగరు—అని ఒక వ్యాఖ్యాత ప్రశ్నవేసాడుట.

లేడీ డయానా 5 అడుగుల 10 అంగుళాల పొడగరి మనిషి. ఆమె బరువు మాత్రం 132 పౌండ్లు.

వంట బాగా వచ్చునని వినికిడి. పియానో వాయించగలరు.

ఆమె ఇంతక్రితం ఒక స్కూలులో ఉద్యోగం చేసింది. ఉద్యోగి రాణిగా మారటం బ్రిటన్‌లో ఇదే మొదటిసారి.

నర్సింగ్ హోం

రాధాకృష్ణ చేసేడు. తర్వాత వొక గంట వుంచి తీసుకుపొమ్మన్నాడు.

ఆరోవాడు తయారు కావడంలేదనే తేలికతో వెళ్ళిపోయేరు వాళ్ళు.

నెల రోజులు గడిచిపోయేయి. వొక రోజు పొద్దున్నే తిరిగి భార్యా భర్తా తయారు. 'ఏంటమ్మా మళ్ళా నెల తప్పిందేంటి?' అంటూ వాళ్ళ నోరు విప్పకముందే అడిగేడు రాధాకృష్ణ.

'అదికాదండీ! మీరు పోయిననెల నెలన్నర అబార్షన్ చేసేను అన్నారా? అప్పటికీ ఇప్పటికీ నాకు కడుపు ఎత్తుగా ఉన్నట్టు అనుమానంగా ఉందండి.'

రాధాకృష్ణకి కొద్దిగా భయం వేసింది. ఆ భయం సబ్జక్టు బాగా రాని వాళ్ళకు ఎప్పుడూ వొచ్చే భయమే.

ఆమెను టేబిలుమీద పడుకోబెట్టి కడుపు పరీక్షచేసి తేలికగా నవ్వేస్తూ, కడుపుమీద డప్పు కొడుతూన్నట్టు కొట్టి, 'యిదంతా గేస్ అమ్మా జీర్ణంకాని వస్తువులు, విడిచేయ్. సులభంగా అరిగే వాటినే తిను, మందులు రాసిస్తాను వేసుకో' అని మందుచీటీ రాసి యిచ్చేడు.

'మళ్ళీ ఎప్పుడురమ్మంటారు' అంది ఆమె చీటీ అందుకుంటూ.

'ఇంక అవసరం లేదమ్మా' అన్నాడు రాధాకృష్ణ.

తిరిగి ఆమె మరోనెల పోయిం తరువాత వచ్చింది. ఈసారి ఆమె కడుపు ఎత్తు బాగా కనిపిస్తూంది. ఆమె కంటె మొదలు ఆమె ఎత్తు కడుపు రాధాకృష్ణను కంగారపెట్టింది. 'ఏంటమ్మా?' అన్నాడు.

ఆమె చిరాకుతో 'ఏం డాక్టరండీ మీరు? అబార్షన్ చేసేను అన్నారు! నెల తర్వాత వస్తే గేస్ అన్నారు! కడుపు నెలనెలా దాని యిష్టం వొచ్చినట్టు పెరుక్కుపోతూంటే డాక్టరు జయశ్రీ గారికి చూపించేను. ఆమె మూడున్నర నెలలు అంటూ చెప్పేరు. ఇప్పుడు ఏం చేస్తారు' అంటూ నిలదీసింది.

డా. జయశ్రీ రాధాకృష్ణ గైనకాలజీ ప్రొఫెసర్. ఆమె చెప్పిందంటే దానికి తిరుగు లేదు. తను అలా అని పేషంటుతో నానించి పొరపాటు అయింది అని అనలేడు. నీ కడుపులో ఏంలేదు డా. జయశ్రీగారు తప్పు చెప్పిందనీ అనలేడు తన ప్రొఫెసర్ని దూషించకుండా, తనమీద నిందలేకుండా యీ పరిస్థితిని నరుక్కురావాలి అనుకుని 'పడుకోండి అమ్మా పరీక్షిస్తాను' అని చిరునవ్వుతో కడుపు మీద చేయిపెట్టేడు. యూటిరస్ చేతికి తగిలింది. రెండునిముషాలు పరీక్షచేసి ఆమెని లెమ్మని వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

'ఏంటండీ?' అంది.

'డాక్టరుగారు చెప్పింది నిజమేనమ్మా!' అన్నాడు.

'అది ఎలా సంభవం' మీరు ఎబార్షన్...'

'చేసేనమ్మా! పిండంకూడా పడింది.'

'పిండం పడితే యిదెలా సాధ్యం అండీ?' అంటూ ఆమె విస్మయంగా ప్రశ్నించింది.

'నీవు కవలల్ని గర్భం ధరించేవు. అందులో వొకటే ఎబార్టు అయింది, మరొకటి కడుపులో ఉండిపోయింది, ఇప్పుడు దాన్నికూడా తీసేయాలి.'

'వొద్దండి! యీసారికి ఉండనీండి, యిదికాగానే పిల్లలు కాకుండా ఏకంగా ఆపరేషన్ చేసుకుంటాను.'

'సరే అమ్మా' అని ఆమెని పరీక్షచేసి మందులు రాసియిచ్చి పదిరూపాయలు తీసుకున్నాడు.

ప్రక్కన బొమ్మలా ఉండి అంతా చూస్తున్న సుగుణ పేషంటు వెళ్ళింతరువాత భర్తవైపు చూస్తూ, 'నేను భయపడిపోయేనండీ ఆమె జోరు చూసి.'

'నేనూ భయపడిపోయేను. కాని భయపడితే పనులు జరుగుతాయా చెడ్తాయికాని.'

'ఇంతకూ వొక సందేహం, అది ట్విన్ ప్రెగ్నెంసియేనా'

'ఎవరికి తెలుసు, ముఖం కాపాడుకోడానికి నోటికి వచ్చింది అనేసేను. తెలివితక్కువ వాళ్ళు నమ్మేసారు. వీళ్ళకు మనిషికి ఎంత సబ్జక్టు వొస్తుందనీ అక్కరలేదు, కావలసినదల్లా మాటలో గారడీచేయగలిగడం. యీ ప్రాక్టీసులో మనిషి ఇన్‌వెస్ట్‌మెంట్ వాళ్ళ డిగ్రీ కాదు. వాళ్ళ అనుభవం కాదు. వాళ్ళ నోరు ఎంత వంచన చేయగలిగితే అంతగొప్ప ప్రాక్టీసున్న డాక్టరు అవుతారు.

చూస్తూండిపోయింది సుగుణ.

(ఇంకా వుంది)


ఎల్లప్పుడు చురుకుగా
ఎల్లప్పుడు చైతన్యంగా
మీ బిడ్డ పెరుగుతున్నప్పుడు, ఆ బిడ్డ నిరంతరం అదనంగా శక్తి వినియోగించడం జరుగుతుంది.
బూస్ట్‌ను పాలల్లో కలిపితే, రుచికరమైన మాల్ట్ చాకొలెట్ పానీయం తయారౌతుంది. అది మీ బిడ్డకు కావలసిన శక్తిని సమకూరుస్తుంది. ఎందుచేతనంటే బూస్ట్, సంపూర్ణమైన, మీగడ పాలు, గోధుమ, బార్లీ మాల్ట్, కోకోలతో తయారైనది.
మీ బిడ్డకు, శక్తినిచ్చే ఈ ఇంధనాన్ని ఇవ్వండి. అది మీ బిడ్డ రోజంతా, ప్రతి రోజూ కూడా చురుగ్గా, చైతన్యవంతంగా ఉండేటట్టు చేస్తుం
Boost
MALT CHOCOLATE MILK DRINK
from the makers of
Horlicks
THE ENERGY FUEL FOR AN ACTIVE LIFE
చురుకైన జీవనానికి శక్తినిచ్చే ఇంధనం
బూస్ట్
మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు
Boost
SAVE Re.1/-
ఈ ఎకానమీ రీఫిల్ ప్యాక్ ద్వారా రు. 1/- ఆదా చేయండి
HTP BMM 6177

వాసంతి నిర్ణయం

పొండ్రంకి సుబ్రమణ్యం



శారద స్వయాన నా మేనత్త కూతురు. వయసులో ఏడాది చిన్న. అందచందాలలో ఎంతో మిన్న కళకళలాడే గుండ్రటి ముఖం.

నవ్వినప్పుడల్లా నున్నటి బుగ్గలు మరింత నునుపుదేలి, విందుదనాన్ని చిలిపిదనాన్ని చిమ్ముతాయి. పరువపు పొంగులోని పసిమి సొగసుని ద్విగుణీకృతం చేసి ఆమె అందాన్ని ఇనుమడింపజేస్తూ ఎదుటివారి హృదయాలలో వలపుల ఊయలను ఊపుతుంది. విందు పున్నమిలోని చంద్రబింబంలా మారి, చివరి వరకూ చెరగని జ్ఞాపకంగా నిలిచిపోతుంది. అయితే నాకు తెలిసినంతవరకూ, నన్ను నిత్యమూ లాలించి, ఇంద్రలోకంలోకి తీసుకుపోయే అందం, ఆమె పెదవులలో వుంది, ఆ పెదవులమధ్య చిందులాడే చిరుహాసంలో ఉంది. ఆమె అందరిలా గప్పున, చటుక్కున ఎన్నడూ నవ్వదు. ఆమె నవ్వేముందు, కనులముందు కమలములువిడివడతాయి. ఎర్రటి పూరేకులు మృదువుగా మౌనంగా విచ్చుకొని, జీవితంలోని సౌందర్యాన్ని హృదయాంతరాళంలో నింపుతాయి. ఆమె అధరముల మధ్య శోభిల్లే అందాన్ని చూడటమంటే— దీపశిఖపై నిలుచుని దిగంతాలలోకి దూసుకుపోతున్నంత ఉద్వేగపూరితమైన అనుభూతి కలుగుతుంది.

నాలో అణువణువూ ఇనుమడించే సౌందర్యారాధనను, హృదయ తపనను అర్థం చేసుకోకుండా, శారద నన్ను పెళ్లి చేసుకోనని నిష్కర్షగా చెప్పడం విని హతాశుణ్ణయ్యాను. బాధను దాచుకోలేక సరాసరి శారద గదిలోకి ప్రవేశించాను. నిలువుటద్దం ముందు వయ్యారంగా, విల్లులా వంగి నుదుట తిలకం దిద్దుకుంటూన్న శారద, నేను వెనుక నిల్చోవడం చూచి చిన్నగా నవ్వింది. అందమైన పెదవులు పసందుగా విడివడ్డాయి. నా చూపులు ఆమె పెదవుల మధ్య చిక్కుబడి బయటపడేందుకు కొన్ని క్షణాలు పట్టాయి. ఆమె నిదానంగా వెనుతిరిగి, పొడవైన త్రాచువంటి జడను చేతిలోకి తీసుకొని, చిలిపిగా ఆడిస్తూ, ''అదేమిటి బావా! అలా నిలుచున్నావు? వచ్చి కూర్చో!'' అంది. ఆమె మాటలలో కానవచ్చే నిదానం నాలోని అగ్నిపర్వతాన్ని ప్రజ్వరిల్లేటట్టు చేసింది. ''నాలో నువ్వు చూసిన తక్కువేమిటో చెపితే, విని ఆనందపరవశుణ్ణయి వెళ్ళిపోతాను.''

ఆమె మళ్ళీ నవ్వింది ఆమె నవ్వులు నిప్పురవ్వలై నాపై కురవడం ఆమె గమనించినట్టు లేదు. ''నీలో నాకు నచ్చనిదేమైనా ఉందా బావా ?''

''మరి ?''

''ఎంత సర్ది చెప్పుకోవాలనుకున్నా, నిన్ను పెళ్ళి చేసుకునేందుకు మనసు ఒప్పడంలేదన్నాను...''

''అదే అడుగుతున్నాను, ఎందుకని?''

ఆమె మాట్లాడలేదు. మౌనంగా దగ్గరకు వచ్చి, నేను ఎదురుచూడని విధంగా నా జుట్టులోకి వేళ్ళని పోనిచ్చి, నా చెంపలను మృదువుగా నిమిరింది. అవమాన భారం అధికమై కళ్ళలోకి కన్నీరు దూసుకువచ్చింది.

''నువ్వు నాకంటే ఒక ఏడాది పెద్దవాడివి కావచ్చు, కాని నువ్వు నా చూపులో ఎదగలేదు బావా! నువ్వు తెలివిగలవాడివి. మంచితనం కూడావుంది. అయినా నిన్ను భర్తగాస్వీకరించలేను. నా నిర్ణయం నిన్ను బాధపెడితే నన్ను క్షమించు !''

ఆ మాటలు విన్న తరువాత అక్కడ నిలవలేకపోయాను

ఆ తర్వాత శారద పెళ్ళి జరిగిపోయింది. పెళ్ళయి అయిదేళ్ళవుతున్నాయి. నాకూ పెళ్ళయిపోయి మూడేళ్ళవుతున్నాయి.

సంసార సాగరాన్ని ముఖవాహినిగా మార్చాలన్న ప్రయత్నంలో మునకలు తేలుతూ కాలం

దాహినిలో లీనమయ్యాను. ఆమె ఇద్దరు బిడ్డలకు తల్లయి బిడ్డల పెంపకంలో, భర్త సాంగత్యంలో మునిగిపోయింది. మా ఇద్దరి మధ్య కలిగిన ఎడబాటు శారీరకమైనదేగానీ మానసికమైనది కాదని నిరూపించేందుకు కాబోలు, ప్రతి పండక్కి గ్రీటింగు కార్డు పంపించడం మానేది కాదు. ఆమె అభిమానానికి మనసు కరిగిపోయేది. వివాహితుడనయి ఓ పిల్లాడికి తండ్రినయిన తరవాత ఆమె యందు నేనెన్నడూ ప్రత్యేకాసక్తులు చూపించలేదు. ఇంతకూ ఆమె ఉంటున్నది ఎంతో దూరం కాదు. ఆమె పంపించే గ్రీటింగు కార్డులో అందమైన ఆమె చేతి వ్రాతలో ముద్దుగా ఉన్న పెదవుల కదలికలు కనిపించేవి. కాని ఆమె తిరస్కృతి జ్ఞప్తికి వచ్చి, ఆ అభిమానం మరుక్షణాన ఆవిరైపోయేది. ఆమె చిరునవ్వుల చిలకరింపు, పకపకల పలకరింపు కొత్త రంగులో కలిపిసాయేమోనని గ్రీటింగు కార్డులను అప్పుడప్పుడు పరీక్షిస్తూ ఉండేవాణ్ణి. ఆ స్నేహం, ఆ అభిమానం గతజలసేతుబంధనమన్న గ్రాహ్యం కలిగినప్పుడు మనసు నిస్పృహతో నలిగిపోయేది. ఆమెపైన ఆనాడు కలిగిన కోపం ఈనాడు తగ్గిపోయింది. ఇంకా చెప్పాలంటే తొలగిపోయిందనాలి. అయితే ఒక కోరిక మాత్రం అంతరంగంలో బలంగా నాటుకుపోయింది. చివుళ్ళు తొడిగిన లేత కొమ్మ పెరిగి పెద్దదయి వటవృక్షంగా మారినట్టు, ఆ కోరిక నాలో క్రమంగా పెరుగుతూ, మౌనంగా భగ్గున లోలుస్తూ బయటకు వచ్చే ఓ విశ్వరూపంలా మారింది. ఆమె పెదవుల మధ్య చిందులాడే ఆ చిక్కటి చిరునవ్వును ఒక్కసారి— ఒకే ఒకసారి ఎదురు మాడని విధంగా చెదరగొట్టి చిన్నాభిన్నం చేయాలన్నదే ఆ కోరిక! ఈ కోరికలో కసి ఉండవచ్చు. అమానుషత్వం ఉండవచ్చు, కాని ఇదే ఒక్కటే నా అహమును శాంతపరుస్తుంది నాలో గూడుకట్టుకొని ఉన్న ఓటమి మనస్తత్వాన్ని పారద్రోలుతుంది. కాని ఎలా? ఆమెలో నిబిడీకృతమై ఉన్న ఆత్మవిశ్వాసం ముందు నా కోరిక కరిగి ఆవిరైపోతుందేమో!

అనుకున్నవన్నీ జీవితంలో జరగవు. అంటే- దీని అర్థం? అనుకున్నవి అన్నీ కాకపోయినా కొన్నైనా నా జీవితంలో జరగవచ్చునుమాట. నా విషయంలో ఖరాఖండిగా జరిగింది.

ఒకనాడు పారుగూరి వ్యాపారస్థులను మా ఊరు చూపించడానికి వెళ్ళినప్పుడు, ఊరి చివరన విశాలంగా వ్యాపించి ఉన్న పార్కులోకి ప్రవేశించాను. పార్కు మధ్యలో మా ఊరికి గర్వకారణమైన నాగకన్య శిలా విగ్రహాన్ని వాళ్ళకు చూపించి పక్కకు చూసేసరికి, శారద భర్త ఓ అందమైన అమ్మాయితో భుజాలు ఒరసుకుంటూ, నవ్వుతూ ఓ చెట్టు క్రింద కూర్చొని ఉండటం నా కళ్ళబడింది. అంతే! మరుక్షణం నా భుజాన వేలాడుతున్న ఆటోమేటిక్ జపాన్ కేమరా క్లిక్కుమంది. ఫొటో తీసి దాచాను భద్రంగా.

* * *

ఒకనాడు తీరిక చేసుకొని, తిన్నగా మునిస్వామి బయి శారద ముందు నవ్వుతూ సాక్షాత్కరించాను. ఆమె నన్నుచూసి, కళ్ళను పెద్దవి చేసి, ఆశ్చర్యంతో చూస్తుండిపోయింది. ఓసారి బరువుగా ఊపిరి విడిచి, "నువ్వా బావా! నన్ను మరచిపోయావనుకున్నాను!" ప్రాణం వచ్చిన ప్రతిమలా కదలుతూ నావైపు వచ్చింది. కొన్ని క్షణాలు ఆమెవేపు తేరిపార చూశాను. ఇద్దరు బిడ్డలకు తల్లి అయిన తరవాత కూడా ఆమెలో సౌందర్యం తగ్గలేదు. దానికి మారుగా- నిండారోగ్యంతో ఆమె మేని మెరుగుదేరింది. పూరేకులవలె

వయసొచ్చినవాళ్ళ పండుగ!

జపానులో జనవరి 15న వయసొచ్చినవారి పండుగ జరుపుతారు. ఆ రోజున 20 సంవత్సరములు వయస్సు నిండిన వారు మంచి దుస్తులు ధరించి యీ ఉత్సవానికు హాజరవుతారు. జపాను దేశంలో 12 జాతీయ శలవు దినాల్లో యిది కూడా ఒకటి. మైనర్ తీరి మేజర్ అయిన వారిని అధికారికంగా ఆ రోజున అభినందిస్తారు. అప్పటి నుండి తమ జీవన మార్గాన్ని నిర్ణయించుకొనవలసినట్టు భావిస్తారు. ప్రస్తుతం జపానులో 20 సంవత్సరములు నిండిన వారికి ఎన్నికలలో ఓటు వేసే హక్కుతోపాటు, పొగ, మద్యం త్రాగేందుకు, తల్లి తండ్రుల అనుమతి లేకుండా వివాహం చేసుకొనేందుకు హక్కు లభిస్తుంది. ఈ సంవత్సరం యీ హక్కు పొందిన 15 80,000 మందిలో 8,10,000 మంది పురుషులు 7,70,000 మంది స్త్రీలు వున్నారు.

విచ్చుకునే పెదవుల బరువుదనంలోని చిక్కదనం అధికమైంది. చేతులు పైకెత్తి అభినయ త్సంగా నవ్వాలనిపించింది. ఆమె చిరునవ్వు— అందానికి, ఆనందానికి ప్రతిరూపంగా మెరిసే ఆ చిరునవ్వు, నా మాటల ఈటెల ధాటికి చిన్నాభిన్నమవబోతూంది.

"నిన్ను చూసి పోవడానికి వచ్చాను. అదే సమయాన నీకు ఓ మంచిచేసి పోవడానికీ వచ్చాను." నా చిరునవ్వుల నడుమనుండి నిప్పురవ్వలు దూసుకుపోయి ఆమెపై కురవడం నాకు తెలుస్తూనే ఉంది. ఆమెకు బాధ కలగవచ్చు. మరి నా కోరిక తీరేదెలా? నా అహం శాంతపడేదెప్పుడు? ఆనాడు నేను నిదగలేదన్నది. ఈనాడు ఈమె కూడా ఎదగలేదన్నది నిరూపించేదెలా? శారద మెల్లగా నడిచి వచ్చి నా కళ్ళలోకి తేరిపార చూసింది. బంతి పువ్వుల్లో ఇంకిపోయే చంద్రకిరణాలు ఆమె నయనాలలో మెరిసేయి. మరి నా కళ్ళలో ఆమె కేమి కనిపించిందో?

"ముందు కూర్చో బావా!" నేను కూర్చోలేదు. ఆమెవేపు చూస్తూనే నిలుచున్నాను.

"ఏమిటి బావా అంటున్నావు?" ఈసారి చిరుహాసం చేశాను. చిరుహాసం చేస్తున్నట్లే— కత్తిని పొత్తికడుపులోకి పొడిచినట్టు, ఫొటోను ఆమె చేతిలో ఉంచాను. మౌనం రాక్షస తరంగంలా ముంచుకువచ్చి ఆమెను ముంచేస్తుందని నాకు తెలుసు. ఆమెను చూస్తూ చిరునవ్వు దొంతరలను దొర్లిస్తూ దూరంగా జరిగి కూర్చున్నాను.

గాఢ విస్మయం, తీక్షణమైన వేదన ఆమె ముఖంలో చోటు చేసుకున్నాయి.

"ముందువచ్చి కూర్చో బావా!" నేను మౌనంగా వెళ్ళి సోఫాలో కూర్చున్నాను. ఆమె నాకు ఎదురుగావచ్చి కూర్చుంది. కొన్ని క్షణాలు నా ముఖంలోకి లోతుగా చూస్తూ కూర్చుంది. ఆ తరవాత ఏమనుకుందో ఏమో! చటుక్కున లోపలికెళ్ళి నారింజరసం తీసుకు వచ్చి ఇచ్చింది. ఆమె అలా తడబడటం— ఆమె ముఖం అలా మాడడం నేనెన్నడూ చూడలేదు. ఆమెకున్న ఆత్మవిశ్వాసం ఎటువంటిదో నాకు తెలుసు. ఓసారి చేతిలోని పేపరు నొక్క దాచుకొని, "ఐ యామ్ సారీ శారూ! ఈసారి పరీక్షలో పోయావు" అని సీరియస్‌గా ముఖం పెట్టి అన్నాను. ఇటువంటి వార్త విన్నంతనే చాలామంది అమ్మాయిలు కళ్ళనీరు నింపుకుంటారు. కుర్రకారయితే

ధర్మపథం — మంథర మేలే చేసిందా ?

— బులుసు వేంకటరమణయ్య

పాండవుల వనవాసానికి శకుని కారణమైనట్టే రాముని వనవాసానికి మంథర ముఖ్య కారకురాలని అందరూ ఆమెను నిందిస్తారు. కైక మనస్సు మంచిదే అయినా మంథర ఆమె మనస్సును విరిచివేసినదని అంటారు. ప్రజలు ఇలా అనుకున్నా దేవతలు మాత్రం మంథర మహోపకారం చేసిందని ఆమెను అభినందిస్తారు. దీనికి కారణం ఉన్నది

రావణుడు మొదలైన రాక్షసుల బాధలు పడలేక దేవతలు బ్రహ్మతో సహా శ్రీమన్నారాయణుని దర్శించి తమ కష్టాలు మొరపెట్టుకొన్నారు. ఆయన, దశరథుని పుత్రుడైన రామునిగా జన్మించి రావణాదులను సంహరించగలనని చెప్పి, వారికి కొంత ఊరట కలిగించి పంపివేశాడు. తాను చెప్పినట్టే శ్రీహరి మహా బలశాలి అయిన రాముడుగా అవతరించాడు.

రాముడు పట్టాభిషిక్తుడై రాజ్యం పాలిస్తూవుంటే వనానికి పోవడం, అక్కడ దుష్ట రాక్షసులను సంహరించడం, మారీచుని మోసం, సీతాపహరణ మూలంగా రావణ, కుంభకర్ణాదుల వధ జరగడానికి అవకాశం ఉండదు అవతార ప్రయోజనమూ నెరవేరదు. అందువల్ల రాముని పట్టాభిషేకం జరగకూడదు. దానికు దేవతలు తగిన ఉపాయం ఆలోచించవలసి వచ్చింది. వారు బాగా ఆలోచించి కైకదాసి అయిన మంథరలో సరస్వతీ దేవిని ఆవహింపజేశారు. ఆమె మూలంగా కైక మనస్సు మార్పించి రాముని పట్టాభిషేక భంగానికీ, వనవాసానికీ తగిన పరిస్థితులు కల్పించారు.

మంథర, తలి వలన రాముని పట్టాభిషేక ప్రయత్నాలను తెలిసికొని, దానిని జరగకుండా చేయదలచి, ఆ వృత్తాంతాన్ని కైకకు చెప్పింది. రాముని పట్టాభిషేక వృత్తాంతం విని కైక పరమానంద భరితురాలైంది. "నీవూ, నీ కొడుకూ, కౌసల్యకూ, రాముడికీ దాస్యం చెయ్యడం ఆనందంగా ఉన్నదా ?!" అని మనస్సు మార్చివేసింది. పట్టాభిషేకం జరగకుండా చెయ్యడానికి, వెనుకటి వరాలు రెండూ కోరవలెననీ, ఆయన తల ఊపే వరకూ పట్టుదల విడవవద్దనీ గట్టిగా చెప్పింది ఆ వరాలవల్ల రామునికి రాజ్యభ్రంశమూ, వనవాసమూ సంభవించాయి. రాముని వనవాసం రావణ వధకు దారితీసింది.

ప్రజల దృష్టిలో మంథర చెడ్డదే కావచ్చు. కాని దేవతలు సంకల్పించిన రావణ వధకు ఆమె కైకకు చేసిన హితోపదేశం అమోఘంగా పనిచేసింది

ప్రజా క్షేమం దృష్ట్యా పర్యాలోచన చేస్తే, మంథర మేలే చేసిందని చెప్పవలసి ఉన్నది ★

ముఖం ఎర్రబడిపోతుంది. కాని శారద అలా చేయలేదు. "సర్వాలేదు బావా! వచ్చే ఏడాది బాగా ప్రయత్నిస్తాను. అయినా నా నెంబరుని మరోసారి వెరిఫై చేయాలి" అని నిదానంగా అంది. కాని నేడు శారద స్థితి ఎలాగుంది ?

"బావా!" నేను తలెత్తి చూశాను.

"నన్ను హింసపెట్టాలని ఎప్పుడు బావా నిర్ణయించుకున్నావు?" ఆశ్చర్యంగా చూశాను.

"నేను ఆ నాడే విన్నవించుకున్నాను— నీపైన అభిమానంలేకకాదు నిన్ను కాదన్నది— నా చూపులో నువ్వు చిన్నవాడివిగా కనిపిస్తున్నావన్నాను. అంతే! చిన్నవాడివిగా కనిపించడమనేది వయసులో కాదు—రూపంలో! ఏ ఆడది కూడా తనకంటే చిన్నవాడుగా కనిపించే మగవాణ్ణి పెళ్ళి చేసుకోదు. నేనుచెప్పే దాంట్లో నిజం వుందా లేదానని మీ ఆవిడను అడుగు తెలుస్తుంది."

"ముందు ఫోటో గురించి చెప్పు. మీ భర్తగారి గురించి చెప్పు."

"చెపుతాను. మొదట ఆ అమ్మాయి ఎవరో చూశావా?"

ఉలిక్కిపడ్డాను.చటుక్కునఆమెచేతిమండి

వాసంతి నిర్ణయం

ఫోటోను లాక్కొని పరీక్షగా చూశాను. ఆ అమ్మాయిని నే నెక్కడో చూసినట్లు జ్ఞాపకం కాని పోల్చుకోలేక పోయాను

"ఒరుప్రాయంలో చూసి వుంటావు. మా పెదనాన్న కూతురు. వాసంతి! జీవితంలో వసంతమున్నదే తెలియని వాసంతి "

"వాసంతా!" ఆశ్చర్యంగా అన్నాను వాసంతి! కళ్ళు కనిపించని వాసంతి! కడుపు దేవినట్లయింది.

"వాసంతి ఎక్కడుందో తెలుసా? మా యింట్లోనే. కూతురు పరిస్థితిని చూడలేక కళ్ళున్న మా పెదనాన్న హృదయ భారంతో చనిపోయారు. అప్పటినుంచీ వాసంతి మా యింట్లోనే ఉంటూంది. అందమైనది—ఆరోగ్యమైనది, కాని కళ్ళు లేనిది!"

నాకు మాటలు కరువయాయి. కళ్ళు చెమ్మగిల్లాయి. కళ్ళే కనిపించని ఓఅమ్మాయి కళ్ళను పొడవడానికి బయలుదేరాను! గురి ఒకరిపైన— దెబ్బ మరొకరిపైన! నా పైన నాకే కోపం కలిగింది!

"బావా !" ఆగాను.

"నువ్వు ఓ ముఖ్యమైన సందేహాన్ని తీర్చుకోకుండానే వెళ్ళి పోతున్నావు." ప్రశ్నార్థకంగా చూశాను.

"ముందు ఈ పళ్ళరసం పుచ్చుకో!" గడగడా త్రాగేశాను

"వాసంతి మావారి ఒడిలో తలపెట్టుకుని నవ్వుతూ ఆయన ముఖాన్ని ఎందుకు నిమరాలి?"

అవునునుమా! అడగడమె మర్చిపోయాను.

"వాసంతికి నేను తప్ప మరెవ్వరూ లేరు. కేవలం నన్ను మాత్రం నమ్ముకొని ఉంటే భరోసాగా జీవితం గడపగలదని నాకు నమ్మకం లేదు. జీవితంలో ఆమెకు అధికారపూర్వకమైన స్థానం వుండాలి. ఆ స్థానాన్ని మా యింట్లోనే కల్పించాను "


అర్థరహితంగా చూశాను.

"వాసంతి మావారి రెండవ భార్య!" నేనిక నిల్వలేదు.

చకచకా బయటకు నడిచాను. రివ్వున వీచినగాలి నా కళ్ళలో గుప్పెడు ధూళి విసిరి పోయింది.

సమృద్ధమైన పంటలకు





అనువైన ఎరువులను సమర్ధవంతంగా ఉపయోగించండి







ప్రత్తి, మిరప పంటకు విజయ్ 17-17-17 ఎంతో అనువైన ఎరువు.

సిఫార్సు వేసిన ఎరువుల మోతాదు

	ఎకరానికి కిలోలలో	
పైరు	దుక్కిలో విజయ్ 17-17-17	పైరుమీద విజయ్ యూరియా
ప్రత్తి–నీటిసాగు పంట	120	60
మిరప	140	80

సిఫార్సువేయబడిన విజయ్ 17-17-17ను దుక్కిలో 6 సెం. మీ లోతుగా వేసి అదే చాళ్ళలో ప్రత్తి విత్తనాలను 3 సెం. మీ మీదుగా వేయండి. మిరప మొక్కలను మడిలో నాటేటప్పుడు విజయ్ 17-17-17ను నేలలో 5 సెం. మీ లోతుగాను, మొక్కలకు 5 సెం. మీ ప్రక్కగాను వేయాలి.

ప్రత్తి పంటకు, పైరుమీద విజయ్ యూరియాను మూడు దఫాలుగా విత్తిన 45 రోజులకు ఒకసారి, 60 రోజులకు రెండవసారి, 75 రోజులకు మూడవసారి వేయాలి. మిరప పంటకు విజయ్ యూరియాను మొక్కలు నాటిన 30 మరియు 70వ రోజున రెండు దఫాలుగా వేయండి.

ఎరువులు యింకా సమర్ధవంతంగా ఉపయోగింపబడటానికి ప్రతి 5 కిలోల యూరియాతో ఒక కిలో వేప పిండిని కలిపి పంట వరుసల మధ్య 5 సెం. మీ లోతుగా వేసి మట్టితో కప్పండి.

ఇంకా వివరాలకు ఈ విరునామాకు వ్రాసి పై పంటలకు సంబంధించిన పుస్తకాన్ని తెప్పించు కొనండి.

పైర్ల సరియైన పోషణకు విజయ్



ఏరియా మేనేజరు
మద్రాసు ఫర్టిలైజర్సు లిమిటెడ్
44, కాంతినగర్
హైద్రాబాద్-500 028

VIJAY

HTM-MFL-2525

★ వారఫలం ★

31-7-1981 శుక్రవారం మొదలు 6-8-1981 గురువారం వరకు

మేషం : సరి అయిన మార్గాన వ్యాపారం సాగటం లేదనే వేదన ఇంకా ఉన్నది. కావలసిన వారో, ఆప్తులో, అధికారులో మీ కొరతను గమనించి సహాయం చేయనున్నారు. క్రయవిక్రయాలలో, ఇబ్బందుల నెదుర్కొననున్నారు. స్త్రీలకు : అనేక విషయాలు తెలిసికోవటం, కించిత్తు ఆదాయమున్నది.

వృషభం : వ్యాపారంలోపం లేదు గాని, ఏదో వ్యవహారంలో మీ అభీష్టానికి తగినట్లుగా జరగదు. పనుల సర్దుబాటులో ఆలస్యం కావచ్చు. అనేక విషయాలలో చికాకులు కలుగనున్నవారం. స్త్రీలకు : సమయానికి తగినట్లుగా పనులు సర్దుబాటు కాగలవు. వ్యాపారముంటే సుకరమే.

మిథునం : దూర ప్రాంతాన్నుండి ఏవో అభీష్టదాయకమయిన వార్తలు వినగలుగుతారు. అఖండమైన సంతోషమును పొందనున్నారు. వస్త్రవాహనాలో, వినోద కార్యక్రమానికి దోహదం చేయు వస్తువో కొనగలుగుతారు. స్త్రీలకు : ఉద్యోగ వృత్తులందు చాల సుగమమైన కాలమని గ్రహించండి.

కర్కాటకం : ప్రయత్నించండి. అన్ని విధాల మేలైన వారం. సొంత వ్యవహారాలలో, ఇతరుల వ్యవహారాలలో, గృహ సంబంధ విషయాలలో, వ్యాపార విస్తరణ విషయాలలో, వ్యవహారం ఏదయినా ఉంటే పరిష్కారం కాగల వారమే. స్త్రీలకు : ఉద్యోగ వృత్తులందు, కళారంగమందు మీ ఖ్యాతి అతిశయించే మార్గమున్నది.

సింహం : అనవసర విషయాలలో జోక్యం తగదు. ఉద్యోగ వృత్తులందు యిబ్బందులు రాగలవు. మీ తాలూకు వస్తువులను భద్రపరచుకోవటం ఎంతయినా న్యాయం. అలాంటి గ్రహస్థితిగలదని హెచ్చరిక. స్త్రీలకు : వృత్తి, ఉద్యోగాలలో వ్యవహార విషయంలో శ్రద్ధ వహించుకొనదగిన వారమని గ్రహించండి.

కన్య : అనేక యిబ్బందులు, కష్టనష్టాలు, స్థలమార్పు, ధనం చేతికి అందకపోవటం, పరస్థలివాసం, అప్పులు వసూలు కాకపోవటం, అనేక నూతన విషయాలు తెలిసికోవటం జరుగుతుంది. డబ్బు యిబ్బంది తీరే మార్గం లేదు. స్త్రీలకు : పలుకుబడి హెచ్చటం, కళా సాహిత్యరంగంలో అభివృద్ధికరమైన మార్పులు సంభవించడం జరగనున్న సంఘటనలు, గమనించి మెలగండి. కొంతలో కొంత మేలు.

తుల : బంధు విరోధం సంభవించవచ్చు. యత్న కార్యం ఫలించక పోవచ్చు. మిత్రుల మూలాన జరగవలసిన పనులు జరగకపోవచ్చు. ఇందుకు తోడు విద్యార్జనాపరులకు నిరుత్సాహం సంభవింపనున్నది. స్త్రీలకు : కళా సాహిత్య రంగాలలో ప్రోత్సాహం తక్కువగా ఉండగలవారం.

వృశ్చికం : అయినవారితో యిబ్బందులుండగలవు. స్థలమార్పు చెప్పదగి ఉన్నది. వ్యాపారం బాగా ప్రోత్సాహదాయకంగా నలుగురిలో ప్రతిష్టాకరంగా జరగనున్నది. ఆరోగ్యంలో కొంచెం లోపం చెప్పదగిన వారం. శ్రద్ధాసక్తులతో, ఉద్యోగ కార్యం నెరవేర్చుకోండి. స్త్రీలకు : చాల విధాల సుకరమయిన వారం. ధనాదాయమున్నది. గ్రహించండి.

ధనుస్సు : పెద్దల వలన, మిత్రుల వలన, కావలసిన వారి వలన, మీకు మేలు జరగనున్న వారం. పరిష్కరింపదగిన వ్యవహారాలున్నాయి గదా! వాని విషయం శ్రద్ధతో చూచుకోండి. స్త్రీలకు : సుఖశాంతులకు లోపంలేదు. బంధు సహాయానికి లోపంలేదు. ఏదో తాత్కాలికంగా నాల్గు రాళ్లు పొందే మార్గమున్నది. క్రీడావనిలో చాలమందికి అనుకూలత చేకూరగలదు.

మకరం : పోయిన వస్తువుల భోగట్టా తెలియును. నూతన విషయాలు గ్రహించుట. తలచిన కార్యంలో విజయం సాధించుట, అప్రయత్న ధనం పొందటం, యిత్యాది శుభ ఫలితములు ఉండగలవు. గ్రహించండి. స్త్రీలకు : దైవకార్యాలు నెరవేరుట, ఉత్సాహంజనకంగా కార్యసాధన గావించుకొనుట, కళారంగంలో ఖ్యాతి అతిశయించుట గమనింపగలరు.

కుంభం : వ్యాపారం బాగా సాగుతుందని గాని, సొంత వ్యవహారాలు పరిష్కరింపబడతాయనిగాని చిత్రరంగానుకూలత సాధింపగలుగుతారని గాని, ధనార్జన గలదని గాని, పనులు సక్రమంగా నెరవేరుతాయి అనిగాని చెప్పవీలులేదు. స్త్రీలకు : ఇంటా బయటా యిబ్బందులు రాగల కాలం. చుట్టుప్రక్కలవారితో జగడాలు రాకుండా చూచుకోవాలి.

మీనం : పేరు ప్రతిష్టలు అతిశయింపగల కాలం. దైవకార్యాలు సుకరంగా నెరవేరే అవకాశమున్నది. మీ ఆలోచనలు క్రమంగా ఫలింపనున్నవి. గ్రహించండి. స్త్రీలకు : బంధు సమాగమం. వస్తువులు, వస్త్రాలు, అమూల్య వస్తువులు, సేకరించే మార్గమున్నది. శుభకార్యానుకూలతకు అనుకూల కాలమే.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

సీరియల్

రాగజ్వాల



చిట్టూరెడ్డి సూర్యకుమారి

(గత సంచిక తరువాయి)

భళ్ళున తెల్లవారింది. తెల్లవారటం మూర్తికి తెలియలేదు. బోర్లపడుకున్న మూర్తి చక చక పశ్చిమానికి ఎక్కిపోయే సూర్యుడ్ని అసలే చూడలేదు. పిల్లతెమ్మెరలా సుందర్ లోనికి వచ్చాడు. ఇంకా నిద్రలోవున్న మూర్తిని చూశాడు. మంచం ఎక్కి అక్కడ నుంచి మూర్తి వీపు నెక్కి కూర్చుని "అంకుల్ ఇంకా నిద్రపోతున్నావా !" అంటూ గుర్రంమీద వూగినట్లు వూగాడు.

"అప్పుడే తెల్లవారిందా ?" కళ్ళు విప్పకుండానే అడిగాడు మూర్తి.

"వెలుతురొచ్చి చాలాసేపయ్యింది. మమ్మీ ఆసుపత్రికి వెళ్ళిపోయింది కూడా !"

సుందర్ మూర్తి వీపుమీద లేచి నిలబడి ప్రక్కింటివైపు చూశాడు.

"అంకుల్ – ఆ యింట్లో దిగిన మీసాల అంకుల్ ఫామిలీ తెచ్చాడు. అన్నీ వున్నాయి. అమ్మ వుంది. ఒక పెద్దబ్బాయి, నా అంత చిన్న అమ్మాయి. చాలా ముద్దుగా వుంది. వచ్చినప్పటి నుండీ బొమ్మను ఎత్తుకునేవుంది ఓ బొచ్చు కుక్క కూడా వుంది. వీళ్ళందరూ డబ్బాలాంటి కారులో వచ్చారు. అదే మోడల్ అయ్యుంటుంది అంకుల్ ..."

ఒక దగ్గరే నిలబడక వీపంతా తిరుగుతూ... కిటికీ కడ్డీ పట్టుకుని దిమ్మీను కొట్టేశాడు.

"చాలు తండ్రి – దిగేయే ... " అన్నాడు.

మళ్ళీ వీపు మీద కూర్చుని,

"అంకుల్ లేవాలి మరి – లేచి అర్జంటుగా వూరు వెళ్ళాలి"

"ఏమిటీ!" అంటూ నేరుగా తిరిగాడు. పొజిషన్ మారక తిరిగి కడుపుపై కూర్చున్నాడు

"నేనెందుకు వూరు వెళ్ళాలిట ?"

"మీఫ్యామిలీని పిలుచుకు వచ్చెయ్" ఆ మాటతో మూర్తి పూర్తిగా మేల్కొన్నాడు సుందర్‌ను చూశాడు. సుందర్ మాటంటేమాటే' మొండిపట్టు పట్టుకున్న మాట ఒకరాగాన వదలడు

పక్కింటాయనతో పోటీ ఏమిటి? ఇప్పుడు తనకు ముప్పువచ్చింది. ముప్పొద్దు మల్లమ్మ వండి పెడుతుంటే కమ్మగా తిని, హాయిగ పడుకుని కాలం సుఖంగ వెళ్ళదీస్తున్నాడు. పాపం! ఒంటరి వాడు, వండుకో లేదు; పైగా ఒక సామానుకూడ లేదని తెలుసుకున్నారు. సుందర్ రెకమెండేషన్‌తో భోజనం యేర్పాట్లుకూడ వసుంధర చేసింది. ఇంటి అద్దె ఎంతో చెప్పలేదు. అడ్వాన్సు తీసుకోలేదు. "ఇప్పుడేం తొందర తర్వాత ఇద్దురుగానీ ... అద్దె కోసం గదిని ఇవ్వలేదు. సుందర్‌కి మీరంటే అమితంగా ఇష్టమయ్యింది. వాడు మీ కంపెనీలో సంతోషంగా వున్నాడు. మరి ఏమంత్రం వేశారో! సాధారణంగా ఎవరితోనూ కలవడు. వాడి ఈడు పిల్లలకి దూరంగా వుంటాడు. అలాటిది మీతో స్నేహం కట్టేశాడు... అంతగ ముఖమాటమైతే పేయింగ్ గెస్ట్‌గా అనుకోండి. మీకు తోచినది సుందర్‌కే ఇవ్వండి. అది మీ ఇద్దరికి వదిలేస్తున్నా" అన్నది వసుంధర.

చిచింద్రీగాడు వున్నట్లుండి ఫామిలీ పట్టుకు రమ్మంటున్నాడు. ఎలా ?

"అలా చూస్తున్నారేంటి అంకుల్ ?"

"మరెలా చూడను – లేని ఫామిలీని తీసుకు రమ్మంటే ఎక్కడి నుంచి తీసుకు రాను ?"

"పిల్లలు పుట్టలేదన్నావుగా ! మరి ఆంటీ ఏమైంది ?"

"లేదు ... ఇంకా వెతుక్కోవాలి !"

"ఆంటీ కూడా లేదా !?...అంటే !!" కళ్ళు పెద్దవి చేసి అడుగుతుంటే చటుక్కున సుందర్ నోరు మూశాడు

"పెద్దగా అరవబోకురా తండ్రి. మీ మమ్మీ వింటుంది."

"మమ్మీలేదు. వెళ్ళిపోయింది" అంటూ సైగలు చేశాడు.

సుందర్‌ని అలాగే లాగి పక్కలో పడుకో బెట్టుకుని "కమ్మని వాసన వేస్తున్నావ్. ఏమి సబ్బు రుద్దావేంటి ?"

"ఆంటీ సంగతి చెప్పు."

"నాకు ఆంటీ లేదు "

ఇంతలో మల్లమ్మ "బాబూ .. కాంతీ .. అంకుల్ లేచారా ?" అని కేకేసింది.

"లేచారు. ఇంకా ముఖం కడుక్కోలేదు."

"అంకుల్ ఆంటీ లేదా ? మరి అలా చెప్పావెందుకు ?"

"ఫామిలీ లేదంటే ఎవరూ ఇల్లు అద్దెకివ్వటం లేదు. 'ఫామిలీ వుందా ? ఫామిలీ వుందా ? ... అని ప్రాణం తీశారు. ఇంటి కోసం అబద్ధం ఆడాను. నేను ఒంటరిగాడినని తెలిస్తే మీ మమ్మీ నన్ను చేరదీసేదా ? మల్లమ్మ వండి పెట్టేదా ? ఆల్సేషన్ కుక్కలాగా తరిమి తరిమి కొట్టేది."

"మల్లమ్మ ఆల్సేషన్ కుక్కా ?"

"బాబోయ్ నీతో మాట్లాడలేం" అంటూ చేతులెత్తి నమస్కరించి బాత్‌రూంలోకి పరుగెత్తాడు

సుందర్ ఆలోచనల్లో పడ్డాడు. అంకుల్‌కి ఫామిలీ లేదని తెలిస్తే మమ్మీ, మల్లమ్మ పెట్టె, బెడ్డింగ్ బయటికి విసిరేస్తారా ? అంకుల్ తనను ఎంత ముద్దుగా చూసుకుంటాడు. కథలు చెప్తాడు, సినిమాకి షికార్లకి తిప్పుతాడు. మీ నాన్న ఏడి ? ఎక్కడికి వెళ్ళాడు? ఏం పని చేస్తాడు? అంటూ అడ్డమైన ప్రశ్నలు ఎప్పుడు వేయలేదు నాన్న వుంటే ఇలాగ వుంటాడు కాబోలు అనిపించే విధంగా వున్నాడు. నాన్న లేని లోటు అంకుల్ తీర్చాడు. అంకుల్ పోతే తను బెంగ పెట్టుకుంటాడు ఎలాగ ? ఏంచేయాలి ? ఆ చిన్న బుర్రలో ఎన్నో ఆలోచనలు.

పడక మీద నుంచి లేచి బాత్‌రూం తలుపు దగ్గర నిలబడి

"అంకుల్" అని పిలిచాడు.

"అరే ... నన్ను ఫ్రీగా కూర్చోనీరా ! అసలే ఈ మధ్య ... "

"స్ట్రెయిన్‌లో వున్నారా ? మరి మీకు ఆంటీ లేదని మమ్మీకి చెప్పకూడదు కదూ. మరి ఏమని చెప్దాం ... "

"తర్వాత డిస్కస్ చేద్దాం. ముందు నీవు అక్కడ నుండి వెళతావా లేదా ?"

"వుంటే రాదా"

"ఖర్మ ... రాదు. సరా"

"వెళతున్నా .. వెళుతున్నా ఫ్రీగా కూర్చో"

జరిగిన కథ – 7 : నాగయ్య, అమరేశ్వరిలకు ముగ్గురు కూతుళ్ళు, ఒక్క కొడుకు విష్ణు. పెద్ద కూతుళ్ళిద్దరు ఉద్యోగాలు చేస్తున్నారు. మూడవ కూతురు రమ్య, ఎదురింటి శ్రీకాంత్ ప్రేమించు కొంటారు. వాళ్ళొకరోజ లేచిపోయి గుళ్ళో పెళ్ళి చేసుకొని, కొత్త జీవితం ప్రారంభిస్తారు. ఇంటి యజమాని వెంకట్రావ్ భార్య సుగుణ రమ్యను తన సొంత చెల్లెలుగా చూసుకొంటుంటుంది రమ్యకు గర్భం వస్తుంది. ఈ వార్త పిల్లలు పుట్టని సుగుణకు బాధ కలిగిస్తుంది. కానీ ఆమె కూడా గర్భవతి అవుతుంది. వెంకట్రావ్‌కు కూతురు పుడుతుంది. శ్రీకాంత్ చిన్ననాటి స్నేహితురాలు డా॥ వసుంధర అతనితో అంత క్లోజ్‌గా ఉండడం సహించలేకపోతుంది రమ్య. రమ్య కొడుకు సుందర్‌కి ఓ రోజు జబ్బుచేస్తే వసుంధరే ఆదుకొంటుంది. అప్పట్నుంచీ వసుంధరను చేరదీస్తుంది రమ్య. వసుంధర శ్రీకాంత్‌ను తనవాడిగా చేసుకోవటానికి ప్రయత్నిస్తూంటుంది. తన వాడనుకొన్న శ్రీకాంత్ వసుంధర సొంతమైనాడని అనుమానించిన రమ్య, బాబుని వసుంధరకు అప్పగించి ఎటో వెళ్ళిపోతుంది. శ్రీకాంత్ ఆ షాక్ నుంచి తేరుకొని తన దగ్గరకు వస్తాడన్న ఆశతో ఎదురు చూస్తుంటుంది వసుంధర. ఆమెకు వుత్తరం ద్వారా తెల్పి శ్రీకాంత్ కూడా ఎటో వెళ్ళిపోతాడు. మెడికల్ రిప్రజెంటేటివ్ మూర్తి వసుంధర ఇంట్లో అద్దెకు దిగుతాడు. సుందర్ అతనితో చనువుగా వుంటుంటాడు.

...ంటూ అక్కడినుంచి కదిలాడు. తరువాత ఓ పదిహేను నిముషాలకి మూర్తి బయటికి వచ్చాడు, ముఖం తుడుచుకుంటూ ...

"క్యాబిన్‌లో కూడా ఫ్యాన్ వుంటే బాగుంటుంది కదూ అంకుల్."

"ఇక్కడే వున్నావా చిచ్చిర్రీ" అన్నట్టుగా చూశాడు. సుందర్ నవ్వాడు. మూర్తి నవ్వకుండా వుండలేకపోయాడు.

* * *

ఆ రోజు సుందర్ సుడిగాలిలా దూసుకు వచ్చాడు. నేరుగా మంచంమీద కెక్కి కిటికీలో నుంచి అవతలి ఇంటివైపు చూడసాగాడు. సాక్స్ తేసుకుంటున్న మూర్తి సుందర్‌ని చూశాడు. బెల్ ప్యాంట్, షర్ట్ టక్ చేసి, మెడకు స్కార్ఫ్ కట్టి, సెంటు కూడా రాశాడు.

"ఎక్కడికి ప్రయాణం ?"

"ప్రక్కింటికి."

"పక్కింటికా ! ఫారిన్‌కి వెళ్తున్నంత షోకు చేశావు. ఏమిటి కథ ?"

"ఆ అమ్మాయి పిలిచింది. నీవు వస్తావా ?"

"నేను పెద్దమ్మాయిల్ని మీట్ అవడానికి వెడుతున్నాను" టూట్లు వేసుకుని, చివరిసారిగా అద్దంలో చూసుకుని – టై సరి చేసుకుని "వెళ్తున్నా" అన్నాడు బ్యాగ్ పట్టుకుని.

"అలాగే... బాయ్... టాటా" అని చెప్పాడు, ముద్దు గాలిలో వదులుతూ.

"పెద్ద రొమాంటిక్ ఫెలో" అని పెద్దగా నవ్వుకుంటూ వెళ్ళాడు మూర్తి.

* * *

ఒక ఇంట్లో వుంటున్నా వసుంధర, మూర్తి ఒకరికొకరు చూసుకోవడం అరుదు. ఎప్పుడో ఒకప్పుడు అనుకోకుండా ఎదురుపడితే, మూర్తి నమస్కారం చేసి నవ్వుతూ దారి తొలుగుతాడు.


"హలో! బాగున్నారా ?" అని అడుగుతూ తనదారిన పోతుంది వసుంధర.

ఆ సాయంకాలం బాగా తయారై పోతున్న మూర్తిని క్లినిక్ లో నుంచి చూసింది. తాటి చెట్టులా పొడుగ్గా పెరిగాడు కాని – మనస్సు ఇంకా బాల్యం వీడ లేదు. ఆరడుగుల ఎత్తున వున్న అతని వయస్సు ఇరవై రెండేళ్ళుంటాయేమో. అన్నేళ్ళున్న ఆ కుర్రాడికి ఆరేళ్ళ సుందర్‌తో స్నేహం ఏమిటి ? సుందర్‌తో కలిసి ఆడు తాడు, తగువు లాడుతాడు. వాడు తన్నినా వూరుకుంటాడు. వీపు మీ తొక్కినా కించిత్ కోపం వుండదు ము ఇదంతా మల్లమ్మ చెప్తుంది. కొద్ది కా స్నేహితులైపోయారు– అప్పుల్లా కలిసిపో 'వారిద్దరినీ చూస్తే ఏనాటి బంధు అనిపిస్తుందమ్మా' అంటుంది మల్లమ్మ.

"ఆ అబ్బాయి చానా మంచి వాడమ్మ – అల్లరి చేస్తాడని, వాళ్ళిద్దరి తగవులు తీర్చే చస్తున్నాను" అంటూ సంతోషంగా చెప్తుంటే వసుంధర నవ్వేది.

వసుంధరకు నిజంగా సగం దిగులు తీరింది తను హాస్పిటల్‌లో వున్నా–ఒక్కొక్కసారి సీరియస్ కేసులతో తీరికలేకుండా వుండిపోవలసి వస్తే బెంగగా వుండేది, సుందర్ ఎలా వున్నాడోనని.

'భోజనం చేశాడా? పడుకున్నాడా? జాగ్రత్త' అని గంట కొకసారి ఇంటికి ఫోన్ చేసేది. ఒక్కొక్క సారి సుందర్ వచ్చేసేవాడు. అప్పుడు ఇద్దరూ డ్యూటీ రూంలో పడుకునేవారు. ఇప్పుడా దిగులు లేదు. మూర్తి క్యాంపులమీద వూరు వెళ్ళినా రాత్రికల్లా తిరిగి వస్తాడు. వచ్చేదాక సుందర్ అంకుల్, అంకుల్ అని కలవరిస్తాడు.





రా గ జ్వా ల

తను డ్యూటీకి వెళితే ఒక్కొక్కసారి—ఇద్దరూ కలిసి సినిమాకి వెళతారు. తను ఇంటికి తిరిగి వచ్చినప్పుడు—'మమ్మీ' అంటూ పరుగెత్తుకు వచ్చే సుందర్ కనుపించక పోతే ఎలాగో వుంటుంది. సుందర్ తన నుండి దూరమై పోతున్నాడా? — తనంటే ప్రేమ తగ్గి పోయిందా? అని అనుకుంటే మనస్సు వాడినట్లుంటుంది.

"ఎప్పుడు అంకుల్, అంకుల్ అంటూ అతని దగ్గరకు వెళ్తావు — అలా ఒకరి మీద పడి విసిగించ కూడదు. అతను ఏమను కుంటాడు?" అని కోప్పడి తన ప్రక్కలో పడుకో బెట్టుకుంటే, బల వంతంగ కళ్లు మూసుకుంటే ... నవ్వు వచ్చేది.

"వూ — వెళ్లు — ఎక్కువ గొడవ చేయకు" అని అంటే, వెళ్లేవాడు.

"మా మమ్మీ బంగారు" అంటూ ముద్దు పెట్టుకుని, మంచం మీదనుంచి దూకి — పరుగున వెళ్తాడు. వారిద్దరి స్నేహం ఆశ్చర్యం గొలుపు తుంది. మూర్తి కనుమరుగు అయ్యాడు.

ప్రహరీగోడ అవతల వున్న వేపచెట్టువూతతో నిండుగా వుంది — రాత్రి కాచిన వెన్నెల అందులో చిక్కుబడి పోయిందా? — అన్నట్లుగా వుంది. మెర్క్యురీలైటులా వెలిగి పోతూంది. కాసేపు ఆ చెట్టుపై దృష్టి నిలిపింది, వసుంధర. రానురాను జీవితం యాంత్రికంగా తయారైంది. చప్పగావుంది. రెండు సంవత్సరాలలో మూడు పదులు దాటుతాయి. మనిషి సగటు జీవితం అయిపోతుంది. 'ఈ వయస్సు, జీవితం తనకేమి ఇచ్చింది? ఇంతేనా బ్రతుకు,' అనుకుంటే ఎలాగో వుంటుంది. మగతోడు లేని జీవితం రంగు రుచి, లేక నిస్సారంగా వుంటుందను కోలేదు. నిరుత్సాహం కూడా అవుతుంది. ఎందు కిలా అయ్యింది?

వసుంధర ఆ ప్రశ్న ఎన్నోసార్లు వేసుకుంది. పాత ప్రశ్నే కొత్తగా తలెత్తింది మళ్లీ. ఇదివరకంత ఓర్పు వుండటం లేదు. చిరాకుగా వుంటోంది. వూరికే కోపం వస్తోంది. అసహనం, ఆరాటం. ప్రస్తుత జీవితం, వుద్యోగం, పరిసరాలు వదలి ఎక్కడికో వెళ్లిపోవాలని వుంది — ఎక్కడికి వెళ్తుంది. ఒంటరిగా ఎంత దూరం అని పోతుంది?

పేషంట్స్ ఒక్కొక్కరు రాసాగారు. కిటికీ దగ్గర నుంచి కదలి పనిలో నిమగ్నమై పోయింది.

* * *

ఆ రోజు సుందర్ ప్రక్కింటికి ప్రయాణమై పోతూ గదిలో బ్యాగ్ సర్దుకుంటున్న మూర్తి దగ్గరకు వచ్చి "క్యాంపుకు వెళ్తున్నావా అంకుల్? సాయంకాలానికి వస్తావుగా ..." తలెత్తి చూసాడు. మెడలో చైను కూడా వేసాడు, కొత్తగా.

"ఏమిటీ మెడలో దండ కూడా వేశావు రాజకుమారుడిలా ... ఇలారా ..." అంటూ పిలిచి నుదుట చంద్రలేఖ దిద్దాడు. నూనూగు మీసాలు దిద్దాడు బాల్‌పెన్నుతో. "యువరాజులా వున్నావ్. చెవులకు దిద్దులు ఒకటే తక్కువ. మీ మమ్మీని అడుగు ... నీ పులిగోరు చైను చాలా బాగుంది. ఎక్కడ కొన్నావు?" ఆ దండను పట్టుకుని నిముషం మౌనం వహించాడు.

"ఈ దండకీ ఓ కథ వుంది అంకుల్. నేను పెద్దయ్యాక మా మమ్మీ చెపుతానంది. అప్పుడు నీకు చెపుతా. నేను బాగున్నానా? లల్లీ దగ్గరకు వెళ్తున్నా. ఆడుకోటానికి రమ్మంది." పరుగెత్తి పోతున్న సుందర్‌తో —

"ముద్దివ్వటం మరిచిపోయావు" అన్నాడు. అంతే పరుగున వచ్చి —

"వంగు మరి" అంటూ — మెడ పట్టి తల వంచి — ముద్దిచ్చిపోయాడు.

అంకుల్, అంకుల్ అంటూ ఇరవై నాలుగు గంటలు వెంట తిరిగేవాడు. అంత త్వరగ సుందర్ తనను అభిమానిస్తాడనుకోలేదు. ప్రేమానురాగాలు కురిపిస్తాడనుకోలేదు. కల్మషం లేని వాడి ప్రేమ తనను ఆకట్టుకుంది. ఆ ప్రేమలో దైవత్వాన్ని రుచిచూశాడు. అలాటి వాడు ఈ రోజు తను వుండగానే పక్కింటి అమ్మాయి కోసం పరుగులు తీస్తుంటే — ఆ లల్లి మీద కోపం కలిగింది.

రెక్కలు వచ్చిన పక్షి క్షణం కూడా గూట్లో నిలువదు. రెక్కల్లో బలం లేకపోయినా — తోటి వాటితో గెంతుతూ గెంతుతూ బయటికి వస్తుంది. అలాగే సుందర్ బయటి ప్రపంచాన్ని రుచి చూస్తు న్నాడు. తన ఈడు పిల్లలతో ఆడు కుంటున్నాడు అని సరిపెట్టు కుంటున్నా — తనను విడిచిపెట్టి పోయినందుకు కినుకగానే వుంది. అలా అను కుంటుండగా అప్రయత్నంగా వసుంధర జ్ఞాపకానికి వచ్చింది. ఈ కొద్ది పరిచయంలో తనకే ఇలాగ వుంటే — ఆమెకు ఎలాగ వుంటుందో? మొట్ట మొదటి సారిగా వసుంధర గురించి ఆలోచించాడు. ఆలోచనల్లో పడిన మూర్తికి టైం ఎంతయ్యిందో తెలియనే లేదు. బయటికి వెళ్లడం మరచి కుర్చీలో కూర్చుండి పోయాడు. తననెవరో చూస్తున్నారని పించి ద్వారం వైపుచూశాడు. అక్కడ సుందర్ తనను చూస్తు నిలుచున్నాడు. సుందర్ తనను చూస్తున్న తీరు — నిలుచున్న విధం చూసి —

"సుందర్" అని పలుకరించాడు మూర్తి.

సుందర్ ముఖంలో కనిపిస్తున్న భావాలని అర్థం చేసుకోలేకపోతున్నాడు. ఆ చిన్న మనస్సులో యే భావాలు చెలరేగుతున్నాయో మరి! ముఖం కందిపోయి వుంది. ముక్కు ఎర్రబడింది. లోపలే దుఃఖాన్ని అణచివేసుకుంటున్నాడు. అవేమి గుర్తించనట్లు మూర్తి —

"ఏం ఆట పూర్తి అయిపోయిందా? ఏం అంటోంది నీ గర్ల్ ఫ్రెండ్ లల్లీ" అని అడిగాడు.

కాళ్ళకున్న షూస్ తీసి విదిలించాడు. టక్ చేసిన షర్ట్ పైకి లాగేశాడు. పెద్దవాడిలా మంచంపై పడుకున్నాడు.

"అంకుల్ అది లల్లి కాదు. నల్లి. సిల్లీగా ఎప్పుడు బొమ్మని ఎత్తుకునే వుంటుంది. సిల్లీ గేమ్స్ ఆడమంటుంది" మాటల్లో కసినంతా వెళ్లబుచ్చాడు.

మూర్తి వస్తున్న నవ్వును దాచుకుంటూ — "ఏం ఆట ఆడమంది — కొంపదీసి మొగుడు పెళ్లాం ఆట ఆడమందా?"

"ఆ ఆట కాదు, అమ్మ నాన్న ఆట ఆడ మంది" సుందర్ అమాయకత్వానికి పెద్దగా నవ్వేశాడు మూర్తి.

"మరి ఆడక పోయావా?"

"నీకేం చేతకాదు పో — అంది." కళ్లు క్రిందకి వాల్చి అన్నాడు.

మూర్తి నవ్వటం ఆపి సుందర్ వైపు చూశాడు. పూర్‌ఫెలో, తండ్రిని చూడలేదు. వసుంధరకు భర్త లేడు కదా. మరి నాన్న ఏం చేస్తాడో అతనికి తెలియదు. తెలియని ప్రశ్నలో తెల్లముఖం వేసే విద్యార్థిలా ఆ పిల్ల ముందు నిలబడి వుంటాడు. తిరిగి నవ్వు తెచ్చుకుంటూ లేచి, సుందర్ దగ్గరకు వెళ్లాడు. అతని కాళ్లు వడిలో పెట్టుకుని — మెల్లగా వత్తుతూ — "ఇలా పడుకుని — కాళ్ళు నల్లి — సారీ — లల్లి వాడిలో


National

నిప్పో స్పెషల్



నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేవర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది.

అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చి లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పోస్పెషల్.



National

నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

ENL-2470

పెట్టి వత్తమని చెప్పక పోయావా ...'' అన్నాడు. ఆశగా మూర్తి వైపుచూస్తూ—

''అంకుల్ ! అమ్మా నాన్న ఆట వాకు నేర్పుతావా ?'' అన్నాడు.

''ఓ. కే ... నీవు నాన్నవి కదా ! లల్లిని కొట్టవచ్చు. 'ఒసేవ్ నోర్ముయ్' అనవచ్చు. 'దేభ్యంలా నిలుచోకపోతే — కాస్త చల్లని మంచి నీళ్ళ ఇవ్వటం తెలియదా మొగుడికి ... అహ ... నాన్నకి' అని అను. నీవు ఆఫీసు నుంచి వచ్చి నప్పుడు అలా అనాలి. ఆఫీసుకు పోయేటప్పుడు. —

'మొద్దు మొఖమా ! తలుపులు జాగ్రత్తగా వేసుకో' అని చెప్పు.

''అలా కాదు అంకుల్ ... డార్లింగ్ వెళ్ళొస్తాను, అని — లల్లిని, పాపాయి దెయ్యం బొమ్మని ముద్దుపెట్టుకోవాలట ...'' కళ్ళు పెద్దవి చేసి చెప్పుతుంటే,

''ఓర్నీ'' అంటూ నవ్వాడు. మూర్తి నవ్వు తుంటే దిగులు మరచిపోయిన సుందర్ కూడా నవ్వాడు.

* * *

ఆ సాయంత్రం వసుంధర క్లినిక్‌కు పోవటానికి తయారవుతూవుంది. అటు వసుంధర వెళ్ళితే ఇటు సుందర్ ప్రక్కింటికి తుర్రుమందామని అట్టే గొడవ చేయక ఫ్రూట్ జ్యూస్ గ్లాసు అందుకున్నాడు. గబగబా తాగేస్తుంటే —

''వూ ... మెల్లిగ మెల్లిగ'' అంటూంది వసుంధర. లల్లి ఎప్పుడొచ్చిందో ఏమో పైకి వచ్చి,

రాగజ్వాల

''సుందర్'' అని పిలిచింది.

లల్లిని చూసి సుందర్‌కి చాలా సంతోషమైంది. చాలాసార్లు పిలిచాడు కాని రాలేదు లల్లి. పిలవకుండా వచ్చినందుకు ఆశ్చర్యపోయాడు.

''మమ్మీ నా గర్ల్ ఫ్రెండ్ లల్లి'' అని చెప్పాడు.

''లోపలికి రమ్మని పిలువు'' అంది వసుంధర నవ్వుతూ.

''నమస్తే ఆంటీ'' అంటూ లోపలికి వచ్చింది.

చిన్నదయినా మంచి మేనర్స్ వున్న అమ్మాయి అనుకుంది వసుంధర.

బయటికి వచ్చినా చంకలో బొమ్మ వున్నందుకు — ముఖం అయిష్టంగా పెట్టాడు సుందర్.

మల్లమ్మని పిలిచి లల్లికి కూడా జ్యూస్ ఇవ్వ మని చెప్పింది.

సుందర్ లల్లిని పిలుచుకు వెళ్ళి బాల్కనీలో కూర్చున్నాడు.

ప్రక్కల దట్టంగ అల్లుకున్న క్రీపర్స్‌తో పచ్చగా — చల్లగా వుంది. బాల్కనీలో కూర్చుంటే రోడ్డు మీద పోయే వాళ్ళను, వాహనాలను చూడ వచ్చు. సాధారణంగా బాల్కనీలో కూర్చుని ఏదైనా తింటూ తాగుతూ—రోడ్డుమీదకు చూస్తూ కాలక్షేపం చేస్తారు. అదే మంచి కాలక్షేపం వారికి

డ్రింక్ తాగుతూ లల్లి —

''మీ ఇల్లు బాగుంది. మా యింటి కంటే బాగుంది'' అంది. సుందర్ కళ్ళలో కించిత్ గర్వం తొంగి చూసింది.

''మాది సొంత ఇల్లు. అద్దె ఇల్లు కాదు.''

''మీ ఇల్లు చూపించవా ?''

జ్యూస్ త్రాగటం పూర్తిచేసి బల్లమీద పెట్టి పైకి లేచాడు. ''నీ బొమ్మని ఇక్కడ పెట్టు — ఎవ్వరు తీసుకుపోరు ...'' అంటూ లాగి బల్లమీద పెట్టాడు. లల్లి చెయ్యి పట్టుకుని లాక్కు పోతున్నట్లు తీసుకుపోయాడు.

''ఇది డ్రాయింగ్ రూం ... సోఫాలు, కుర్చీలు వున్నాయి కదా !''

''మీకు టి. వి. లేదా ? ఇక్కడ టి. వి పెట్టుకుంటే బాగుంటుంది. హైదరాబాదులో మేము డ్రాయింగ్ రూంలో పెట్టాం. ప్రోగ్రాం వున్నప్పుడు మా వీధి అంతా వచ్చేవాళ్ళు. మమ్మీకి విసుగ్గా వుండేది. మా డాడీ కొత్త కదా, అందుకు వస్తున్నారు— అని చెప్పాడు.''

''ఇది బెడ్ రూం''

''రెండు మంచాలే వున్నాయి. మరి నీవెక్కడ పడుకుంటావ్ ?''

''ఇక్కడ మమ్మీ ఇక్కడ మా డాడీ. మధ్యలో నేను ...'' సుందర్ మెల్లిగా చెప్పాడు. అయినా వసుంధరకు వినిపించింది. బాత్‌రూంలో మంచి రాబోతున్నదల్లా అక్కడే ఆగిపోయింది.

''మీ డాడీ ఏరి ? ... ఆఫీసుకు వెళ్ళారా ?'' ఆ ప్రశ్నకు సుందర్ జవాబు చెప్పకుండా నేరుగా వంట గదిలోకి వెళ్ళాడు.

(ఇంకా వుంది)

దేవుడు చూస్తూనే వున్నాడు

భాగవతుల సుబ్రహ్మణ్యం

ఉదయ కాలపు చలిగాలులకు నరనరాల్లోంచి వణుకు వస్తోంది. ధర్మరాజు నుదుటను చిరు చెమటలు పట్టాయి అంత చలిలో కూడా. శరీర మంతా వణుకు పుట్టింది చలికి కాదు, హత్య చేసిన కారణంగా! ఓ నిండు ప్రాణాన్ని ముంచేసిన కారణంగా!

వర్ధనరావు ఆరవేసిన పంచె క్షణంలో ఆరిపోయి, గాలికి లేచిపోయింది. నదిమీదుగా కొంతదూరం ఎగిరి, తర్వాత పడిపోయి, నీటిలో కొట్టుకుపోయింది.

ధర్మరాజు వడివడిగా స్నానం ముగించి కోవెల లోనికి వచ్చేశాడు. వణుకు యింకా తగ్గలేదు.

కోవెల గోడనానుకొని కట్టిన రేకుల షెడ్డు ప్రస్తుతం నందాచారికి నివాస యోగ్యమైంది. ఎప్పుడూ ఆలయాన్ని కనిపెట్టుకొని వున్నట్టుం టుందని, ఆచారికి అద్దె లేకుండా ఆ షెడ్ యిచ్చి, తన ఉదారబుద్ధి ప్రకటించుకున్నాడు ధర్మరాజు.

మంటపంలోంచి షెడ్డువైపు చూస్తూ "ఆచారీ! ఇంకా లేవలేదా! స్వామివారికి సుప్రభాతం పాడవలసిందిపోయి, నిన్ను మేలుకొలపాల్సి వచ్చిందయ్యా--ఖర్మ! ఖర్మ" అని కేకలెయ్యడంతో "అదేమిటండీ! ఇంకా తెల్లారడానికి గంట టైముందిగా! అందుకనీ!" అని నసుగుతూ వచ్చాడు ఆచారి.

"టైము నాకు తెల్సులేవయ్యా! ఈ ఆలయానికి అధిపతినైవుండి అందరిలాగా దర్శనం చేస్తాననుకున్నావా! ఏమిటి? లే! వెంటనే గర్భ గుడి తాళం తియ్యి. స్వామివారికి చాలా విన్నవించు కోవాలి. తెల్లవారిపోతే మళ్లీ కుదరదు. జన సమూహం వచ్చిపడతారు" ఆజ్ఞాపించాడు ధర్మరాజు.

"అది కాదండీ! కనీసం ముఖం కూడా కడుక్కోకుండా గుడి తలుపులు తెరవడమా! అని సందేహిస్తున్నాను" ఆచారి అన్నాడు.

"నీ సందేహం తగలెయ్యా! తాళాలిట్లాతే. నేను స్నానం చేసి వస్తున్నాను కదా ... నేనే తీస్తాన్లే!" విసుక్కున్నాడు ధర్మరాజు.

ఆచారి లోపలికెళ్లి తాళాలు తెచ్చియిచ్చాడు. వణుకుతున్న చేతుల్తో తాళాలందుకున్న ధర్మరాజును చూసి "ఏమిటండీ! అంతగా వణుకుతున్నారు?" అంటూ అడిగాడు.

"తెల్లవారగట్ల ఏట్లో స్నానం చేసిరా! నీకే తెలుస్తుంది. చలి! చలయ్యా! చంపేస్తోంది" అంటూ తాళాలు తీశాడు ధర్మరాజు.

చిరునవ్వుతో శ్రీనివాసుడు దర్శనమిచ్చాడు.

"అంతేనా! చలే కారణమంటారా!" ఆచారి నవ్వుతూనే అడిగాడు.

(గత సంచిక తరువాయి)

ధర్మరాజు షాక్ తిన్నాడు.

కొంపదీసి వీడుగాని చూడలేదుగదా! ఒకవేళ చూసినట్లయితే వీడి నోరు మూయించడమెలా?–

"ఏమిటి? నన్ను క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్నావ్?" గద్దింపుగా అడిగినా స్వరంలో వణుకు తగ్గలేదు.

"ఆహా! తమతోపాటు స్నానానికి వచ్చిన వర్ధనరావుకనిపించకపోతేనూ" ఆచారి నణిగాడు.

"వాడు రాకపోవడానికీ, నేను చలికి వణక డానికీ సంబంధమేమిటి?" ధర్మరాజు అనుమానా స్పదంగానే అడిగాడు.

దీన్నిబట్టి తామిద్దరూ కల్సి స్నానానికి వెళ్లిన విషయం ఆచారికి తెల్సిపోయిందన్న విషయం ధర్మరాజుకి తెలిసిపోయింది.

"అబ్బే! ఏం లేదు. ఏం లేదు" అని ఆచారి అక్కడ్నుంచి తప్పుకున్నాడు.

ధర్మరాజు గర్భగుడివైపు చూశాడు. విద్యుద్దీపాల కాంతిలో అమ్మవారి ఆభరణాలు తళుక్కుమని మెరిశాయి ఒక్కసారి. సరిగ్గా అదే సమయంలో ధర్మరాజు బ్రెయిన్‌లో కూడా చాకులాంటి ఐడియా మెరిసింది.

నందాచారి ఏమైనా నీల్గితే ఆ ఐడియా ఉపయోగించవచ్చుననుకున్నాడు.

"స్వామీ! ఈ దీనుడ్ని, హీనుడ్ని మన్నించు.

జరిగిన కథ–2: గుమ్మలక్ష్మీపురం ఫస్ట్ బస్ ప్రమాదానికి గురవుతుంది. ఆ బస్ ఓనర్ ధర్మరాజు బస్సును పల్లంనుంచి మెరకకు కూలీలచే తరలించుతున్న సమయంలో వేంకటేశ్వరస్వామి విగ్రహం బయల్పడుతుంది. దానిని ఏంచేయాలో తల బద్దలుకొట్టుకొని ఆలోచించినమీదట ఓ ఆలోచన అతని బుర్రలో మెదుస్తుంది. ధర్మరాజు ఆ ఆలోచనను వెంటనే అమలు పరుస్తాడు. తోటపల్లికాడ దేవుడు వెలిశాడనే వార్త ప్రచారం చేస్తాడు. దాంతో భక్తకోటి పెరగసాగింది. కొంతకాలం తర్వాత అక్కడ చందాల రూపంలో వచ్చిన డబ్బుతో బ్రహ్మాండమైన ఆలయం కట్టిస్తాడు. ప్రతిష్ఠ తరువాత మూడురోజులు వేడుకలు జరిపించు తాడు. ఈ నాలుగు రోజులలో వచ్చిన డబ్బును కాజేయటానికి సెక్రటరీ వర్ధనరావ్ అడ్డు పడతాడనే అనుమానంతో అతనిని ఏట్లోముంచి చంపుతాడు.

వీడికి పాపాలు చెయ్యడం అలవాటయిపోయింది. ఈ పాపి ఈరోజు వర్ధనరావును ముంచేశాడు. ఈ పాపం కడుక్కుపోవడానికి ఏం చెయ్యమంటావ్? ఈసారి బంగారు కంఠాభరణం చేయిస్తాను" అని మొక్కుకున్నాడు ధర్మరాజు.

"చేసిన పాపం చెబితే పోతుందనా – చెప్పడాని కొచ్చావు. ఇంకా ఎందర్ని ముంచుతావో ఏమిటో? లంచం యిచ్చి నన్ను మాయ చేయాలను కుంటున్నావా! నిన్ను ముంచెయ్యడం నాకు పెద్ద కష్టమేమీ కాదు. 'పాపీ చిరాయుః' అన్న లోకోక్తిని వమ్ము చెయ్యడం ఎందుకని ఊరుకొన్నాను. నీ పాపం పూర్తిగా పండిననాడు నీ ఛాప్టర్ ఎండ్" అనుకున్నాడు దేవుడు.

* * *

వర్ధనరావు అర్ధాంతరంగా అంతర్ధానమయ్యే సరికి 'అది ధర్మరాజు తీసిన దెబ్బే' అని బోధపడి పోయింది మొట్టమొదట ఆచారికి. అందుక్కారణం– ఆ రోజు వుదయం అందరికంటె ముందుగా, తెల్లారకుండానే స్నానం చేసి వణికిపోతూ వచ్చిన ధర్మరాజు రూపం మదిలో మెదలడమూ, తమ మధ్య జరిగిన చిరుసంభాషణ గుర్తుకు రావడమూ. ఈ హత్యకూ ధర్మరాజుకూ వున్న సంబంధాన్ని ఊహించుకున్న నందాచారికి హత్య ఎలా జరిగిందో ఊహించడం పెద్ద కష్టమేమీ కాలేదు. ధర్మరాజును బ్లాక్‌మెయిల్ చెయ్యడానికి నందాచారికి మంచి ఆసరా దొరికింది.

"దొరికేవ్‌రా ధర్మరాజా! కాసుకో" అనుకుంటూ ఓ అర్ధరాత్రి వెళ్లి "అయ్యా! తమ మేధాశక్తి అమోఘం. రెండో కంటివాడికి తెలీకుండా వర్ధనరావును మా బాగా నాగావళిలో ముంచేశారు. ఈ వార్త పార్వతీపురం పోలీస్ స్టేషన్‌కు చేరవేద్దామని ఈ శాల్తీకి చాలా ఉత్సాహంగా వుంది. మరి తమరేదైనా యిచ్చుకుంటే తాత్కాలికంగా ఈ దీనుడి నోరు మూసుకుంటానంటోంది" అన్నాడు ఆచారి.

"హమ్మ డర్టీ ఫెలో! బ్లాక్‌మెయిలింగా! చెప్తాన్నీ పని. నాకే ఎదురుతిరగాలనుకుంటున్నావా. పీక నొక్కేస్తా, జాగ్రత్త." అనుకొన్నాడు ధర్మరాజు.

"తాత్కాలికంగా నోరు మూసుకుంటే నాకేమిటి లాభం. శాశ్వతంగా నోర్మూసుకోవాలంటే ఏం చెయ్యమంటావ్ నన్ను" ధర్మరాజు అమాయకంగా అడిగాడు.

"ప్రస్తుతానికి ఓ రెండు వేలు చాలు! తర్వాత లెక్కలు వేసి చెప్తాను" జందెం వూపుకుంటూ ఆచారి యమ ఫోజుగా అన్నాడు.

''ఇంతకీ నీకు కావలసినంత యిచ్చిన తర్వాత నువ్వు ఈ విషయం బయట పెట్టవన్న గ్యారంటీ ఏమిటి ?'' ధర్మరాజు ఆలోచిస్తూ అన్నాడు.

''ఓహో! యిప్పుడు నా అనుమానం నిజమేనని తేలిపోయింది. మీరు హత్యచేసిన విషయాన్ని మీకు మీరే ఒప్పుకున్నారు'' ఆచారి నిదానంగా అన్నాడు.

''లేదు. నా చేత అలా చెప్పించాలని నువ్వే సంభాషణను ఈ మలుపు త్రిప్పావంటాను. ఎవరు చెప్పారు నీకు'' ధర్మరాజు అడిగాడు.

''ఓహో ! నువ్వే ఆ విధంగా ప్లేటుఫిరాయిస్తే నా మాట ఎవడు నమ్ముతాడు ధర్మరాజా'' అనుకొని ''ఒకరు చెప్పాలేమిటి ? ఈ భక్తుడు భగవంతుడితో ఏకాంతంగా మాట్లాడగలడు. ఆ పవర్ వుంది వీడికి. తెల్సా ! అన్ని పాప పుణ్యాలకూ ప్రత్యక్ష సాక్షి అయిన ఆ భగవంతుడే చెప్పాడు నాకు'' అన్నాడు ఆచారి.

''దేవుడు నీతో చెప్పాడా వెర్రివాగన్నా ! టెక్నిక్‌గా మాట్లాడానని విర్రవీగుతున్నావ్ కదూ ! నీ పవర్ గురించి చెప్పావుగాని, నా పవర్‌ను ఏకంగా రుచి చూస్తావ్ ! ధర్మరాజుతో ఆటలా శకునపక్షి'' అనుకొని ''అలాగా ! సరే. ఎవరికీ చెప్పకు. నీకు అర్జంటుగా ప్రమోషన్ యిస్తాను. ప్రమోషన్'' అని ఆగాడు ధర్మరాజు.

ధర్మరాజు మెత్తబడుతున్నాడని ఊహించుకున్న ఆచారి, బిగిసిపోతూ ''ప్రమోషనా ? అంటే ... '' అని అడిగాడు.

''అంటేనా ! ... ఇది ... '' అంటూ రూళ్ల కర్రతో ఆచారి తలమీద ఒక్కపెట్టు పెట్టాడు ధర్మరాజు.

''అబ్బా !'' అంటూ కుప్పకూలిపోయాడు ఆచారి. తలలోంచి రక్తం ధారగా కారిపోయింది. ఆచారికి ప్రమోషనొచ్చి సరాసరి పైకి వెళ్లిపోయాడు.

గోతాంలో ఆచారి శవాన్ని కుట్టేసి, రాత్రికి రాత్రే నదిలో పారేశాడు ధర్మరాజు.

వర్థపరావు కనిపించకపోవడంతో చాలావంకు సంచలనం రేకెత్తింది. ఇప్పుడు ఆచారీ మాయమవడంవల్ల మున్ముందు ఏం జరుగుతుందోనని రాత్రంతా ఆలోచించి, రత్నాలహారాన్ని తీసి దాచేసి, అది పట్టుకొని ఆచారి పరారీ అయిపోయినట్లుగా ఎలిబీని సృష్టించాడు ధర్మరాజు.

''తోటపల్లి వెంకటేశ్వరస్వామివారి లక్ష రూపాయల విలువచేసే రత్నాలహారం చోరీ — ఆలయ పూజారి ఆచారి పరారీ'' అంటూ పేపర్లలో వార్తలొచ్చాయి. పోలీసులు రంగంలోకి దిగారు.

వెంకటేశ్వరుడి తర్వాత మరో ప్రత్యక్ష దైవమయిపోయిన ధర్మరాజు మీద ఎవ్వరికీ అనుమానం రాలేదు.

''పోయిన సొమ్ము ఎవరిదయినా పోయినట్లే తిరిగి చేతికి రావడం కల్ల. భగవంతుడికి మాత్రం తెలియదా ఏమిటి ? తన భక్తుడిని ఏవో కష్టాల్లోంచి ఆదుకోవాలనుకొని ఆచారికి ఆ బుద్ధి పుట్టించి వుంటాడు. పోనివ్వండి. కేసు మూసెయ్యండి'' అన్నాడు పెద్దమనిషి తరహాగా ధర్మరాజు.

ఎంక్వైరీల్లో ఏ సంగతీ తేలక, చేసేదేమీలేక ఫైళ్లు మూలపడ్డాయి.

''రత్నాలహారం చేయించడంలో రాజకీయం యిదా నాయనా ! చేయించి నా మెడలో వేసినట్లే వేసి, మళ్లీ నీ స్వార్థం కోసం తిరిగి తీసేసుకోవడానికి యిదేం బొమ్మలాట అనుకున్నావా ! రాను రాను నీ వ్యవహారం శృతిమించి రాగాన పడుతోందే ! వీడిని చూపు చూద్దామా దేవీ'' అన్నట్లున్నాడు శ్రీనివాసుడు.

''వద్దండి ! ఈ ధర్మరాజుకు యింకా ఆయువు మూడినట్లు లేదు. చెయ్యాల్సిన



1982 నాటికి దేశవాళీ రంగుల టి. వి. సెట్‌లు!

వచ్చే ఐదు సంవత్సరాలలో 20 వేల కలర్ టెలివిషన్ సెట్‌లను ఎగుమతి చేయగల బలం పుంజుకుంటామని, దీనివల్ల 13 కోట్ల రూపాయల విలువ చేసే విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదిస్తామని, టెలివిజన్ కంపెనీల యజమానులు ప్రభుత్వానికి ఆశ జూపుతున్నారుట

చిన్న చిన్న దేశాల్లో కూడా పాకిస్తాన్‌లో కూడా రంగుల టెలివిషన్ సెట్‌లున్నాయి. అక్కడ ప్రేక్షకులు యిండ్లల్లో కూర్చొని 'ఇంద్ర ధనస్సు'ను చూస్తున్నారు. భారతదేశంలో కూడా చూపరుల కనుల పండువుగా రంగుల టి. వి. సెట్‌లు కావాలన్న కోరిక చాలామందికి ఉన్నదని – సమాచార రేడియో ప్రసార ప్రచార శాఖవారు ప్రధానమంత్రిగార్ని వాపించగలిగారు.

ఒక్కో టి. వి. సెట్ 9 వేల రూపాయిలైతే కూడా భారతీయులు కొంటారని – టెలివిషన్‌లు తయారుచేసే కంపెనీలవారు తలపోస్తున్నారు.


జూన్ రెండో వారంలో వో డజనుమంది టెలివిజన్ కంపెనీ యజమానులు సామూహికంగా వెళ్లి సమాచార శాఖమంత్రిని, పరిశ్రమల శాఖ మంత్రిని కూడా కలుసుకుని యీ రంగుల టి. వి. సెట్‌ల తయారీకీ, అమ్మకానికి అవకాశం యిప్పించమని గట్టిగా మొరపెట్టుకున్నారు.

శ్రీమతి యిందిరాగాంధీ కూడా సూత్రప్రాయంగా యీ ఏడాది దేశవాళీ కలర్ టి. వి. సెట్‌లకి అనుమతి యిచ్చారు. 1982 లో జరిగే అఖిల ఆసియా ఖండ క్రీడల పోటీలను రంగులలో చూసే మహద్భాగ్యం – యీ దేశంలోని గొప్పవాళ్లకి కలిగించాలని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ యత్నిస్తున్నదిట!

దేశంలో విదేశీ టి. వి. లు

ఒక టి. వి. కంపెనీ యజమాని చెప్పిందాన్నిబట్టి దేశంలో యిప్పటికే దొంగతనంగా దిగుమతి చేసుకున్న లేదా దొరతనంగా దిగుమతి చేసుకున్న కలర్ టి. వి. సెట్‌లు ఒక లక్ష ముప్ఫయి యేడు వేలు ఉన్నాయట.

మనకి కూడా



కలర్ టెలివిజనులు

సిక్కింలోనే వెయ్యి సెట్‌లు

హిమాలయాల వొడిలో చిన్న పాపాయిలా వొదిగి వుండే 'సిక్కిం' దేశంలోనే వెయ్యి కలర్ టి. వి. సెట్‌లు వాడకంలో వున్నాయట!

మరి యీ వ్యాపారం అంతా విదేశాలకి పోవడం ఎందుకు? మనదేశంలో అంతరిక్షంలో నిశ్చల గోచర కక్ష్యలో వుండే ప్రసార కృత్రిమ ఉపగ్రహాలని తయారు చేస్తున్నప్పుడు – కనీసం కలర్ టి. వి. సెట్‌లనేనా ప్రయివేటు రంగానికి వొదిలేయరాదా? అని పారిశ్రామికుల ప్రశ్న – ఆశ! – రంగుల టి. వి. లు చెయ్యడానికి కొన్ని విదేశీ విడి భాగాలు కావాలి ఒక్కో 'సెట్టు'కి – యీ మాదిరి విడిభాగాలు సుమారు 280 డాలర్‌లు అంటే రెండువేల రెండు వందల నలభై రూపాయల దాకా ఖరీదు చేస్తాయి ... అదీ సమస్య ...

నలుపు తెలుపు 'టి. వి.'లలో కూడా రూ. 240 లు ఖరీదు చేసే "విదేశీ" పరికరాలేవో వున్నాయట!

ఇవి చాలా ఖరీదు కూడాను. బొంబాయి నగరానికి రోజూ లెక్క చూస్తే – దినానికి వో యాభై దాకా విదేశీ 'టెలివిషన్ టేపులు' (వీడియోలు) దిగుమతి అవుతున్నాయట!

/ విరాజి /

దేవుడు చూస్తూనే వున్నాడు...

కార్యక్రమాల జాబితాలో సగంకూడా పూర్తికాలేదు. కానివ్వండి – చూద్దాం!" అని వారించినట్టుంది అలివేలుమంగ.

ప్రతిష్ఠ జరిగి ఏడాది తిరక్కుండానే ఆలయానికి సంబంధించిన వ్యక్తులిద్దరు కనిపించ లేదు కనుక ఆ ఖాళీలు పూర్తిచెయ్యడానికి నమ్మకమైన మనుషులు కావాలి.

తోటపల్లిలో స్థానికంగా వున్న ఓ పంతుల్ని తాత్కాలికంగా ఆలయ పూజారిగా నియమించినా, తన దురాగతాలకు అవరోధం కనుక వీలయినంత తొందర్లో తనకు నమ్మకమైనవాళ్లను వేసుకోవాలి.

ధర్మరాజులాంటి వాళ్లదగ్గర, దేవుడి సన్నిధిలోనూ ఉద్యోగం అంటే ఎవరికైనా ఆశ సహజమే కదా!

పేపర్లో అడ్వర్టయిజ్ చెయ్యనక్కర్లేకుండానే ఈ పోస్ట్‌లకు ప్రయత్నించాలని చాలామంది చూశారు. ధర్మరాజు డియరెస్ట్‌లను రికమెండేషన్ల కోసం పట్టుకున్నారు. అలా ప్రయత్నించిన వాళ్లలో నారాయణశాస్త్రులు ఒకడు.

నారాయణశాస్త్రులును పరిచయం చేసే ముందు అతడి కథ కొంత చెప్పడం ఇక్కడ అవసరం.

నారాయణశాస్త్రులు నమకం, చమకం, నాలుగు పౌరోహిత్యపు ముక్కలూ పుక్కిట పట్టినవాడు. అంతకు తప్పితే ఇంకేమీ రాదనే చెప్పాలి. కాని సువర్ణహస్తమంటూ కంకణ, మణికుండల బిరుదాంకితుడైపోయాడు ఎలాగో. ఆ రెండూ ఎవరు ప్రజంట్ చేశారో, ఎందుకు ఏ ఘన కార్యానికి ఇచ్చారో అంతగా తెలిదెవ్వరికీ. పూర్వాశ్రమంలో తనే అవి చేయించుకొని, ఏ సభలోనో వేయించుకున్నాడని విజ్ఞుల అభిప్రాయం.

నారాయణశాస్త్రులుకో కొడుకున్నాడు. పేరేదైతేనేం కాని తండ్రి కడుపున చెడబుట్టాడని అందరూ అనుకొనే పనొకటి చేశాడు. పనిమనిషి రంగితో కలిసి ఓ అర్ధరాత్రి లేచిపోయాడు. 'పోయిన వాడు పోతేపోయాడు పీడ వదిలింది' అనుకోడానికి వీల్లేకుండా, వీరఘట్టంలో తండ్రి తలెత్తుకోడానికి వీల్లేకుండా మరో పిచ్చిపని చేశాడు. రెండు నెలలు తిరక్కుండానే ప్రక్కనే వున్న రేగులపాడులో రంగితో కాపురం పెట్టాడు. "కులం తక్కువదాన్ని లేచిపోయిన ప్రబుద్ధుడి తండ్రి యితనే" అని అందరూ ఆయన్ను వేలెత్తి చూపించడం అతడు భరించలేకపోయాడు. ఇక ఆ ఊళ్లో ఉండకూడదనుకున్నాడు. మరో వూరు వెళ్లాలంటే తనకొచ్చిన విద్వత్తు ఏపాటి? కనీసం గుళ్లో అర్చన చేయించాలనుకున్నా ఊళ్లు దొరకాలి కదా!

ఇప్పుడు నారాయణశాస్త్రులు తన గోడు ధర్మరాజుతో చెప్పుకున్నాడు. తనా వూళ్లో ఉండలేక పోవడానికి కారణాలు వివరించాడు. తనను ఇప్పుడు ఆదుకుంటే మీ మేలు ఈ జన్మలో మర్చిపోలే

నన్నాడు. జీవితాంతం మీకు ఋణపడి వుంటా నన్నాడు. ఇంకా ఎన్నెన్నో అన్నాక, ఏ కళనున్నాడో కాని ధర్మరాజా శాస్త్రులుమీద బోల్డంత జాలి పడ్డాడు. 'ఈ వయసులో మీకు మనశ్శాంతి లేకుండా చేసిన మీ కొడుకుని మర్చిపోయి, దేవుడి సన్నిధిలో ప్రశాంతంగా వుండండి' అని అభయం యిచ్చి పూజారి పోస్ట్ ఖాయం చేశాడు.

ఇకపోతే పర్సనల్ సెక్రటే పోస్ట్ ... దీనికి మాత్రం ఆలోచించి తగినవాడ్ని ఎన్నుకోవాలి. లేకపోతే మరో పర్థసరావు తయారైతే కష్టం తనకే.

తగిన వ్యక్తికోసం వెతకడం ప్రారంభించాడు ధర్మరాజు.

అతడి వుద్దేశ్యంలో కుర్రాడు అందగాడు, కొద్దిపాటి చదువున్నవాడూ అయితే మంచిది ఎక్కువ చదూకుంటే అతి తెలివి చూపిస్తాడని భయం కాబోలు.

కుర్రాడికి ముందూ వెనకా ఎవరూ లేకపోతే యింకా మంచిది. ఎప్పుడూ తనదగ్గరే పడి వుంటాడు. ఇవీ ధర్మరాజు రిక్వైర్‌మెంట్స్.

*　　*　　*

వెతకబోయిన తీగ కాలికే తగుల్తుంది కొందరికి.

అలాగే ధర్మరాజు కోరుకున్న లక్షణాలు కలిగిన వ్యక్తి తనకు తానుగానే తారసపడ్డాడో రోజు.

ఆ రోజు ఏవో లెక్కలు చూసుకుంటూండగా 'లోపలకు రావచ్చా' అనే పిలుపు విన్పించింది బయటనుంచి.

తల ఎత్తి చూశాడు ధర్మరాజు.

గుమ్మంలో ఓ పాతికేళ్ల యువకుడు అందంగా ఆకర్షణీయంగా నమస్కారంతో కన్పించాడు.

"కమిన్! ఏమిటి కావాలి" అడిగాడు ధర్మరాజు.

"నేను బి. కాం. చదివాను సార్. ఒకప్పుడు బాగా బ్రతికినవాళ్లం. నా చిన్నప్పుడే మా నాన్న పోయారు. నాలుగేళ్ల క్రిందట మా అమ్మ కూడా మరణించింది. అప్పట్నుంచీ నా స్వయంకృషితో చదువుకున్నాన్సార్! ఉద్యోగానికి ఎక్కడ అప్లై చేసినా ఉత్తర దక్షిణాలు లేక నిర్దాక్షిణ్యంగా నెట్టివేయబడ్డాను. మీదగ్గర ఏదైనా పని దొరుకు తుందేమోనని ఆశపడి వచ్చాను." అన్నాడా యువకుడు.

"పేరు"

"రాజశేఖర్"

"అయితే నీకు వెనకాముందూ ఎవ్వరూ లేరు కదూ!"

"అవునండి"

"ఏం కులం?"

చెప్పాడు రాజశేఖర్.

"ఓహో! తన కులంవాడే" అనుకొన్నాడు ధర్మరాజు. "కుర్రాడు చురుకైనవాడిలా, తెలివైన వాడిలా కన్పిస్తున్నాడు. చదువూ, సంస్కారం అందం అన్నీ వున్నాయ్. ఉద్యోగం యివ్వవచ్చు" అని ఆలోచించి 'సరే! నా సెక్రటేగా వుండు' అని చెప్పేశాడు ధర్మరాజు.

"థాంక్యూ సర్!" అంటూ ఆ రోజే పనిలో జాయినయ్యాడు రాజశేఖర్.

*　　*　　*

రెండు క్యాలెండర్లు చిరిగాయి.

రాజశేఖర్ వినయ విధేయతలూ, పనిలో నేర్పూ ధర్మరాజుకు నచ్చాయి.

ఆలయానికి రాబడి పెరుగుతూండడంతో, అది దేవాదాయ, ధర్మాదాయ శాఖవారి హస్తగతం చెయ్య వలసిందంటూ ఉత్తర్వులు వచ్చాయి. ఆరు నెలల్లో ఆ పని జరగడం తథ్యం.

ఆలయం కాస్త జాతీయం అయిపోతే, ఇక తనకు పలుకుబడేం వుంటుంది? డబ్బు గురించిన చింత ఎలాగూ తనకు లేదు. ఇకపోతే అమ్మాయి పెళ్లి. తన కులం వాడూ, చదువూ అందం వున్న వాడూ కనుక రాజశేఖర్‌కే యిచ్చిపెళ్లి చేస్తే, ఇల్లరికపుటల్లుడై ఇంటా బయటా తనకు చేదోడు వాదోడుగా వుంటాడు. ఎవరూలేని ఏకాకి కాబట్టి తమతోనే ఉంటాడు.

ఈ ఆలోచన తన బుర్రలోకి రాగానే, ఎదురుగా కూర్చున్న రాజశేఖర్‌ని పిల్చి "అబ్బాయ్! నే నొకటడుగుతాను చెయ్యగలవా?" అన్నాడు సూటిగా అతడి కళ్లల్లోకి చూస్తూ.

"చెప్పండి సార్" విధేయతగా అడిగాడు శేఖర్.

"నీకు వెనకా ముందూ ఎవ్వరూ లేరన్నావ్ కదూ! నీకెందుకోయ్ జీతం –" అన్నాడు అర్థోక్తిగా ధర్మరాజు.

"అంటే .. ఊరకే పని చెయ్యమంటారా సార్" అర్థంకాక అడిగాడు శేఖర్.

"ఊరకే ఊరకుక్కలు కూడా పని చెయ్యవ్. నీకు జీతం యివ్వడమెందుకూ భోజనానికేగా – మా యింట్లోభోంచెయ్యవోయ్" అన్నాడు ధర్మరాజు.

"అది కాదు సార్! మనిషికి తిండి ఒక్కటేనా కావలసింది. మిగిలిన అవసరాలు అవీ వుండవా!" అడిగాడు శేఖర్.

"ఏమిటోయ్ మిగిలిన అవసరాలు. నీకే దురలవాట్లూ లేవు. సిగరెట్లు త్రాగవు. మందు అసలు పడదు. వక్కపొడి కూడా వేసుకోవు. ఇంకెందుకోయ్ డబ్బు" అడిగాడు ధర్మరాజు.

"దురలవాట్లు లేకపోయినా బట్టలూ, చాకలి, మంగలి ఖర్చులూ అవీ వుంటాయిగా" నసిగాడు శేఖర్.

"వాటికి నేను యిస్తానుగా" వెంటనే అన్నాడు ధర్మరాజు.

"ఇప్పుడు బాగానే వుంటుంది. రేప్పొద్దున్న నేను పెళ్లి చేసుకున్నాననుకోండి. అప్పుడు ఆమె సంగతేమిటి?" అడిగాడు శేఖరు.

"నా స్వంత కూతురిలా చూసుకుంటాను – సరా!" ధర్మరాజు హుందాగా అన్నాడు.

"ఆమెకూ కొన్ని ఖర్చులుంటాయిగా చీరలనీ, సినిమాలనీ..." శేఖర్ గొణిగాడు.

"సరేలేవయ్యా! ఆ విషయం నాకు తెలీదను కున్నావా! మీకు... అంటే ఎవరికీ – నీకూ నీ భార్యకీ కావలసినవన్నీ నేను స్వయంగా చూస్తాను ఏమంటావ్?" అడిగాడు ధర్మరాజు.

"అయితే... మరి పిల్ల దొరకాలి కదండీ పెళ్లి చేసుకోవడానికి" శేఖర్ అసహనంగా అన్నాడు

"ఇది బావుందయ్యా! పిల్లను కూడ నన్నే చూడమంటావా?" ధర్మరాజు కుర్చీలోంచి లేస్తూ అన్నాడు.

"ఆఁ! అహహ! అది కాదండీ! ఇన్ని చూస్తున్న వాళ్లు ఆ విషయం కూడా ఆలోచిస్తారేమోననీ" భయపడుతూ అన్నాడు శేఖర్.

"ఎప్పుడో ఆలోచించానేవయ్యా! మా పెద్దమ్మాయి సరళ లేదూ! దాన్ని నీకిచ్చి పెళ్లి చెయ్యాలనుకుంటున్నాను."

"ఆహా! ఏమి నా భాగ్యమూ! అయితే మావగారూ..."

శేఖర్ మాటలను మధ్యలోనే త్రుంచేస్తూ "తొందరపడకు కుర్రాడా! ఇంకా నేన్నీకు మావను కాలేదు. పని చూసుకో! విషయం చెవిన వేశానంతే!"

"ఈరోజు కాకపోతే రేపు అవుతారుగా! ఆల్‌రైట్ – అప్పుడే పిలుస్తాను. థాంక్యూ మావ!...సారీ" అని నాలిక్కర్చుకొని నవ్వుకున్నాడు శేఖర్.

"నా కులాంటి కుర్రాడు" మరోసారి అనుకున్నాడు ధర్మరాజు.

"ధర్మరాజూ! నీ బుర్ర మహా ఘనమైన బుర్రరా! ఎక్కడికక్కడ ప్లాన్స్ వేసి పకడ్బందీగా పని నడిపించగల నీ నేర్పు ధర్మ కార్యాల్లో చూపిస్తే నేను చాలా ఆనందించేవాడ్ని గదరా! కావాలనుకుంటే కల్యాణం చేయించగలవు. కాదనుకుంటే ఖతమ్ చేయించేస్తావ్. జగన్నాటక సూత్రధారిన్నేనైతే, నన్ను మించిపోయిన జీవన్నాటక సూత్రధారివై పోయావు." దేవుడు ధర్మరాజును ఇంకోసారి ఏవగించుకున్నాడు – పైనుంచి అంతా చూస్తూ

*　　*　　*

దేవుడి సన్నిధిలో కల్యాణ మంటపమ్మీద ధర్మరాజు పెద్దమ్మాయి సరళా, రాజశేఖర్‌లు ఓ శుభముహూర్తాన దంపతులైపోయారు.

అల్లుడికి భారీగా కట్నం యిచ్చాడు ధర్మరాజు (సొంత సొమ్ము కాదుగా. ప్రజల సొమ్ము. దోచిం దాంట్లో కొంత బయటకు చూపించడానికి దొరికిన అవకాశం.) పెళ్లి కోవెలలోనే జరిగినా అట్ట హాసంగా జరిపించాడు. దేవుడి కల్యాణంగూడ అంత వైభవంగా జరిగివుండదేమో అన్నారు పెళ్లికి తరలి వెళ్లినవాళ్లు.

పెళ్లయిన నెల్లాళ్ల వరకూ యిద్దరూ మహా జోరుగా హనీమూన్ ట్రిప్ ఎంజాయ్ చేశారు. ఈ ఖర్చంతా మావగారు ధర్మరాజు భరించాడని వేరే చెప్పనక్కర్లేదుకదా!

అంతా గమనిస్తున్న శ్రీనివాసుడు 'ధర్మరాజా'

[38వ పేజీ చూడండి]



అక్క మొగుడు – చెల్లెలి కాపురం

గుత్తికొండ వెంకటరత్నం సమర్పణలో చెరుకూరి జనార్ధనరావు నిర్మించే "అక్క మొగుడు–చెల్లెలి కాపురం" చిత్రానికి జూలై 3న పూర్ణా విశ్వనాథ్ క్లాప్, తెలుగు ఫిలిమ్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌కుమార్ స్విచ్ ఆన్‌తో ప్రారంభోత్సవం జరిగింది. చంద్రమోహన్, రాంజీ, ప్రభ, కవిత, అల్లు రామలింగయ్య, రాళ్ళపల్లి, సాక్షి రంగారావు, పి ఎల్ నారాయణ, సూర్యకాంతం, అత్తిలి లక్ష్మి పాల్గొంటున్నారు. డి వి నరసరాజు రచయిత చక్రవర్తి స్వర కల్పనలో వేటూరి గీతాలు రాశారు రంగా ఛాయ. శ్రీనివాసరాజు శిల్పం, వెంకట్రామన్ కూర్పుతో సూరపనేని భావనారాయణ నిర్మాణ బాధ్యతలు వహిస్తున్నారు తొలి షెడ్యూల్ జూలై 10 వరకు జరిగింది

విష్ణుప్రియా ప్రొడక్షన్స్ జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి మూడు చిత్రాలు నిర్మించడానికి నిశ్చయించారు. సెప్టెంబర్ 1న షూటింగ్ ప్రారంభమై, నవంబర్‌కల్లా పూర్తయ్యే "కోరుకున్న మొగుడు"లో శోభన్‌బాబు, లక్ష్మి, జయసుధ, నూతన్‌ప్రసాద్, రమాప్రభ ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. జనవరిలో మొదలెట్టే "మనవడు–మనవరాలు"లో తండ్రీ కొడుకులుగా రెండుపాత్రలు నిర్వహించే కృష్ణ సరసన శ్రీదేవి నాయిక ఆ తర్వాత శోభన్‌బాబుతో "అత్తలేని కోడలు ఉత్తమురాలు" తీస్తారు ఇలా కృష్ణతో ఒక చిత్రం, శోభన్‌బాబుతో ఒక చిత్రం నిర్మించడం ఈ సంస్థ ఆనవాయితీ !

జనవరి నుండి ప్రారంభమయ్యే కల్యాణ శ్రీనివాస ఫిలిమ్స్‌వారి చిత్రంలో కృష్ణ, శ్రీదేవి నాయకా నాయికలు

సెప్టెంబర్ నుండి సెట్స్‌కు వెళ్ళే వి ఎం డి ప్రొడక్షన్స్‌వారి చిత్రంలో కృష్ణ సరసన జయప్రద నాయిక పై చిత్రాలన్నింటికీ కట్టా సుబ్బారావు దర్శకుడు


దాసరి కొత్త చిత్రాలు

కొవై చెషియన్ నిర్మించే కె పి ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ వారి హిందీ చిత్రం అక్టోబర్‌లో తప్పపూర్ణా స్టూడియోలో సెట్స్‌కు వెళ్తుంది

జూలై 30 వరకు పోలవరం, గూటాల, పట్టిసీమ, హంపీ ప్రదేశాల్లో ఒకే షెడ్యూల్‌లో తారకప్రభు ఫిలిమ్స్ "మేఘ సందేశం" పూర వు

తుందని దాసరి నారాయణరావు చెప్పారు ఎ ఎన్ ఆర్ నటించే ఈ 200వ చిత్రానికి దాసరి రచయిత, దర్శకుడేకాక నిర్మాత కూడా జయసుధ, జయప్రద, జగ్గయ్య ప్రభృతులు పాల్గొంటున్నారు స్వర్గీయ దేవులపల్లి కృష్ణశాస్త్రి గీతమొకటి, వేటూరి గీతాలు ఆరింటిని రమేష్‌నాయుడు స్వరకల్పనలో బాలమురళీకృష్ణ, జేసుదాసు, సుశీల గానం చేశారు. సెల్వరాజ్, భాస్కరరాజా, బి కృష్ణ, కమల్‌తేజ్, ప్రకాష్, స్వామి, కె. బసవయ్య తెరవెనుక కృషి చేస్తున్నారు జూలై 5వ షూటింగ్ ప్రారంభమైంది ఇది 70 ఎం ఎం. స్టీరియోఫొనిక్ శబ్ద విస్తరణలో తయారవడం మరో విశేషం !





'సంధ్యా రాగం'లో ఒక దృశ్యం

సి ని మా

—జి. వి. జి.

సీతాకోక చిలకలో మనసులు - మతాలు

డేవిడ్ (శరత్‌బాబు) విస్మయంతో చూశాడు. "ఫాదర్ ! మీరేనా ఇలా మాట్లాడుతున్నది ? మన మెవరు ? వాడెవరు ?"

ఫాదర్ (జగ్గయ్య) ప్రశాంత వదనంతో సమాధానమిచ్చాడు . "నేనిప్పుడు మాట్లాడుతున్నది రెండు మతాల గురించి కాదు, రెండు మనసుల గురించి "

"వాళ్ళేదో చిన్న పిల్లలు ఎలాగైనా మాట్లాడొచ్చు కాని, మీరు మాట్లాడొచ్చా ? నన్ను క్రిస్టియన్‌గా జీవించమని దీవించారు ఆ దీవెన నా చెల్లెలికి చెల్లదా ?"

"రేపే అతను మతం మార్చుకుంటే—పెళ్ళికి ఒప్పుకుంటావా ? ఒప్పుకోవు ఎందుకంటే ఈ పెళ్ళికి అడ్డొచ్చింది నీ మతం కాదు, నీ ధనం పెళ్ళి పేరుతో రెండు నిండు ప్రాణాలు తియ్యమని ఏ జాతీ, ఏ మతం చెప్పదు ఆదే నేనూ చెప్పేది "

"మీరు చెప్పేది తప్పు, ఫాదర్ ! ఈ పెళ్ళి నా సంతోషం కోసం కాదు నా చెల్లెలి సౌఖ్యం కోసం "

"అది చెప్పాల్సింది నువ్వు కాదు, ఆ అమ్మాయి "

"ఆ అమ్మాయే చెప్పాలి అంతే కదా ? చెబుతుంది," అన్నాడు డేవిడ్

కాని, డేవిడ్ అంచనాలను అతని చెల్లెలు మేరి (స్మిత) తలకిందులు చేస్తుందని డైరెక్టర్ భారతిరాజా తెలియజేశారు

ఏడిద నాగేశ్వరరావు నిర్మించిన పూర్ణోదయా మూవీ క్రియేషన్స్ "సీతాకోక చిలక"లో మురళి, అరుణ, సాక్షి రంగారావు, జానకి, రాళ్ళపల్లి ఇతర పాత్రధారులు. జంధ్యాల మాటలు, ఇళయరాజా సంగీతం ఇతర హంగులు

ఘరానా గంగులులో గట్టెక్కిన సీతాలు

సీతాలు (శ్రీదేవి) వీధిలోంచి రావడమే కన్నీళ్ళలో వచ్చింది చేతిలోని సంచిని పక్కకు విసిరేసి ఓ మూల వెక్కి వెక్కి ఏడుస్తూ కూర్చుంది అది చూసి గంగులు (శోభన్‌బాబు) "ఏందు కేడుస్తున్నావ్ ? ఎవరైనా ఏమైనా అన్నారా ? ఆఁ ? ఎవరన్నారో, ఏమన్నారో చెప్పు. వెంటనే వెళ్ళి " అనేలోగా లోపలినుంచి ఆదెమ్మ (నిర్మల) వస్తూ, "ఆళ్ళ అంతు చూస్తావ్ అంతేనా ? యియ్యాళ వీధిలో మనుసులు ఏదో అన్నారని ఆళ్ళని తంతావు రేపు వూరు వూరంతా అంటే - వాళ్ళందర్నీ ఉరితీస్తావా ?" అంది

"అది కాదే నా యింట్లో వున్న సీతాలు గురించి చెడ్డగా మాట్లాడ్డానికి వాళ్ళకి ఎన్ని గుండెలుంటాను ?"

"ఒరేయ్, దిక్కులేని ఆడదాన్ని గురించి మాట్లాడ్డానికి గుండెలున్న మగాళ్ళే అక్కర్లేదురా. నోరున్న ఆడాళ్ళు చాలు వయసులో ఉన్న ఆడా, మగా ఒక ఇంట్లో ఉంటే, చూసే వాళ్ళు కుక్కల్లా మొరక్క — పూలదండేసి పొగుడుతారా ? ఇది వయసులో ఉన్న ఆడది ఊళ్ళో కుక్కలు నిన్ను చూస్తే అరుస్తాయి దీన్ని చూస్తే కరుస్తాయి "

"అయితే, ఇప్పుడు నన్నేం చెయ్యమంటావ్ ?"

"దాన్ని పెళ్ళి చేస్కో."


"ఏంటీ ? పెళ్ళా !"

"అవున్రా దీనికెవ్వరూ దిక్కులేరని జాలిపడి, ఆదరించావు బాగుంది కాని, దీనికిప్పుడు కావల్సింది నీ జాలి కాదురా: నువ్వు కట్టే తాళి !"


గంగులు సీతాలు వంక క్రీగంట చూశాడు ఆ తర్వాత ఆలోచనలో మునిగిపోయాడు

కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నెలకొల్పే సరిగమ ప్రొడక్షన్స్ "ఘరానా గంగులు" చిత్రానికి ఎ పోతరాజు నిర్మాత

పైన : 'కొండవీటి సింహం'లో ఒక పన్ని వేశం



పూర్ణోదయా
మూవీక్రియేషన్స్
సీతాకోక
చిలక
కలర్
భారతీరాజా
ఏడిదనాగేశ్వరరావు
సీతాకోక చిలక
వెండి తెర నవల
వెల : 4/
ప్రతులకు
విజయ — 80, ధనలక్ష్మి కాలనీ
మద్రాసు-600 026
లక్ష్మీఫిలింస్
LAKSHMI PUBS



'ఏది ధర్మం ఏది న్యాయం'లో ఒక దృశ్యం

కోదండరామిరెడ్డి దర్శకత్వంలో శ్రీ లలితా ఎంటర్‌ప్రైజెస్ వారి చిత్రం

"సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు షూటింగ్. దాంతో పిక్చర్ పూర్తవుతుంది," అన్నారు నిర్మాత జి జగదీశ్ చంద్రప్రసాద్ ఈయన కొత్త చిత్రంలో చంద్రమోహన్, ప్రభ నాయకా నాయికలు గొల్లపూడి రచన, సత్యం సంగీతం.

కె. హేమాంబరధరరావు దర్శకత్వంలో విధి కోసం

"సస్పెన్స్ థ్రిల్లర్ కొత్త ఆర్టిస్టులతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పూర్తిగా ఔట్‌డోర్‌లో ఆగస్టులో షూటింగ్ జరుపుతాం డబ్బు కోసం మనిషిపడే పాట్లను కథాంశంగా తీసుకున్నాం," అన్నారు దర్శక నిర్మాత కె. హేమాంబరధరరావు బేరి ప్రభాకరరెడ్డి కధ, నిర్వహణలో కొత్త సత్యనారాయణ సమర్పించే పై చిత్రం శ్రీ నవీన్ పిక్చర్స్ పతాకంలో తయారవుతుంది

డైరెక్టర్ కె.వి. నందనరావు చిత్రం

"ఆగస్టులో షూటింగ్ మొదలవుతుంది," అన్నారు నందనరావు ఈయన "జయసుధ" అనంతరం దాసరి కధ, స్క్రీన్‌ప్లే, మాటలతో దర్శకత్వం వహించే చిత్రాన్ని రోహిణి క్రియేషన్స్ అధినేత జి యుగంధర్ నిర్మిస్తారు ఆగస్టు నుంచి షూటింగ్ ఉంటుంది

తల్లీ కొడుకుల అనుబంధం

కె ఎస్ ఆర్. దాస్ దర్శకత్వంలో పింజల నాగేశ్వరరావు సమర్పించే శ్రీ ఉమయాంబికై కంబైన్స్ చిత్రానికి పై పేరు పెట్టినట్లు నిర్మాత ఆర్ ఎం సుబ్రహ్మణ్యం తెలిపారు కృష్ణంరాజు, జయప్రద, కె ఆర్ విజయ, సత్యనారాయణ, జగ్గయ్య, ప్రసాద్‌బాబు, లక్ష్మీకాంత్, మమత, రాజ్యలక్ష్మి, జ్యోతిలక్ష్మి, జయమాలిని పాల్గొంటున్నారు చెర్వు ఆంజనేయశాస్త్రి కధకు ఆదుర్తి నరసింహమూర్తి స్క్రీన్‌ప్లే, జంధ్యాల మాటలు రాశారు సత్యం సంగీతం, ఎస్ ఎస్ లాల్ ఛాయ, బి చలం శిల్పం, శీను నృత్యాలు, కృష్ణకిశోర్ ...నా దర్శకత్వం నిర్వహిస్తున్నారు

'రామం' అనే చింపాంజీ!

"'రామం' అనే చింపాంజీ మా చిత్రంలో ముఖ్య ఆకర్షణ అది పేపర్ చదువుతుంది డాన్స్ చేస్తుంది స్టంట్లు చేస్తుంది ఫోన్ చేస్తుంది స్కూటర్ నడుపుతుంది మందు కూడా కొడుతుంది ఇలాంటి గమ్మత్తులెన్నో చేస్తుంది," అన్నారు శ్రీదేవి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ "శ్రీదేవి" చిత్రాన్ని సమర్పించే కె జె బి ఎల్. రామారెడ్డి, ఎం. ఎస్‌సి (అగ్రి) సబిత, రాజ్‌కుమార్ నాయికా నాయకులు పి వి గోపాలకృష్ణ నిర్మాణ పర్యవేక్షణలో తయారైన ఈ చిత్రానికి శ్రీచందర్ రచన, శ్యామ్ సంగీతం, కె ఎస్ భాస్కరరావు ఛాయ, ఎస్ ఎస్ లాల్ తాంత్రిక ఛాయాగ్రహణం, కె గోవిందస్వామి కూర్పు, తెరవెనుక పాంగులు నిర్వహణ కోమలబాబు, బియె, పి వి గోపాలకృష్ణ నిర్మాణ పర్యవేక్షణలో వెలుకూరి సత్యనారాయణ, మేడపాటి సత్యనారాయణరెడ్డి, అనుమంచిపల్లి సత్యనారాయణ నిర్మాతలు జూలై నెలాఖరులో విడుదలవుతుంది





'చిలిపి మొగుడు'లో దీప

'శ్రీదేవి' చిత్రంలో సరిత

"వాక్చిత్రాల స్వర్ణోత్సవం"

మన దేశంలో ఫిలిమ్ సెన్సారింగ్ పుట్టుపూర్వోత్తరాలు

1912లో మన దేశంలో తొలి చిత్రం — పౌరాణికం నిర్మించబడ్డప్పుడు అసలు ఫిలిమ్ సెన్సారింగ్ లేదు ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరం మన దేశంలో సైనికదళం వారికోసమే ఆదిలో చలన చిత్రాలు ప్రదర్శింపబడుతూండేవి ఆ తర్వాత 1918 నుంచి పబ్లిక్ సినిమా హాళ్ళకు లైసెన్సులు ఇవ్వడం ప్రారంభించడంతో వాటిల్లో ప్రదర్శించే చిత్రాల నిమిత్తం సెన్సారింగ్ అమలులోకి వచ్చింది.

1920లో బొంబాయి, కలకత్తా, మద్రాసు, రంగూన్ [అప్పుడు బర్మా మన దేశంలో కలిసి ఉండేది] నగరాలలో ఫిలిమ్ సెన్సార్ బోర్డులు వెలిశాయి. అప్పటి సెన్సారింగ్ విధానం 'బ్రిటిష్ బోర్డ్ ఆఫ్ ఫిలిమ్ సెన్సార్' నిబంధనలను అనుసరించి ఉండేది ఆంగ్లేయులను చులకన గావించే దృశ్యాలేవీ చిత్రాలలో ఉండకూడదనే ప్రధాన లక్ష్యంతోనే ఆంగ్లేయుల పాలనా కాలంలో ఆ సెన్సారింగ్ రూల్సు మలచబడ్డాయి. కాని, ఆ సెన్సార్‌షిప్ సంతృప్తికరంగా లేదనే భావనతో 1924లో ఇన్‌స్పెక్టర్లు కాక సెన్సార్ బోర్డులోని సభ్యులే స్వయంగా చిత్రాలు చూసి సర్టిఫికేట్లు ఇవ్వాలని నిర్ణయించబడింది

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం చిత్ర నిర్మాణ సంఖ్య అంతకంతకు ఎక్కువవసాగింది పౌరాణికాల నుంచి సాంఘిక చిత్రాల వైపు దృష్టి మరలింది. హాలివుడ్ చిత్రాల ప్రభావం మన చిత్రాలపై పడింది.

1947 ఆగస్టు 15న మనకు స్వాతంత్ర్యం సిద్ధించాక 1918లోని సినిమాటోగ్రఫి చట్టంలో కొన్ని సవరణలు చేయబడ్డాయి. "U" (విశ్వ ప్రదర్శనకు అనువైనవి) "A" (18 ఏళ్ళు పైబడిన వారికి మాత్రమే దర్శనీయమైనవి) రెండు రకాల సర్టిఫికేట్లు అమలులోకి వచ్చాయి. 1952లో స్థిరపరచబడిన సెన్సార్‌షిప్ విధానానికి 1959లో మరి కొన్ని కొత్త నిబంధనలు ప్రవేశపెట్టబడ్డాయి. దేశకాలమాన పరిస్థితుల దృష్ట్యా 1976లో (అత్యవసర పరిస్థితి సమయంలో) సెన్సార్‌షిప్ మరింత కఠినతరం చేయబడిన విషయం అందరికీ తెలిసినదే.


సినిమా

శ్రీ శివకుమార సంభవం

"భక్త శిరియాళ మూఢభక్తిని పరమశివుడు ఎలా తీర్చిదిద్దాడో అతని అహంకారాన్ని ఎలా రూపుమాపాడో ఈ చిత్రంలో చక్కగా చిత్రీకరించబడ్డాయి. దుష్టశిక్షకుడు, శిష్టరక్షకుడు అయిన కుమారస్వామి లీలలు ఈ చిత్రంలో ప్రధానాంశం," అన్నారు నిర్మాత చామర్తి శకుంతల. ఈమె ఇదివరకు "కంచి కామాక్షి, శ్రీ లక్ష్మీనారాయణ వైభవం" వంటి భక్తిరస చిత్రాలను అందించిన జనని సినీ ప్రొడక్షన్స్ పతాకంలోనే ఈ చిత్రమూ తయారైంది కె ఆర్. విజయ, జెమినీగణేశ్, ముత్తురామన్, అశోకన్, మురళిరాజన్, జైగణేశ్, విజయన్, శ్రీదేవి రోహిణి ప్రధాన భూమికలు నిర్వహించారు శ్రీచందర్ రచన, కె వి మహదేవన్ — చంద్రశేఖర్‌ల సంగీతంతో ఆర్ త్యాగరాజన్ దర్శకుడు.

పద్మావతీ ఫిలిమ్స్ చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు

హీరో కృష్ణ బావమరిది ఉప్పలపాటి సూర్యనారాయణబాబు నిర్మించే చిత్రం అక్టోబర్‌లో సెట్స్‌కు వెళ్తుంది


విశ్వ విఖ్యాత నటసార్వభౌమ
డా॥ యన్.టి.రామారావు
నటించిన
దాసరి నారాయణ రావు
కోసరాజు
సమర్పించు
కవిరత్న మూవీస్
KAVI RATHNA MOVIES
విశ్వరూపం
ఈస్ట్మన్ కలర్
నిర్మాత: కె.భానుప్రసాద్ M.A.B.L.,
సంగీతం: చక్రవర్తి
శ్రీ తారకరామ, స్వర్ణయుగ
సాయికృష్ణ
THARAKAPRABHU ADS



'అమావాశ్య చంద్రుడు'లో ఒక సన్నివేశం

చిత్రసీమలో ఛలోక్తులు!

★ "అంతం కాదిది ఆరంభం" హిందీ రూపాంతరం "ఆవాజ్" చిత్రం షూటింగ్ ఎ వి ఎం స్టూడియోలో జరుగుతోంది పర్వీన్‌బాబి ఐస్ వాటర్ తాగుతూంటే, "ఈ మద్రాసులో కాచి వడబోసిన నీటినే తాగాలి లేకపోతే కళ్ళకు మద్రాస్'ఐ'వ్యాధి సోకుతుంది," అని నసీర్ ఇచ్చారొకరు దానికా నటి "భయంలేదులెండి ఇప్పుడు నాలాంటి బొంబాయి తారలకంతా మద్రాస్‌మీదే 'ఐ' (కన్ను) ఉంది," అంటూ చమత్కరించింది

★ వాహినీ స్టూడియోలో "అమర కావ్యం" అనే తమిళ చిత్రం షూటింగ్ హీరో శివాజీగణేశన్‌ను చూడ్డానికి పక్క ఫ్లోర్‌లోంచి జయమాలిని తల్లి వచ్చింది "వణక్కుం"లు అయిన తర్వాత "ఆ మధ్య తిరుపతిలో మీ నగలేవో పోయాయట — పేపర్లో చదివాను," అన్నారు శివాజీ

"నేను పత్రికల వారెవరికీ చెప్పలేదండి కాని, ఎలాగో ఆ న్యూస్ వచ్చేసింది," అని ఆమె నిట్టూర్చుతూ, "ఏమిటో — ఆ ఏడుకొండల వాడికే ఆ నగలను అర్పించుకున్నట్టు అనుకున్నాం మేమంతా," అంది

"అన్నట్టు — మీ అమ్మాయి ఏదీ ?"

"పక్క ఫ్లోర్‌లో ఒక తెలుగు చిత్రం షూటింగ్ ఆ డ్రెస్‌లో వచ్చి మిమ్మల్ని చూడ్డానికి అమ్మాయి సిగ్గుపడుతోంది"-

"ఏం? ఆమె దుస్తులప్పుడు మామూలుగా వేసుకునే డ్రెస్సేకదా అది ?" అంటూ నవ్వారు శివాజీ

★ "తాయారమ్మ — బంగారయ్య" ఆధారంగా విజయావారు హిందీలో తీస్తున్న "శ్రీమాన్ — శ్రీమతి" షూటింగ్ అసలు అమోల్ పాలేకర్‌ను చూస్తే హీరో అని ఎవరూ అనుకోరు అందులో ఆ రోజు షూటింగ్‌లో ఆయన ఒంటిమీద షర్ట్ లేదు "అబ్బా ! ఈ మద్రాసు ఎండలకు షర్ట్ లేకుండా ఇలా ఉంటే ఎంత హాయిగా ఉందో !" అన్నాడాయన

డైరెక్టర్ విజయారెడ్డి "అందుకే ఇవాళ మీకు షర్టులేని సీన్ తీస్తున్నాం," అన్నారు


"రక్షించారు నేను మద్రాసులో ఉన్నంత వరకు ఇలా షర్ట్ లేకుండానే షూట్ చేస్తే ఎంత బాగుంటుంది !"

"ఈ ఒక్కపూటే ఇలా రేపట్నుంచి తీసే సీన్‌లన్నిటిలో మీ ఒంటిమీద షర్ట్‌తోపాటు కోటు కూడా ఉంటుంది"

"హా భగవాన్ !" అంటూ అమోల్ పాలేకర్ నవ్వేశారు

★ రతిని వాళ్ళనాన్న 'రతన్' అని పిలుస్తారట చివరి ఆంగ్ల అక్షరం 'ఎ' తీసేసి 'రాట్' అని ముద్దుగా పిలుస్తుంటారు వాళ్ళ తల్లి ఆ మధ్య బొంబాయిలో ఒక పాత్రికేయుడు "మీ ప్రేమ, వివాహం వగైరాల గురించి ఏమైనా చెప్తారా ?" అని అడిగితే, రతికి చిర్రెత్తిపోయిందట "మీ సొంత విషయాల గురించి నేనడిగితే, మీకెలా ఉంటుంది ?" అని తిరుగు ప్రశ్న వేసిందట అప్పట్నుంచి ఆ పాత్రికేయుడు ఆమెకు 'మొరార్జీ దేశాయ్' అని బిరుదు ఇచ్చేశాడు నాలుగైదు హిందీ చిత్రాలు పూర్తిచేసి పేరు మోశాక ఒక చిత్రాన్ని డైరెక్ట్ చేయాలని ఉందట రతికి చాలా కాలం క్రితం మీనాకుమారితో కొంత వరకు తయారై, ఆమె మరణించడంతో మూలపడిన "త్రివేణి" అనే చిత్రాన్ని ఇప్పుడు రతితో మళ్ళీ తీస్తున్నారట.

ఛలోక్తులు విసరడంలో తనకు తానే సాటి అనిపించుకున్న సుప్రసిద్ధ హిందీ రచయిత ఇందర్‌రాజ్ ఆనంద్‌తో ఒకసారి రతి తండ్రి అగ్నిహోత్రి "మాకు బోలెడు ఆస్తిపాస్తులున్నాయి రాయల్ ఫామిలీ లాంటిది మాది మా అమ్మాయి సినిమాలలో సరదాగా నటిస్తుందేగాని, డబ్బు కోసం మాత్రం కాదు," అన్నాడట అందుకు ఆ రచయిత "ఒక పంజాబీ వనిత — ఉదయం తొమ్మిది నుంచి నిప్పులు చెరిగే ఎండలో — తనకు తెలియని భాషా చిత్రాల్లో రోజుకు పది పన్నెండు గంటలపాటు శ్రమించడాన్ని సరదా అంటారా ?" అని తిరుగుప్రశ్న వేశాడట మందహాసంతో



'స్వయంవరం'లో రూపాచక్రవర్తి

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగా వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకి ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతవేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

– సం॥



దేవుడు చూస్తూనే వున్నాడు...

(29వ పేజీ తరువాయి)

అని పిడికిలి బిగించాడు కాబోలు — ధర్మరాజా రెండు రోజులపాటు గుండెపోటుతో మంచం ఎక్కాడు.

* * *

ఆలయం తన చేయి దాటిపోయి ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంటు హస్తగతమైపోతుందని ధర్మరాజా భయపడ్డాడు. కాని ఆ పని అంత త్వరగా జరగలేదు. జిల్లాలో తనకున్న పలుకుబడిని వినియోగించి, ఎమ్. ఎల్. ఏ. లనూ ఎం. పీ. లనూ పట్టుకొని హైదరాబాద్ లెవల్లో ట్రైజేసి మరికొంత కాలం తన చేతిలోనే నడిచేటట్లు చూసుకున్నాడు.

ఇప్పుడు ధర్మరాజా వెంట సర్వకాల సర్వావస్థల్లోనూ నీడలా వెన్నంటి తిరుగుతున్నాడు శేఖర్.

అల్లుడయ్యాడు కాబట్టి మునుపటి కంటె చనువుగా అన్ని విషయాలూ చెప్పసాగాడు ధర్మరాజా.

ధర్మరాజా నిజస్వరూపం పూర్తిగా తెలియడానికి శేఖర్‌కు రెండు సంవత్సరాలు పట్టింది.

ఈ రెండేళ్లలోనూ శేఖర్ ఇద్దరు పిల్లలకు తండ్రి అయ్యాడు.

ధర్మరాజా నైజం బయటపడ్డాక ఆతడంటే అసహ్యం వేసింది శేఖర్‌కు. దాంతో అన్యాయాల అక్రమాల విషయంలో ధర్మరాజాకు అడ్డు చెప్పడం ప్రారంభించాడు శేఖర్.

వున్నట్లుండి అల్లుడిలా అతి మంచివాడుగా మారిపోయేసరికి ధర్మరాజా పని కుడితిలో పడ్డ ఎలుకలా అయింది.

కోరి కొరివితో తల గోక్కున్నట్లయింది పరిస్థితి.

ఏం చెయ్యడానికీ పాలుబోవడం లేదు.

చూస్తే అల్లుడాయె మరి. కూతురి మొగుడు. ఇద్దరు పిల్లల తండ్రి. కూతురి కాపురం కోసం తన నైజాన్ని మార్చుకోవాలా? లేక ఎదురు తిరుగుతున్న అల్లుడిపని పట్టాలా?

ఈలోగా వైకుంఠ ఏకాదశి వుత్సవాలు వచ్చాయి.

ఏర్పాట్లన్నీ చాలా పెద్దఎత్తున నిర్వహించారు.

ఈ మూడు రోజుల తిరణాలలోనూ అధమ పక్షం చూసుకున్నా హుండీలో రెండు లకారాలకు తక్కువ లేకుండా రాలాయి.

ఆ డబ్బుతో శ్రీనివాసనగర్ హౌసింగ్ కాలనీ కట్టాలంటాడు రాజశేఖర్.

అది బ్యాంక్‌లో వేసుకోకుండా నీ గొడవేమిటి అంటాడు ధర్మరాజా.

"దేవుడి సొమ్ము సొంతం చేసుకోడానికి సిగ్గు లేదూ! ఆ సొమ్ము అనుభవించడం పాపం కాదూ" శేఖర్ ప్రశ్నించాడు.

"గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించిందన్నట్లు నాకే నీతులు చెబుతున్నావా! చేతులు కలుపుతావో, చేతులు కాల్చుకుంటావో తేల్చుకో" ధర్మరాజా గద్దించాడు.

మాటమీద మాట పెరిగింది.

'నీ కూతుర్ని ఏలుకోను' పొమ్మన్నాడు శేఖర్.

"పోరా! అడుక్కున్నవాళ్లని చేరదీసి, అందలం ఎక్కిస్తే ఇలాగే నీల్గుతారు. నువ్ కాకపోతే మరొకడు. మారు మనువు చేస్తాను నా కూతురుకి" ధర్మరాజా ఆవేశంగా అన్నాడు.

"నేను పిడాకులు యివ్వందే ఆ పెళ్లి ఎలా జరుగుతుందో నేనూ చూస్తాను" శేఖర్ కూడా రెచ్చిపోయాడు. విసురుగా బయటకు వెళ్లిపోయాడు.

ధర్మరాజాలోని మనిషి చచ్చిపోయాడు. మృగం ఆవేశించింది. అల్లుడ్ని కూడా హతమార్చాలా! అనే తలంపు కొచ్చేశాడంటే ధర్మరాజా నేమనుకోవాలి?

* * *

ఉత్సవాలు ముగిశాయి.

ధర్మరాజా ఊహించిన దానికంటె రెండున్నర రెట్లు హుండీలో కానుకల రూపంలో పడ్డాయి.

ఉత్సవాలకు ముందురోజు విసురుగా వెళ్లిపోయిన రాజశేఖర్ ఐదు రోజులు కావస్తున్నా ఇంకా తిరిగి రాలేదు.

జీవితాలు!

సినిమాలలో
తారల తీరులు ...
క్లాసులలో
కన్నెల చిన్నెలు ...
రూములలో
కేలండర్లు —
సినిమా ఆవేశమయం
కాలేజి రాగమయం
రూమంతా ప్రేమ మయం
మనసంతా రోగమయం ...
మరి చివరకు చదువు భయం
జీవితాలు రోతమయం!

— ఎన్ వి.ఆర్. సత్యనారాయణమూర్తి

ఆ రాత్రి...

నిజంగా ప్రకృతి ప్రళయతాండవం చేసిన రాత్రి...

బీభత్సం చిందులుత్రొక్కిన కాళరాత్రి...

తీరప్రాంతంలో విరుచుకుపడిన ఉప్పెన దెబ్బ తీసిన రాత్రి...

పెనుతుఫాను చావుకోరలు సాచిన రాత్రి...

మింటికీ మంటికీ ఏకధారగా వర్షం...

ఎడతెరిపి లేకుండా ఏనుగు తొండాలతో పొంపుతున్నట్లుగా...

అర్ధరాత్రి హఠాత్తుగా దొంగలా వచ్చేసింది వరద.

నాగావళికి వరదొచ్చింది.

నీటిమట్టం క్రమక్రమంగా పెరిగి, ఒడ్డుల్ని దాటి ... ఆ తర్వాత ... ఇక అంతా జలమయం ...

గుడిసెలు, పాకలు, కొట్టుకుపోయాయి. రేకుల షెడ్లు కూలిపోయాయి. క్రమక్రమంగా నీటి ఉధృతి ఎక్కువైపోయింది.

శ్రీనివాసనగర్ పూర్తిగా నీట్లో మునిగిపోయింది.

పక్కా బిల్డింగులు సైతం ప్రక్కకు ఒరిగిపోయాయి.

ఆలయ విమానపు శిఖరం, ధ్వజ స్తంభంపైనున్న బల్బు మాత్రమే నీటిపైకి కన్పిస్తున్నాయి.

అసలే ఆలయం పల్లప్రదేశంలో వుందేమో నీరు త్వరగా ఆక్రమించుకుంది.

ఆస్తినష్టం, జననష్టం లెక్కలు వేయడానికి వరదనీరు తియ్యాల్సిందే!

అంతవరకూ చేసేదేమీలేదు.

గత పాతికేళ్లలో ఇంత ఉధృతంగా నాగావళికి వరద రాలేదన్నారు విజ్ఞులు. పాతికేళ్ల క్రిందట వచ్చిన వరద యింత ప్రళయం సృష్టించలేదనీ, పాపం విపరీతంగా పెరిగిపోతుంటే దేవుడు మాత్రం ఎంతకాలం సహిస్తాడని వయో వృద్ధులన్నారు.

రాత్రీ పగలూ కుండపోతగా కురిసిన వర్షం మూడోరోజున కాస్త తెరపి యిచ్చింది. వరదనీరు పూర్తిగా తీసేసరికి పదిరోజులు పట్టింది.

దక్షిణాదినే అతి గొప్ప ఆలయంగా నిర్మితమైన తోటపల్లి కోవెల బీటలు వారింది.

కల్యాణమంటపాలు తుడిచిపెట్టుకుపోయాయి

దేవాలయం పాడుబడిపోయింది.

అన్నిటికంటే విశేషమేమిటంటే ఎలా వెలిశాడో దేవుడు అలాగే అంతర్ధానమైపోయాడు.

విగ్రహాలు ఎక్కడకు కొట్టుకొనిపోయాయో ఎవరికీ తెలియలేదు.

రాత్రికి రాత్రే వరద విరుచుకు పడడంతో ఎవరూ బ్రతికి బయటకు రాలేకపోయారు - ధర్మరాజా కుటుంబంతో సహా!

గత వైభవాలకు చిహ్నంగా శిథిలమైపోయి, వెలవెలా బోయిన కోవెల మాత్రం మిగిలిపోయింది.

అదే — న్యాయాన్యాయాలకు ప్రత్యక్షసాక్షిగా... వరద తీసిన నాగావళి జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకుంటూ మౌనంగా పారుతోంది.

"పరిత్రాణాయ సాధూనాం।
వినాశాయ చ దుష్కృతాం॥
ధర్మసంస్థాప నార్థాయ।
సంభవామి యుగే యుగే॥"

అన్నట్లు మళ్లీ ఎప్పుడో... ఎక్కడో... దేవుడు వెలుస్తూనేవుంటాడు. ఆ దేవుడు అంతా చూస్తూనే వుంటాడు.

(అయిపోయింది)

అంకితం

నాకు భాష నేర్పి, భావిని తీర్చిదిద్ది, తన ఆశలూ — ఆశయాలూ తీరకుండానే దివి కేగిన అమ్మ పద్మావతికి ప్రేమతో, భక్తితో ఇది అంకితం.

— రచయిత


75,000 రూ. బహుమతులు గెలుచుకోండి

మాల్టోవా "Zest for Life" ఉత్సాహభరితమైన పోటీలో పాల్గొనండి!

మొత్తం 1001 బహుమతులు

మొదటి బహుమానం

రు. 25,000 నగదు లేదా 2 వ్యక్తులకు కాశ్మీర్ వినోదయాత్ర, దాంతోటే రు. 10,000



2 రెండవ బహుమతులు




లేనార్డ్ రిఫ్రిజిరేటర్ లేదా రు. 5,000 నగదు

15 మూడవ బహుమతులు



హెచ్ఎమ్‌వి స్టీరియో పాపులర్-2 లేదా రు. 1,000 నగదు.

50 నాలుగవ బహుమతులు



హాకిన్స్ ప్రెషర్ కుక్కర్ లేదా రు. 200 నగదు.

మాల్టోవా
ఆరోగ్యం, బలం మరియు శక్తి కోసం.

ఇప్పుడే మొదలెట్టండి!
మొటమొదట వచ్చే యోగ్యత గల 10 000 ఎంట్రీలకు బోనస్ కానుక: మాల్టోవా పైన రు. 1 డిస్కౌంట్ కూపన్. +రంగుల్తో మురిపించే స్టికర్.



933 కన్సొలేషన్ బహుమతులు

మాల్టోవా జార్ ఉచితంగా

షరతులు, నిబంధనలు :

• ఈ పోటీలో భారతదేశంలో నివసించే వారందరూ పాల్గొనవచ్చును. అయితే జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్ సంస్థలోనివారూ, వారి అనుబంధ సంస్థలలోనివారూ, మరియు అడ్వర్టయిజింగ్ & సేల్స్ ప్రమోషన్ కంపెనీ వారూ, వారందరి కుటుంబాలలోనివారూ పాల్గొనరాదు.

• పోటీలో పాల్గొనే వ్యక్తి ఎన్ని ఎంట్రీలనైనా పంపవచ్చును, అయితే, ప్రతి ఎంట్రీతోబాటూ మాల్టోవా 500 గ్రా. జార్ యొక్క లేబుల్ మరియు దాని లోపల భాగంలో గల వేక్స్/ఫాయిల్ సీల్ లేదా 500 గ్రా. మాల్టోవా రీఫిల్ ప్యాక్ యొక్క పైభాగంలో గల రెండు పూర్తి 'ఫ్లేప్స్'ని, (అంటే ఒకటి జార్‌లోకి రీఫిల్‌లోని మాల్టోవా పోస్తున్నట్లున్న చిత్రందీ, రెండవది దాంతోటే అతికించి ఉన్నదీ) తప్పక పంపాలి.

• ఎంట్రీలన్నీ పూర్తిగా ఇంగ్లీషులో నింపబడాలి, లేదా హిందీ, తమిళం, తెలుగు, కన్నడం, మలయాళం లేదా బెంగాలీలో నింపబడాలి. ఎంట్రీలలో, పోటీదారుకి పూర్తి పేరు, ఎడ్రసు, స్పష్టమైన దస్తూరీలో రాయబడాలి. అసంపూర్తివీ, అస్పష్టమైన ఎంట్రీలు పోటీలో నిరాకరింపబడచ్చు

• ఎంట్రీలు చేరవలసిన ఆఖరు తేదీ, 7 ఆగష్టు 1981. ఈ దారిలో ఆలస్యం అయిన, పాడైపోయిన, లేదా పోయిన ఎంట్రీలకు ఈ కంపెనీ బాధ్యత వహించలేదు.

• ఎంట్రీలను మామూలు పోస్టులోనే పంపించాలి, వ్యక్తిగతంగాగాని, రిజిష్టర్డ్ పోస్టులోగాని పంపకూడదు.

• ఈ ఎంట్రీలు స్వతంత్రమైన జడ్జీల సంఘం ద్వారా నిర్ణయించబడతాయి. ఒకటికన్న ఎక్కువ సరియైన ఎంట్రీలు వచ్చే సందర్భంలో, పూర్తి చేయబడిన వాక్యం యొక్క ఉపజ్ఞపైన విజేతలు నిర్ణయింపబడతారు. జడ్జీలు తీసుకున్న నిర్ణయాలే, అన్ని పరిస్థితుల్లోనూ బద్ధమైనవై, తుదినిర్ణయాలై ఉంటాయి. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు.

• బహుమతులన్నీ వర్తించే చోట్లల్లా భారతదేశపు పన్నుల చట్టం/యితర చట్టాలూ, వీటికి బద్ధమై ఉంటాయి.

• అన్ని ఎంట్రీలూ జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్ వారికి చెందుతాయి.

• విజేతలందరికీ పోస్టులో సమాచారం అందించబడుతుంది. 1వ, 2వ, 3వ, బహుమతి విజేతల పేర్లూ, అడ్రసులూ పత్రికల్లో ప్రకటించబడుతాయి.

ఎంట్రీ ఫారమ్

చూడండి, యిది ఎంతో తేలిక!

1. ఇక్కడ చూపించిన మూడు చిత్రాలూ పిక్నిక్‌లోవున్న పిల్లలవి. వీటిలో ఒక చిత్రంలో గల భావాన్ని యీ వాక్యం బాగా చెబుతోంది.

"పిల్లల్లో ఆరోగ్యం ఉరికే ఉత్సాహం పొంగులు వారుతూంటే సరి వాళ్ళు చేసే అల్లరి కూడా ముచ్చటగానే ఉంటుంది మరి".

మీరు చేయవలసిందల్లా, యీ భావాన్ని మీ ఉద్దేశ్యంలో వీటిలో ఏ చిత్రం ఖచ్చితంగా వ్యక్తపరుస్తుందో దాన్ని (✓) గుర్తించడమే.



1 ☐



2 ☐



3 ☐

2 ఆ తర్వాత, యీ వాక్యాన్ని పూర్తి చెయ్యండి (15 అదనపు మాటలకు మించకుండా):

మాల్టోవా తాగే పిల్లల జీవితంలో ఎంతగానో చురుకూ. ఉత్సాహం పొంగులు వారుతుంది, ఎందుకంటే

____

____

____

మీ ఎంట్రీలను వీరికి పంపండి : **Maltova "Zest for Life" Contest. P.O. Box No. 23, New Delhi 110 001.**

3. మీ పేరు, ఎడ్రసు (పెద్ద అక్షరాలతో) ______________________________

ఊరు ______________________________

రాష్ట్రం ______________________________

అదనపు ఎంట్రీ ఫారములు పేరెన్నికగన్న అన్ని దుకాణాల్లోనూ దొరుకుతాయి.

త్వరపడండి!
పోటీ ముగింపు తేది, 7 ఆగష్టు 1981.

JiL జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

ASP/JIL/C-28-81 Tel.

ప్రశ్నావళి * ప్రశ్నావళి * ప్రశ్నావళి * ప్రశ్నావళి * ప్రశ్నావళి

పి. హెచ్. ఎస్ – నిడదవోలు

ఈ రోజుల్లో మంచివాళ్ళు ఎవరు ? చెడ్డవాళ్ళెవరో తెలియడంలేదు. దొంగతనాలెక్కువ. రేట్లు ఎక్కువ. రోగాలు ఎక్కువ. ఖర్చులు ఎక్కువ. జీతాలు తక్కువ. ఇన్ని సమస్యలతో జీవించటం ఎలా అక్కయ్యా ?

★ అదే జీవితం చిట్టిచెల్లెలా ? భయంకర పోరాటంలో – పసిపాప ఉదయిస్తుంది. ఎండి బీటలువారిన నేలలోంచి చిరునవ్వు నవ్వుతుంది గడ్డిపువ్వు. కష్టాలుంటాయి. వాటిని భరించకల్గే శక్తినిస్తూ నడిపించే పిచ్చి సంఘటనలూ వుంటాయి.

బి. జి. ఆర్. బెంగుళూరు

నేను రామకోటి రాస్తున్నాను. 'శ్రీరామ' రాస్తున్నాను. అలా రాయవచ్చా లేక వేరే విధంగా రాయాలా ?

★ అలా రాయవచ్చును. మనసు ఆరాటం జీవిత పోరాటంలో కాస్త సేద తీర్చుకల్గేదీ – లాంటి సత్ సాంప్రదాయాలే. మనసులో అందర్నీ తిట్టుకుంటూ, చేయి రాస్తే చాలదు. మనసా వాచా – ఒక్కటి రాసినా చాలు రోజుకి... నేనూ రాస్తాను.

కె. ఇ ఎస్ – కుప్పం

నేను జీవితంలో ఒక కార్యం సాధించాలనుకున్నాను. అది జరుగదని నా స్నేహితుడు. జరుగుతుందని నేను...

★ అలా వాదించుకొంటూ కూర్చోండి – జరిగిపోయే కాలాన్నినుటుకు పట్టితెచ్చి ఎవరూ యివ్వలేరు మీకు !

ఆర్. ఎస్. ఆర్. - గుంటూరు

నాకు పెళ్లయిందని తెలిసీ నన్ను ప్రేమిస్తోందో చదువుకున్న అమ్మాయి. ప్రేమిస్తూనే అకస్మాత్తుగా మాట్లాడ్డం మానేసింది. ఆడదాన్ని ఎవరూ నమ్మకూడదని నా ఆశయం.

★ ఏం, మిమ్మల్ని ఆమె నమ్మించి ద్రోహం చేసిందా ? చూడండి మీ మొగవాళ్లది కాస్త కలలు కనే తత్వం ! సరదాగా మాట్లాడితే ప్రేమించినట్టేనా ? !

ఎస్ యు ఆర్. – తాడేపల్లిగూడెం

విధవ బొట్టు పెట్టుకుంటే తప్పా ?

ఎవరన్నారు ?! విధవ పెట్టుకున్నా, పునిస్త్రీ పెట్టుకోకపోయినా కూడా కొంపలంటుకోవు !

పి ఎస్. ఆర్. – హైదరాబాదు

ఆలుమగలమధ్య అంతరాలు వుండకూడదుగాని అమ్మలక్కలు ఒకరిపై ఒకరు చాడీలు చెప్పకోడాన్ని మాత్రం మీరు విమర్శించడం నేను చూడలేదు. వినలేదు.

★ అయినా మొగుడూ పెళ్లాల మధ్య అంతరాలకీ – అమ్మలక్కల చాడీలకీ – పోలికేమిటో నా కర్థం కావడంలేదు. అంతరాలంటే ఒకరు మజానీ మరొకరు బానిసా అని అనుకోవాలా ? అది సహజం అవుతుందా. ఇక, చాడీలు – అమ్మలక్కలే కాదు – ఏ ఆఫీసులోనైనా చూడండి – వినండి – అయినా సరదా కబుర్లు గాసిప్ – ఆడాళ్లకి టానిక్‌లా పని చేస్తుంది ! తప్పేముంది ! ఎవరికీ ఇబ్బంది కల్గించని ''కబుర్లాట''లో దోషం లేదు.

ర స సి ద్ధి

కాచనాళికలో పాదరసాన్ని ఖైదుచేసి
కలకాలం బంధించలేవు –
కాస్త సెగ తగిలితే చాలది, విస్తరించేసి
''కాన్‌స్టిట్యూషన్ని'' కాలదన్నేస్తుంది !

నుంత బహిర్తాపానికే అంతరంగమంతటూ
స్పందన పొందగల ఓ మానవ జ్వరమాపకం,
అమాంతం ఇప్పుడో అగ్నిపర్వతం
అంగుట్లో అమర్చబడి ఉంది !

అవధులు దాటిన అంతర్గత పరిపీడన, తక్షణం
కపాలమోక్షం థర్మామీటరుకు కలిగించక
తప్పదు —
పరుగులు తీయడం, పరవళ్ళు తొక్కడం

పాదరసం భౌతిక లక్షణం;
ఇరుకున ఒదిగి ఉండడానికి దాని
చురుకుదనం చచ్చినా ఒప్పదు !!

అందుకని, స్వామీ ! ఆయితీరుతుంది అవశ్యం
జడత్వానికి రసశుద్ధి,
జవత్వానికి రససిద్ధి,
జాతి అజన్మ జరత్వానికి కాయకల్పంద్ధి !!

పాదరసం ''చైతన్యా''నికి
పర్యాయపదం; –
కాదు దాన్ని కట్టిపెట్టడం
నీ తాత తరం ! ఏ ''తాతా'' తరం !!

"పద్మశ్రీ"

విజేంద్ర – ఆరోవి

మగవాడి జీవితాన్ని నందనవనం చేసినా అశోకవనం చేసినా ఒక్క ఆడదానికే సాధ్యం అంటున్నాడు మా మిత్రుడు ఒకడు. నీ తల్లి చెల్లి కూడా ఆడవాళ్లే కదా ? అంటున్నాం మేము.

★ ఏం వాళ్లనుంచి గ్రహించవచ్చు – కదా - స్త్రీ శక్తి గురించి !

సి. హెచ్ ఎస్. కె. – నాంపల్లి

ఈ అనంత సృష్టిలో తీయనిది, తీసివేయలేనిది ఏది ?

★ మనసులోని కోరిక.

ఎల్. యు. ఎస్. – భువనేశ్వర్

నీతినిజాయితీలు కలవానికి చివరికి మిగిలినదేమిటి ?

★ మంచి పేరు. (కాని అదీ మిగలదేమో యీ రోజుల్లోనని భయంగా వుంది – నీతినియమాలు చేతకానితనానికి చిహ్నాలుగా చూడబడుతున్నాయీనాడు.)

పి. ఆర్. ఎస్. – ఖమ్మం

సమాజంలో మానవునికి సోదర మానవులమీద ద్వేషం ఎప్పుడు పుడుతుంది ? దీనికి నిష్కృతి ఏమిటో ?

★ అసూయ ముదిరితే ద్వేషం. అసూయని కాస్త అణచుకునే ప్రయత్నాలు చేస్తే – సభ్య ప్రపంచంలో కాస్త మామూలుగా బ్రతకవచ్చు. ద్వేషాసూయలని కంట్రోలు తప్పనిస్తే – మన ప్రవర్తననే మార్చివేస్తాయి. ఇక ఎందుకొస్తుందన్న ప్రశ్నకి తావే లేదు – అది సహజగుణం కనుక !

ఎ. ఆర్ కె. – ఏలూరు

స్త్రీలో తల్లి అనురాగాన్ని, సోదరి ప్రేమని, కుమార్తె ఆప్యాయతని చవిచూశాను. కని స్త్రీగా పుట్టిన భార్యలో మాత్రం దగా, మోసం, అయిష్టతే చూశాను...


★ భార్యే కదా అని స్త్రీ కివ్వవలసిన గౌరవం యివ్వకపోడంవల్ల – వచ్చినదే మీ యిబ్బంది !

ఎ ఆర్. బి. – వాగల్లు

ఇరవై సంవత్సరాలు పెంచి పెద్దచేసిన తండ్రి ప్రేమ గొప్పదా? ఇరవై రోజులు ప్రేమించిన ప్రియుని ప్రేమ గొప్పదా ?

★ ఈ గోలంతా ప్రేమ కాదు. పుట్టినింటి గౌరవం మెట్టినింట ఇనుమడింపచేసే ఆడపిల్లా, మగవాడూ అనుభవించే అనుబంధం – గొప్పది.

— కె. రామలక్ష్మి



తెల్లచొక్కా, ఖాకీ పాంటూ ధరించి నడిచి వస్తూ నాకు ఎదురయాడు అతను. అతని మొహం గంభీరంగా వుంది. కోర మీసాలు. జుట్టు అక్కడక్కడా నెరుస్తూ వుంది. నిరాడంబరంగా వున్నాడు.

'ఎక్స్క్యూజ్మీ' అని అతన్ని ఆపి పలకరించాను.

అతను ఆగాడు.

'రావ్ అండ్ రావ్ కంపెనీ ఆఫీసు ఎక్కడో చెపుతారా ?' అని అడిగాను.

'ఎందుకండీ ?' అని మర్యాదగా నే అడిగాడు అతను. నాకు కోపం వచ్చింది.

'అది మీకు అనసరం' అన్నాను దురుసుగా.

షాక్ తిని, అతను తెల్లబోయాడు—కొన్ని క్షణాలలో తెప్పరిల్లాడు.

'నేను అక్కడికే వెడుతున్నాను. కావాలంటే రండి నా వెంట' అన్నాడు.

'నాకు వేరే పనుంది. నేను మీ కూడా రాలేను. తరువాత టాక్సీలో వస్తాను గాని ఆ ఆఫీసు ఎక్కడుందో చెప్పండి' అన్నాను, స్టయిల్గా.

'ఆ జంక్షన్లో కుడివయిపుకి తిరిగి చివరదాకా వెళ్ళాలి' అన్నాడు.

'అలాగా ! ఎంత దూరం వుంటుంది ?' అన్నాను.

'ఒక మయిలు దూరం వుండవచ్చు.'

'మరి నడిచి వెడుతున్నారేం?' అనవసరపు ప్రశ్న అని నాకు తెలుసు.

'నడవటం నాకు అలవాటు' అని నవ్వాడు అతను. నాకు తెలుసు. జేబులో డబ్బులులేని పెద్ద మనుషులు తమ లేమిని ఆ రకంగా కప్పిపుచ్చుకోవటానికి తంటాలు పడతారు. ఈయనా ఆ రకం మనిషే కావచ్చును. గలగల నవ్వాను. నాలో క్రూరతనం పూర్తిగా పోలేదు. అతను కంగారుపడ్డాడు.

'మీరు ఏం పనిమీద అక్కడికి వెడుతున్నారో నేను తెల్సుకోవచ్చునా ?' అన్నాను.

'నేను అక్కడ పని చేస్తున్నాను,' అన్నాడు.

'గుమాస్తాగానా ?' అప్రయత్నంగానే వచ్చింది ఆ ప్రశ్న. ఆ ప్రశ్నలో తొందరపాటుతనంవుంది. అంత పెద్ద కంపెనీలో పని చేస్తూ నడిచి వెళ్ళటం అలవాటు పడిన ఆ మనిషి అంతకంటే పెద్దవుద్యోగం చేస్తూ వుంటాడని నేననుకోలేకపోయాను.

'కాదండీ' అన్నాడు.

'ఎటెండరుగానా ?' అతన్ని ఓవర్ ఎస్టిమేట్ చేసానేమోనన్న అనుమానం వచ్చింది నాకు. నేను పెళుసుగా అన్నమాట వాస్తవం.

అతను తెల్లపోయాడు.

నాకు నవ్వు వచ్చింది. నవ్వాను. క్రూరతనం !

'నాకు టయిమవుతూదండి. నేను వస్తాను' అని సాగిపోబోయాడు.

'ఒక్క నిముషం ఆగండి' అన్నాను.

అతను ఆగాడు.

'ఈ వూళ్ళో ఎటాచ్డ్ బార్ వున్న మంచి హోటల్ పేరు చెప్పగలరా ?'

'నాకు తెలీదండి' అన్నాడు, సిగ్గుపడి తల వంచుకుని అతను.

'పోనీ కాబరే ఆడించే హోటళ్ళు మీకు తెలుసా ?'

'అదీ తెలీదండి.'

'ఏమీ తెలీకుండా ఈ వూళ్ళో ఎలాగి వుంటున్నారండి బాబూ !?' అన్నాను నిష్ఠురంగా. అతని మెతకదనం నాలో చిరాకు తెప్పించింది. మీదపడి నాలుగు గుద్దాలనిపించింది. అతను తెల్లపోయాడు.

'ఇక వెళ్ళివస్తారా?' పరిహాసంగా అన్నాను. రావ్ అండ్ రావ్ కంపెనీలో పనిచేస్తూవున్న ఇటువంటి మానవుడు నాకు తొలిసారిగా పరిచయం అవటం చాలా చికాకనిపించింది.

రావ్ అండ్ రావ్ కంపెనీ దేశంలోనే పేరుమోసిన సంస్థ. డిగ్రీ పూర్తి చేసి లైఫ్ని ఎంజాయ్ చేయటం మరిగిన (?) నా కాళ్ళకి సంకెళ్ళు బిగించటంకోసమని కోటీశ్వరుడయిన మా 'బాబు' పెద్ద రికమండేషన్ లెటరుతో ఆ కంపెనీలో అప్రెంటిస్ ఆఫీసరుగా చేరమని పంపించాడు నన్ను. పెద్దనాడు. ఆయన మాటెందుక్కాదనాలని, ఆ వూరు వచ్చి నాలుగు రోజులయినా ఆ నాల్రోజులూ బిజీగా గడిచిపోయాయి. చివరికి బిజినెస్లో పడదామని ఆ రోజే శుభముహూర్తం చూసుకుని రోడ్డువెంట పడ్డాను. కారు ట్రబులిచ్చింది. వదిలేసాను. పదాతిబలం. ఆ మానవుడ్ని అలా వదిలేసి — ఊర్వశి ఎ. సి. రూంలో కాఫీ తాగి టాక్సీలో కంపెనీకి వెళ్ళాను. నేనాశించినట్టుగానే కంపెనీ మూడంతస్థుల పెద్ద భవనంలో వున్నది. ఎయిర్కండిషన్డ్ ! రిసెప్షన్ రూంలో ఫేషనబుల్ బాబ్డ్ హెయిర్డ్ గాల్సు నాకు స్వాగతం చెప్పారు. కళ్ళుతిరిగి పడబోయి తమాయించుకుని ఒక రిసెప్షనిస్ట్, దారి చూపగా చేర్మన్గారి గదిలోకి చొరబడ్డాను.

తలొంచుకుని కాగితాలు చూసుకుంటున్న ఆ శాల్తీకి నమస్కారపూర్వకంగా విష్ చేసి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాను — దర్జాగా.

కాసేపయాక ఆయన తలెత్తి 'ఎస్. ప్లీజ్' అన్నాడు.

స్తన్నుయిపోయాను.

ఆ పెద్దమనిషి - ప్రొద్దుట బజారులో ఎదురయి, నావల్ల పరాభవింపబడిన శాస్త్రియే. కంగారు నణచుకుని మా నాన్న ఇచ్చిన లెటరుని ఆయనకి అందించాను.

అది చదువుకుని చిరునవ్వు నవ్వుతూ — తలెత్తి — అతను —

ఆ నవ్వుకి నా వంటిమీద తేళ్ళూ జెర్రులూ పాకినట్లయింది. నన్ను తీసుకెళ్ళి సల సల మరుగుతూన్న నీటిలో పడేసినట్లయింది. నా వళ్ళంతా చెమటలు పట్టింది. నాకు తెలుసు — అతని చూపులు నా శరీరాన్ని చీల్చి నా మనసులోకి చొచ్చుకుపోతున్నాయి. ఇంత పరాభవం నా జీవితంలో ఎరుగను. డామ్ లీ థింగ్!

— 'ఆర్డర్సు తీసుకుని వెంటనే డ్యూటీలో చేరుతారా ?' అన్నాడు.

'ఉహూఁ' అన్నాను విసురుగా.

'కష్టపడి పనిచేసిన మీవంటి యువకుల వలననే ఈ కంపెనీ ఇంత పైకి వచ్చింది. అందువలన మీవంటి యువకులకు ఈ కంపెనీ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది.' అన్నాడు, అతను ప్రొఫెషనల్ టోన్‌లో.

నాలో అసహనం పెల్లుబికింది. 'మీరు మనస్ఫూర్తిగా అలా అంటున్నారని నేననుకోను. మీరు ఎందుకు అలాగ మాట్లాడుతున్నారో నేను తెలుసుకోవచ్చా ? సూటిగా స్పష్టంగా చెప్పండి' అన్నాను పెళుసుగా, స్ట్రెయిటుగా.

'మీ ఫాదర్ ఈ కంపెనీలో ఒక పవర్‌ఫుల్ డైరెక్టరు కావటంవల్లన' అని సూటిగానే జవాబు వచ్చింది. ఆ జవాబు ననుసరించి వచ్చిన ఆ నవ్వు!

'నా గురించి మీరు దయతో వెలిబుచ్చిన అభిప్రాయం నిజంగానే మీ గుండెల్లోంచి వచ్చిందనుకోమంటారా ?'

'కాదు.'

'మరెందుకా ఆత్మవంచనా ?'

'కాదు. అది నా వుద్యోగ ధర్మం అని నేనంటాను.'

'నాలాంటివాడు ఈ కంపెనీలో చేరితే నిజంగా అది కంపెనీకి వుపయోగకరమని గుండెలమీద చెయ్యేసుకుని చెప్తున్నారా ?'

'లేదు. మీరు ఈ కంపెనీలో చేరిన తక్షణం నేను రిజయినిచ్చి వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నాను.'

'కారణం నేను తెలుసుకోవచ్చా ?'

'మీరు తెలుసుకోవచ్చేమోగాని నేను చెప్పటానికి సిద్ధంగా లేను.' - నవ్వు.

'కారణం ? !'

అతను నవ్వాడు.

నేను అవమానంతో చితికిపోయాను. నా మొహం ఎర్రగా అయింది.

టెన్షన్ తగ్గించుకొనటానికి త్రీఫైవ్స్ పాక్‌లోంచి ఒక సిగరెట్ తీసి వెలిగించుకోబోయాను.

'నో స్మోకింగ్ ప్లీజ్. అక్కడి బోర్డు మీరు చూడలేదనుకుంటాను.' మర్యాదగానే.

'సారీ'

'క్రమశిక్షణ ఈ కంపెనీకి ప్రాణం. మంచి ఆరోగ్యం గల వుద్యోగులు ఈ కంపెనీకి నరాలు. పొదుపు ఈ సంస్థ మొదటినుంచీ అనుసరిస్తూవున్న పద్ధతి' అన్నాడు. లెక్చరు!

'వెరీగుడ్. అంత మాత్రాన ఇంత పెద్ద బిల్డింగూ, ఈ ఏ. సీ. ఫెసిలిటీసూ, ఈ సోఫాలూ ఈ దర్జా ఇవన్నీ వుండాల్సింది గాదేమో అని నేననుకోవచ్చునా ?'

'అనుకోవటానికి అభ్యంతరం లేదు. కంపెనీ స్టేటస్‌నిబట్టి ఇవన్నీ వుండకతప్పవు కాని అంతర్గతంగా నిల్రదొక్కుకుని కంపెనీని పైకి తీసుకుపోతూవున్నవి పై సూత్రాలే! కంపెనీలాగే నేనుకూడా క్రిందనుంచి పైకి వచ్చినవాడ్నే. అందువలన నేల విడిచి సాము చేయడం నా కిష్టంలేదు —'

ఆయన ఆగాడు.

ఆయన కోసం ఎదురుచూస్తూ టేబులు మీద చాలా కాగితాలు ఎదురుచూస్తున్నాయి. అప్పటికే నా గురించి ఆయన చాలా సమయం వెచ్చించాడు.

'అయాం సారీ' అన్నాను తలవంచుకుని

'మరేం ఫర్వాలేదు. మీరు చేరిపొండి నేను డైరెక్టర్సుతో మాట్లాడి వెంటనే ఛార్జి రిలింక్విష్ చేస్తాను' అన్నాడు. అని నవ్వాడు, మెత్తగా.

అవమానంతో నా మొహం ఎర్రనయింది

'మీకు ఆ అవసరం లేదు. ఈ కంపెనీ బాగుని కోరే వాళ్ళలో నేనూ ఒకణ్ణి. అందులో నా స్వార్థమూవుంది. అందువలన—'

'మీరంటున్నది ఏమిటి ?' — అతని కళ్ళలో ఆశ్చర్యం!

'మీరు పెద్దవారు. థాంక్యూ వెరీమచ్ ఇంకా నన్నవమానించటానికి ప్రయత్నించకండి. నాకు అసలే టెంపరమెంట్ ఎక్కువ. ఇంతవరకు మన మధ్యన జరిగింది చాలు.'

నేను లేచాను.

'అయాం సారీ మిస్టర్. మిమ్మల్నవమానించాలని నా వుద్దేశ్యం కాదు.'


'మీరు కాదని నాకూ తెలుసు. నా ప్రవర్తనే నన్ను అవమానించిందనీ నాకు తెలుసును. నాలాంటివాళ్ళు ఇటువంటి చట్రాలలో ఇమడటం చాలా కష్టం అందుకే నేను వెనక్కి వెళ్ళిపోతున్నాను. ఒ. కే. ఆల్ దీ బెస్టు టూ యూ అండ్ దీ కంపెనీ.'

నేను లేచి వచ్చేసాను.

నా మనసు అప్పటికిగాని తేలిక పడింది గాదు! ★

భయంనుంచి 'చక్కెర'!

భయం పెక్కు వ్యాధులకు మూలకారణమని పశ్చిమ జర్మనీ శాస్త్రవేత్త డా॥ అకిమ్ రీండల్ తెలియజేస్తున్నారు. భయం చక్కెర వ్యాధిగా మారవచ్చు. భయంవలన రక్తపీడనం, గుండెజబ్బులు రావచ్చు. భయమనేది మానసికలోపమే. అయినా యిది శారీరక వ్యాధిగా మారటానికి చాలా అవకాశాలున్నట్లు ఆయన తెలియచేశారు. మరో శాస్త్రవేత్త వుల్ఫ వోల్కర్‌లిండ్నర్ భయాన్ని గురించి వివరిస్తూ, భయం నిత్య జీవితంలో అనేక సమస్యల్ని సృష్టిస్తుందని తెలియచేశారు. మరో శాస్త్రవేత్త ప్రొ. హీగల్ ఈవర్స్ ప్రముఖ మానసిక శాస్త్రవేత్త సిగ్మండ్ ఫ్రాయిడ్‌ని వుదహరిస్తూ, భయం మానసిక శక్తిని దూరం చేస్తుందని తెలియచేశారు. ఒక ఉద్దేశ్యాన్ని లేక అనుభవాన్ని అణచి వుంచడంవలన భయం ఏర్పడుతుంది. అయితే అదే సమయంలో భయంవలన వీటిని అణచి వుంచడానికి ప్రయత్నించడం జరుగుతుంది.



"మనసు విప్పి – నా భావాలన్నీ – నీ ముందుంచాను మరి నిన్ను తీసుకొనే నిర్ణయంమీదే ఆధారపడి వుంటుంది, స్వప్నా నా భావిజీవితం !!" అంటూ ఆమె వైపు చూశాడు, శ్రీకాంత్ – అర్థింపుగా.

స్వప్న హృదయం, పులకరించింది అతని మాటలకి.

పెద్ద కెరటం ఒకటి - విసురుగావచ్చి – పాలనురుగుతో– వారి పాదాలని తడిపివెళ్ళి పోయింది

వెనకకొంచెం వెనక్కి జరిగారు యిద్దరూ.

ఉప్పొంగ తరంగాల మీదుగా వీస్తున్న– చల్లగాలికి– అతని జుత్తు రేగిపోయి, వింత అందాన్నిస్తోంది. ఆ అందాన్ని, రెప్ప వేయకుండా, అలా ఎంతసేపయినా చూడాలని పిస్తోంది స్వప్నకు.

కానీ- వంచిన తల పైకెత్తలేకపోతోంది. ఆడపిల్లకుండే సహజమయిన సిగ్గు అడ్డు వస్తోంది అతని ప్రశ్నకు సమాధానం యివ్వకుండా, సెలయూపులు చూస్తూ – మౌనంగా వుండిపోయింది స్వప్న.

శ్రీకాంత్ మళ్ళీ చెప్పటం ప్రారంభించాడు.

"ఆమె పోయిన కొద్దిరోజులకే నాపై ఒత్తిడి తేవటం ప్రారంభించింది అమ్మ. కానీ–

అప్పటో మళ్ళీ పెళ్ళంటే – సుతారము యిష్టపడని నేను, చిరాకుగా అమ్మ మాటని త్రోసిపుచ్చేవాడిని.

ఫలితంగా కుటుంబంలో అందరిలోనూ తీరని అశాంతి, ఆవేదన చోటుచేసుకున్నాయి. అప్పటినుంచే ప్రారంభం అయ్యింది, అమ్మ ఆరోగ్యం క్షీణించటం" చెప్పటం ఆపి, స్వప్న ముఖంలోకి చూశాడు శ్రీకాంత్.

ఆసక్తిగా వింటోంది స్వప్న.

"ఆమె ఎడబాటు నన్ను పిచ్చివాడిని చేసింది. ఆమె స్థానంలో — మరొకరిని వూహించుకోలేని నేను అమ్మ మంచంపట్టినా సరే, మరో పెళ్ళికి అంగీకరించలేకపోయాను. అంతేకాదు! ఈ బాహ్య ప్రపంచాన్ని వదిలి— విరాగిలా ఆమె తలపుల్లో— జీవించటం ప్రారంభించాను. పిచ్చివాడిలా తయారయిన నన్ను చూసి, చలించిపోయేది అమ్మ ఏ తల్లి మాత్రం భరించగలదు ఆ షోబ? అందుకే నేమో... నాయీ బాధను చూడలేని అమ్మ అశాంతితోనే కన్ను మూసింది." కర్చీఫ్‌తో కన్నులు ఒత్తుకున్నాడు శ్రీకాంత్

ఓదార్పుగా చూస్తూ, అతని మాటలు వింటోంది స్వప్న.

"కన్నుమూస్తూ అమ్మ కోరిన ఒకే కోరిక! నేను మళ్ళీ పెళ్ళి చేసుకోవాలి! హాయిగా సాగాలి నా భావి జీవితం!! అదే ఆమె తపన. ఆ తపనతోనే కన్ను మూసింది అమ్మ. అప్పటినుంచీ నేను మరీ పిచ్చివాడిని అయ్యాను. నాకు కావలసినంత ఆస్తి వుంది. హోదాగల ఉద్యోగం వుంది. అన్ని హంగులు వున్న ఇల్లు వుంది. పనిమనుషులున్నారు. అన్నీ వున్నాయ్! అన్నీ వున్నాయ్!!... కానీ... కానీ... స్వప్నా! ఏది శాంతి? శాంతి ఏది నా మనసుకి??"

"అసలు నే నెందుకు జీవిస్తున్నానో నాకే తెలియని పరిస్థితిలో ఎంత కాలం యీ జీవన పోరాటం సాగించగలను? అసలు నే నెందుకు బ్రతకాలి? నా యీ జీవితం వ్యర్థం!... అనుకొని కృంగిపోతున్న సమయంలో... చిత్రంగా పరిచయం అయ్యావు నీవు! నీ పరిచయం నాలో ఎంతో మార్పు తెచ్చింది!! ఆశావాదాన్ని హత్తించే నీ చల్లని మాటలు, నాలోని మంటలని చల్లార్చాయి.

నీ స్నేహంలో ఏదో తీయని అనుభూతిని చవిచూశాను. మళ్ళీ నాలో ఏవో కొత్త ఆశలు చిగురించటం ప్రారంభించాయి అందుకే..." చెప్పటం ఆపాడు శ్రీకాంత్.

స్వప్న ఏమీ మాట్లాడకుండా అలా మౌనంగానే కూర్చుంది.

ఆమె మౌనం శ్రీకాంత్‌ని తత్తరపరిచింది.

"స్వప్నా! నేనేమీ తొందరపడలేదు కదా? నీ మనసు నొప్పిస్తే— క్షమించు స్వప్నా! క్షమించు!!" అంటూ ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకొని ప్రాధేయ పూర్వకంగా, అర్థించాడు శ్రీకాంత్.

అతని స్పర్శకే పరవశించింది స్వప్న.

"మీ అభిప్రాయం మీరు చెప్పారు. ఇందులో మీ తప్పుగాని, నేను బాధపడవలసిందిగాని— ఏముంది శ్రీకాంత్?" అంది స్వప్న ప్రశాంతంగా.

"అయితే నీ నిర్ణయం?" ఆశగా మళ్ళీ ప్రశ్నించాడు శ్రీకాంత్.

"నాకు కొంత వ్యవధి కావాలి!" తల పైకెత్తకుండానే సమాధానం యిచ్చింది స్వప్న

"ష్యూర్! బాగా ఆలోచించుకొనే నీ నిర్ణయం చెప్పు! ఇది జీవిత సమస్య!" శ్రీకాంత్ మాటలకి,

"సమస్య మాత్రం కాదులే!" చిన్నగా నవ్వుతూ అంది స్వప్న.

"అయితే అదృష్టవంతుణ్ణి!" హాయిగా వూపిరి పీల్చాడు శ్రీకాంత్.

"ఇహ వెడదాం! చాలా లేట్ అయ్యింది!!" అంటూ లేచింది స్వప్న తనూ లేచి, స్వప్నని అనుసరించాడు శ్రీకాంత్

ఇసుకతెన్నులు దాటి రోడ్డు మీదికి వచ్చారు.

"నేను స్కూటరుమీద డ్రాప్ చేస్తాను" అన్నాడు శ్రీకాంత్.

"వద్దు! నేను నడిచేవెడతాను. ప్లీజ్!" అభ్యర్థించింది స్వప్న.

ఆమెని బలవంత పెట్టడం యిష్టంలేని శ్రీకాంత్, ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

స్కూటరు స్టార్ట్ చేసి గుడ్‌నైట్ చెప్పాడు.

చిరునవ్వుతో చేయి వూపింది స్వప్న.

వేగంగా ముందుకుసాగిపోయినస్కూటరుని అలానే చూస్తూ నిలబడిపోయింది స్వప్న.

ఆమెలో ఏదో ఆలోచన! వేగంగాపోతున్న స్కూటరు... ఆ వెనుక సీటుపై తను... పొందికగా శ్రీకాంత్ నడుంచుట్టూ చేయివేసి... ఛీ! పాడు!! అప్పుడే యివేం ఊహలు? తన ఊహకి తనే సిగ్గుపడి, వడక ప్రారంభించింది స్వప్న.

* * *

స్వప్న బీచ్ రోడ్డుమీద అలా నడుస్తూనే వుంది. ఆమె హృదయం ఆనందంతో పరవళ్ళు తొక్కుతోంది, శ్రీకాంత్ ఊహలు ఏదో తెలియని అనుభూతిని కల్గిస్తున్నాయి ఆమెలో.

ఎంత మంచి మనసు శ్రీకాంత్‌ది!

ఎంత చల్లని మాట చెప్పాడు శ్రీకాంత్!!

"శ్రీకాంత్! మీకెలా తెల్పను నా కృతజ్ఞత — మిమ్మల్ని భర్తగా పొందటం నా అదృష్టం! పాలనురుగులాంటి స్వచ్ఛమయింది మీ మనసు. ప్రాణానికి ప్రాణం యిచ్చే స్నేహశీలత మీలో వుంది మీలాంటి సహృదయులు నా జీవిత భాగస్వామి కావటం నా పూర్వజన్మ సుకృతం!"

"అందుకేనేమో శ్రీకాంత్! ఇన్ని సంవత్సరాలు నాకు పెళ్ళి కాకుండా పోయింది!! అందుకేనేమో శ్రీకాంత్! అన్ని సంబంధాలు వచ్చినా, అన్నీ చెడిపోయాయి.!!

శ్రీకాంత్! మీ చల్లని హృదయంలో నా స్థానం తలచుకుంటేనే ఆనందం పట్టలేకుండా వున్నాను ఐ యామ్ సో లక్కీ శ్రీకాంత్! సో లక్కీ!!" మూగగా మనసులోనే శ్రీకాంత్‌కి కృతజ్ఞతలు తెల్పుకుంది స్వప్న.

ఇప్పుడు తన మనసెంత హాయిగా వుంది! క్షణక్షణం వేధించే ఒకే ఒక సమస్య— తన పెళ్ళి సమస్య ఇంక తీరిపోయింది. ఇప్పుడు తనకేచింతా లేదు. ఎవ్వరూ తననిక హేళన చేయలేరు.

ఎంత సంకుచిత సమాజం! జరగవలసిన సమయంలో పెళ్ళి జరగలేదనేగా అంతాతనని అంత యిదిగా సూటిపోటి మాటలతో చిత్రహింస పెదుతున్నారు?

ఆఖరికి చదువుకున్న స్నేహితురాళ్ళు మాత్రం ఏం చేశారు? ఎంత హేళనతనంటే??

ఆ కమల వుందే, ఒకప్పుడు తన డియరెస్ట్ ఫ్రండ్! ఎంతగా మారిపోయింది!

హోదాగల అందమైన మొగుడు, ఆస్తిపరులయిన అత్తగారు దొరికారనేగా? అంత పొగరు దానికి? తనతో మాట్లాడలేదుసరిగదా "నీ జీవితంలో పెళ్ళవుతుందా?" అని హేళన చేస్తుందా? "ఛీ! తోటి సోదరిని అపహాస్యం చేసే నీవూ ఓ ఆడదానివేనా?" అని అసహ్యించుకొని వచ్చేసింది తను. అంతకంటే ఏం చేయగలదా సమయంలో?

కమలకే కాదు— ప్రతి వారికి లోకువయి

పోయింది తను. దాని మొగుడు కాబట్టి అతన్ని చుట్టుకొని కూచుని పోతుంది స్కూటరుమీద అందులో విడిపిపడిపోవల సింది ఏముంది? నాకు కాబట్టి - దొరికాడు మొగుడు! అన్యాయంగా మెలికలు తిరిగిపోతే తిరిగిపోవచ్చు. కానీ...

నీకు మొగుడు లేడు! రాడు!! అనే భావంతో వెక్కిరింపు చూపులు చూడవలసిన అవసరం ఏం వుందా విమలకి? ఈ చూపులు మరో ఆడదాని హృదయాన్ని - రంపపుకోత కోస్తాయని తెలుసుకోని దాని చదువెందుకు? చదివింది మళ్ళీ బి. ఏస్సీ!

కమల - విమలేకాదు ప్రతి స్నేహితురాలు తననిలా బాధ పెట్టినవాళ్ళే!

సరోజ కూడా మారిపోయింది. దానికి ఐదరు పిల్లలు. రత్నాల్లా వుంటారు వాళ్ళు. ముద్దులు మూట కడతాయి వాళ్ళ మాటలు. వాళ్ళని చూసి పరవశించిపోయిన తను, "సరోజా' ఎంత అదృష్టవంతురాలివేనువ్వు! అన్నివిధాల ఆదరణగా చూసుకునే భర్త, ముద్దులు మూటగట్టే పాపలు! ఓహ్హో! హౌ లక్కీ యూ ఆర్! నిన్ను చూస్తుంటే నాకెంతో సంతోషంగా వుందే' ఎంతో సంతోషంగా వుంది!!" అన్న తన మాటలకి 'అసూయగా లేదా?" అని అడుగుతుందా? ఆ మాటకి నొచ్చుకొని అదేమిటే అలా అంటావ్? అంటే "ఏమిలేదే... ఎక్కువ కాలం పెళ్ళి వని ఆడపిల్లకి - పిల్ల పాపలతో కళకళలాడే పచ్చని సంసారం చూస్తే - ఏదో జెలసీలాంటిది..."

కూయని కాకుల్ని

"షటప్!" గట్టిగా అరిచింది తను ఉద్రేకంతో.

సహనం అప్పటికే చచ్చిపోయింది తనలో.

"ఎంతనీచంగా మాట్లాడేవే సరోజా! మీ అందరికీ నేనంటే ఎందుకే అంత చుల్కన? కేవలం పెళ్ళి కాలేదనేనా? నాకు తగవ్వై ఎనిమిది సంవత్సరాలుంటాయి. నేను ఉన్నతమయిన చదువులు చదివాను. నా చదువుకి తగ్గ భర్తని నేను కొనలేను.

నీ తండ్రిలా వేలకి వేలు దొంగ వ్యాపారాలలో సంపాదించలేదే మా నాన్న - వేలకి వేలు వెచ్చించి హోదాగల అల్లుళ్ళని కొనడానికి.

నేను ఒక్కదాన్నే అయితే ఎంతయినా వెచ్చించి నన్నో అయ్యకి కట్టపెట్టే వారేమో! కానీ నేనేకాదు, ఆయనకి నాతోపాటు మరో ఇద్దరు... నా స్వార్థం నేను చూసుకొంటే మరి వాళ్ళ గతి?

అందుకే పెళ్ళి కాకుండాపోయింది నాకు, అందుకేనే మీ అందరి మాటలు భరించవలసి వచ్చింది!!..." ఏడుస్తూ యింటికి వచ్చేసింది విసురుగా.

అలా ఎంతమంది! ఎన్నిసార్లు తనని ఏడిపించారు! ఎన్నిసార్లు తనలో తను కుళ్ళి కుళ్ళి ఏడ్చింది!

కాని...

ఇహ తనకాబాధలేదు.

కమల - విమల - సరోజ - వీళ్ళెవ్వరూ - మరెవ్వరూ, తనని ఏమీచేయలేరు!

తనూ ఓ మనిషిగా - తనూ ఓ ఇల్లాలిగా, తలెత్తుకొని యీ సమాజంలో తిరగగలదు!

తనకా ఆధారం కల్పించింది శ్రీకాంతే!

మరోసారి శ్రీకాంత్‌కి కృతజ్ఞతలు తెల్పుకుంది హృదయంలో. ఆ ఆలోచనతో ఇప్పుడు చేరిన స్వప్న హృదయం - తేలికైపోయిగావుంది. ప్రశాంతంగా నిద్రపోయింది ఆరాత్రి. అటువంటి నిద్ర ఆమెకి కొన్ని సంవత్సరాలుగా కరువయ్యింది. కానీ ...

ఆరాత్రి మాత్రం - సుఖంగా - నిద్రాదేవి ఒడిలో కరిగిపోయింది స్వప్న.

*　　*　　*

ఆ ఉదయం కూనిరాగంతీస్తూ డ్రస్సింగ్ టేబుల్ ముందు కూచుని టాయ్‌లెట్ అవుతోంది స్వప్న.

మరికొన్ని గంటలలో, శ్రీకాంత్‌కి తన నిర్ణయం చెప్పేయాలి! అబ్బ! ఎంత సంతోషిస్తాడో శ్రీకాంత్!!

శ్రీకాంత్ తలపుల్లోకి రావటంతోనే - ఆమెలో తీయని అనుభూతి కలిగింది. ఏవో మధురమయిన ఊహల్లో పరవశించిపోతోంది స్వప్న.

కానీ ... ఆమె వూహలకి బ్రేక్ వేస్తూ - కొన్ని మాటలు వినిపించాయి. ఒక్కక్షణం హృదయం ఆగినట్లయింది.

విసురుగా కిటికీదగ్గరకు వెళ్ళింది.


పెరట్లో వరలక్ష్మమ్మ పక్కింటి వర్ధనమ్మ తనగురించే చెప్పుకుంటున్నారు.

"ఆ! అసలు పెళ్ళవుతుందనుకున్నామా ఏమిటి వదినగారూ? ఏదో రెండవ సంబంధం కాబట్టిగాని లేకపోతే ఎవడు చేసుకుంటాడు యీ పిడపని? ఎద్దులా ఎదిగిపోయికూర్చుంది" వర్ధనమ్మ మాటలు.

"కాకపోయినా మనం ఎంత మన బ్రతుకెంత? అని చూసుకోవద్దటండీ! చదివేస్తున్నాంకదా అని చదివేయటమే? ఎమ్మెస్సీ చదివేసి కూర్చుంటే మరి యీవిడ గారి హోదాకి సరిపోయే మొగుడు వూరికే వస్తాడా?

అందుకే ఇలా పెళ్ళాం చచ్చిన బాబుల్ని పడుతోంది పాపం!" జాలివంతా ఒలకబోస్తోంది వరలక్ష్మమ్మ

ఇహ ఒక్కక్షణం వారి మాటలు వింటే తనేం అయిపోతుందో! విసురుగావచ్చి మంచం మీద వాలిపోయింది. కట్టలు తెంచుకువచ్చే దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది. వెక్కి వెక్కి



ఏడ్చేసింది. అలా ఎంతసేపు ఏడ్చిందో ఆమెకే తెలియదు. చివరికి ఒక దృఢ నిశ్చయానికి వచ్చింది స్వప్న–

కన్నీళ్ళతోనే లెటర్‌పాడ్ తెరిచి వ్రాయటం ప్రారంభించింది. బరువెక్కిన హృదయంలోని భావాలు, కాగితంమీద పెట్టాలంటే చేయి వణుకుతోంది. అయినా దృఢమయిన నిశ్చయంతో వ్రాయటం ప్రారంభించింది స్వప్న–

శ్రీకాంత్ !

మీ మనసులోని మాట చెప్పినప్పుడు, నేనెంత ఆనందించానో వ్రాయలేను. నా అదృష్టానికి పొంగిపోయాను. మురిసిపోయాను. చదువు–సంస్కారం–హోదా అన్నీ వున్నాయి మీలో! మిమ్మల్ని పొందటం ఒక వరంగా భావించాను. మీ ఆదరణలో నా జీవితాన్ని ఓ నందనవనంలా తీర్చి దిద్దుకోవాలని ఊహాలోకాల్లో తేలిపోయాను. కానీ... కానీ...

నేను పిరికిదాన్ని శ్రీకాంత్! పిరికిదాన్ని !! దేవుడంటే భయపడను నేను. కాని సమాజానికి భయపడతాను. అసలు ఈ సంఘానికి భయపడే శ్రీకాంత్, నేను నా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నాను. అదీ తెలుసు! కానీ... నాలోని ఆత్మాభిమానం నన్ను తల వంచేలా చేస్తోంది. ఈ సంఘానికి భయపడే నా చేతికందిన స్వర్గాన్ని జారవిడుచుకుంటున్నాను. ఇది నాకు కొత్త కాదు. ఎన్నిసార్లో యిలా జరిగింది! ఉత్తరం చదివి నన్ను అర్థం చేసుకుంటారని ఆశిస్తాను.

ఎమ్. ఎస్సీ చదువుతుండగానే పెళ్లి చూపుల తతంగాలు ప్రారంభం అయ్యాయి నాకు. నాపోరు పడలేక ఎమ్. ఎస్సీలో జాయిన్ చేశారు తప్ప, నాన్నకి అంత పెద్ద చదువు చదివించటం సుతరామూ ఇష్టం లేదు. ఎమ్. ఎస్సీ డిగ్రీ తీసుకుంటే పది వేలకి వచ్చే నా భర్త ఖరీదు ఇరవై వేలకి పెరిగిపోతుందేమోనని ఆయన భయం. ఆయనకే కాదు ఈ రోజుల్లో ఆడపిల్లనికన్న ఏ తండ్రికయినా, ఆ భయం వుండటం సహజమేనేమో!

అందుకే నేను ఆయన మాటకి ఎదురు చెప్పకుండా, వచ్చిన ప్రతి అబ్బాయి ముందూ తలవంచాను.

ఎమ్. ఎస్సీ పూర్తయింది. లెక్చరర్‌గా నాల్గు సంవత్సరాల అనుభవాన్ని సంపాదించాను.

కానీ ఇంతవరకూ, నా జీవితానికి గమ్యం

దొరకలేదు. అందుకు కారణం- నాలోని ఆత్మాభిమానం! నాలోని పిరికితనం !! అంతే శ్రీకాంత్! అంతే !!

నాకు వచ్చిన మొదటి సంబంధం చాలా మంచిది, వారు గొప్ప ధనవంతులు. అయినా ఏమాత్రం గర్వంలేని మంచి మనసు కలవారు. వచ్చిన అందరిలోనూ ఎంతో సంస్కారం కొట్టవచ్చినట్టు కన్పించింది.

పిచ్చి పిచ్చి ప్రశ్నలతో, అవహేళనతో, ఆడపిల్లల మనసుని క్షోభపెట్టే విధంగాకాక, ఎంతో హుందాగా ముగించారు పెళ్ళిచూపుల తతంగం.

ఓహ్ ఆయన ఏదో కంపెనీలో ఇంజనీర్‌గా వర్క్ చేస్తున్నట్టు చెప్పారు. అందగాడేమీ కాదు. కానీ అంతకు మించిన మంచి హృదయం గలవాడు. ఆయనతో మాట్లాడిన అయిదునిముషాలలో నే అర్థం చేసుకున్నాను, ఆయన నిర్మల మనస్తత్వాన్ని.

అందం శాశ్వతంకాదు. నా భర్త నల్లగా వుంటే వుండనీయ్! కానీ తెల్లని మల్లెపూవు లాంటి మంచిమనస్సున్న వ్యక్తి. అని సరి పెట్టుకున్నాను. అందుకేఅంగీకరించాను ఆనందంగా.

కానీ రెండురోజుల్లోనే సంఘం విసిరిన విసుర్లకు విలవిలలాడిపోయాను. "కాకి ముక్కుకి దొండపండులా మంచి జోడీయేలే!" అని ఒకరంటే "కాకిఅయినా, కోకిలయినా— తప్పదు కదా పిన్నిగారూ ! నేను అందాల బొమ్మని! చదివేశాను ఎమ్మెస్సీ అంటే సరిపోతుందేమిటి ? ఇమ్మన్నోవద్దంటండీ ? అదేలేని యీవిడగార్కి యింతకంటే అందాల మొగుడు దొరుకుతాడా ఏం ?" అంటూ సాగదీస్తుంది మరొకావిడ.

"అందగత్తెనని మురిసిపోయేది కదా ! యీవిడ విరగబాటుకి తగినశాస్తే జరిగింది!" ఇంకా ఏదో అక్కసు కక్కుతోంది మరొక ముత్తైదువ

ఇక వినలేకపోయాను.

నాలోని రక్తం కుత కుత లాడింది.

కసిగా పిడికిలి బిగించాను. నన్ను అవమానించిన యీ సంఘం సిగ్గుపడి తలవంచుకొనేలా చేస్తాను. నా అందాన్ని మెచ్చి నన్ను కోరివచ్చిన యువకుడు కట్నం లేకుండా నన్ను చేసుకొన్న రోజే పెళ్ళి చేసుకుంటాను!! అంటూ మనసులో శపథం చేశాను. మీకు ముందే చెప్పానుగా! నాకు ఆత్మాభిమానం ఎక్కువని!! ఆ అభిమానం వల్లే అన్ని విధాల

కూయని కాకుల్ని

మంచివయిన ఆ సంబంధాన్ని కాలదన్నుకున్నాను

"ఆయిన నాకు వద్దులే" అన్న మాటలకు అప్పట్లో అంతా నిర్ఘాంతపోయారు. కానీ. శ్రీకాంత్ !

సంఘానికి భయపడి అంత సహృదయుణ్ణి భర్తగా స్వీకరించలేకపోయిన నా తెలివితక్కువతనానికి ఇప్పటికీ నిర్ఘాంతపోతూనే వుంటాను నేను, ఆయన జ్ఞాపకం వచ్చినప్పుడల్లా !

కాల ప్రవాహంలో రెండు వసంతాలు కొట్టుకుపోతేనేగాని అర్థం కాలేదు నాకు అసలు విషయం –

'కట్నం' అనే పదార్థం కన్నె గులాబీకి ఎంత పరిమళాన్నిస్తుందో అప్పటికి అర్థం అయ్యింది. అది లేని బతుకు సువాసనలేని కాగితం పువ్వు అని; తుమ్మెదని కాదు కదా, కనీసం తూనీగని సయితం ఆకర్షించలేదని తెలుసుకొనేసరికి మరో సంవత్సరం పట్టింది. అందుకే కట్నం యివ్వటం విషయంలో నా శపథాన్ని సడలించుకున్నాను.

నానిర్ణయానికి మురిసిపోతూ హుషారుగా 'వేట' ప్రారంభించారు నాన్న. కానీ ఫలితం శూన్యం. ఎంత ఆశతో వెళ్ళేవారో — అంత నిరాశతో తిరిగి వచ్చేవారు.

అటువంటి నిస్సహాయ స్థితిలో నన్ను వివాహమాడటానికి ముందుకు వచ్చిన ఓ మంచి వ్యక్తి "పీటర్". పీటర్ నా ఎమ్మెస్సీ క్లాస్‌మేట్. నన్నెంతగానో అభిమానించేవాడు చదువుకొనే రోజుల్లో.

ఎమ్మెస్సీ పూర్తి చేసి లెక్చరర్ గా జీవితంలో స్థిరపడ్డాక, తన అభిప్రాయం తెల్పాడు పీటర్

పైసా కట్నం లేకుండా నన్ను అత్యంత అభిమానంతో వివాహమాడటానికి ముందుకు వచ్చిన వ్యక్తి పీటర్. నేనెంతో సంతోషించాను. కానీ ఆ సంతోషం క్షణికమే అయ్యింది.

"చూస్తూ చూస్తూ కులం తక్కువ వాడికిచ్చి ఎలా కట్టబెట్టమే తల్లీ?" అంటూ వాపోయింది అమ్మ.

"కులంలో ఏముందమ్మా ? పీటర్‌ది ఎంతో మంచి మనస్సు నన్ను పువ్వుల్లో పెట్టుకొని పూజిస్తాడు..." ఇంకా ఏదో చెప్పబోయాను. కానీ చెప్పనీయలేదు నాన్న.

"పీటర్ మంచి వ్యక్తే! కాదనను . కానీ సంఘానికి కావలసింది మాత్రం అది కాదు. సంఘ కట్టుబాట్లని అతిక్రమించలేం మనం! అతిక్రమించితే ఫలితాలు విపరీతంగా వుంటాయి! నీ పెళ్ళి జరగటమే ముఖ్యంకాదు. నీ వెనుక మరో ఇద్దరు చెల్లెళ్ళు వున్నారు. వాళ్ళ పెళ్ళిళ్ళు సక్రమంగా జరగాలిగా ..."

అర్థం అయ్యింది నాన్న భావం నిజమే! నా స్వార్థం నేను చూసుకుంటే ఎలా?పొంగుకొస్తున్న దుఃఖాన్ని అదుపులో పెట్టుకొని మూగగా రోదించాను నా దురదృష్టానికి!

శ్రీకాంత్ ! ఇక్కడ మీకు రెండు సంఘటనలు మాత్రమే రాశాను.కానీ నా జీవితంలో యింతవరకూ అలాంటి సంఘటనలే ఎదురయ్యాయి. సంఘానికి భయపడ్డ్, ఆత్మాభిమానానికి పోయి, ఎన్నిసార్లో నాకందిన అదృష్టాన్ని జారవిడుచుకున్నాను.

ఇప్పుడూ అంతే శ్రీకాంత్ ! మీరందించిన చేయి అందుకోలేకపోవడానికి కూడా కారణం నాలోని పిరికితనమే శ్రీకాంత్ ! పిరికితనమే !! కాదు—ఆత్మాభిమానం కూడా...

"గతిలేక రెండవపెళ్ళి వాడికి కట్టబెట్టుకుంటుందని సమాజం నన్ను అపహాస్యం చేస్తుంటే నేను భరించలేను శ్రీకాంత్ ! నేను భరించలేను !!"

నా ఆవేదన అర్థం చేసుకుంటారని ఆశిస్తాను. దయుంచి, నన్ను మరిచిపొండి.

మిమ్ము పొందలేని

స్వప్న

రష్యాకికూడా జపానేగతి !

మర మనుషుల తయారీలో జపాను ఎంతో ప్రసిద్ధిచెందింది. ఇటీవల రష్యా, మర మనుషులను వుపయోగించడం గురించి సాంకేతిక మెలకువను అందించవలసినదిగా జపానులోని జపాను ఇండస్ట్రియల్ రాబట్ కంపెనీ వారిని కోరింది. మర మనుషులను ఉపయోగించడంలో సెన్సర్లను, మైక్రో సెసర్లను ఉపయోగించాలని రష్యా భావిస్తోంది. కొంత కాలం క్రితం ఈ జపాను కంపెనీ రష్యా, స్వీడన్ దేశాలకు తన ఉత్పత్తులను ఎగుమతి చేసింది. జపాన్ పరిశ్రమలు గత సంవత్సరంలో 22 వేల మర మనుషులను తయారు చేశాయి

కూయని కాకుల్ని

ఉత్తరం వ్రాయటం పూర్తిచేసిన స్వప్న మళ్లీ ఒకసారి అంతా చదువుకొంది. ఇప్పటికే ఆమె కన్నులు నీళ్ళతో నిండిపోయాయి. ఉత్తరం మడిచి కవరులో పెట్టి టేబుల్ పై వుంచి, కన్నీళ్ళతోనే మంచం మీద వాలిపోయింది.

* * *

"నువ్వు చాలా తెలివితక్కువగా ప్రవర్తిస్తున్నావే స్వప్నా!" జయ అన్న మాటలే జ్ఞాపకం వస్తున్నాయి స్వప్నకు.

"సంఘం సంఘం, అంటూ కూచుంటే నీకీ జన్మలో పెళ్ళికాదే పిచ్చి మొద్దూ! నా మాట విను శ్రీకాంత్‌కి మాత్రం వ్యతిరేకంగా జవాబు చెప్పకు అటువంటి వ్యక్తి కోటి జన్మలెత్తినా దొరకడు" జయ గట్టిగా నొక్కి చెప్పింది పదే పదే.

తన శ్రేయస్సు కోరే ఫ్రెండ్స్ ఎవరయినా వున్నారంటే జయను ఒక్కదాన్నే చెప్పుకోవాలి. అందుకే తన పెళ్ళి సమస్యని సయితం జయ ముందుంచింది తను. ఎన్ని విధాల ఆలోచించినా, శ్రీకాంత్ అందించిన చేయి అందుకోవటమే మంచిది అంటుంది జయ. తనకి మాత్రం అందుకోవాలని లేదా హృదయంలో? కానీ సమాజపు సూటీపోటీ మాటలను ఎలా భరించగలదు తను? గత్యంతరం లేక, కన్నె చెర నుంచి విముక్తి కోరి రెండో పెళ్ళి వాడిని చేసుకొన్నావని సంఘం ప్రతి ఒక్కరూ, అనుక్షణం తనని చిత్రహింస పెడుతుంటే, ఇహ, ఈ పెళ్ళి చేసుకొని తను పొందగలిగే ఆనందం మాత్రం ఏముంటుంది? ఆమాటే జయతో అంది తను.

"మరి సమాజం విసిరే విసుర్లు భరించటం ఎలా?" తన మాటకి ఖస్సున లేచింది జయ.

"హు! సమాజం!సమాజం!!సమాజం!!! ఏందుకే? సమాజం — సమాజం అంటూ జీవితాన్ని నాశనం చేసుకుంటావు? నీ కోసం నీవు బ్రతకటం అలవాటు చేసుకో! సమాజం కోసం కాదు!! సమాజాన్ని పట్టించుకొంటే జీవితంలో ఒక్క అడుగు ముందుకువేయలేం. మంచిని సయితం మరుగు పరిచి చెడ్డగా చిత్రించి హేళనచేసే సమాజం మనది.

చదువు, సంస్కారం వున్న వనితలు తక్కువ మనసమాజంలో. పనికిరాని కబుర్లకి ప్రాధాన్యత యిచ్చే సోమరిపోతులే ఎక్కువ సమాజంలో.

ఆడదాన్ని ఆడదే అవహేళన చేసే ఈ సమాజంలో నువ్వేపని చేసినా అపహాస్యం ఎదురవుతూనే వుంటుంది. అంత మాత్రాన అవన్నీ పట్టించుకొని జీవితాన్ని నాశనం చేసుకుంటే ఎలా? ఎన్ని సంబంధాలు వచ్చాయి నీకు! అన్నింటినీ చెదరకొట్టావు! ఎందుకు ఈ సమాజాన్ని పట్టించుకొనేగా ??

నల్లగావుంటాడనో లేక, సన్నగా వుంటాడనో, కులం తక్కువవాడనో లేక, చదువు తక్కువవాడనో, యీ సమాజంలోని, సోమరి అమ్మలక్కలు అనడం, ఆ మాటలు విని వినడంతోనే, రోషంతో నువ్వో ప్రతిజ్ఞ చేసేసి ఆ సంబంధాన్ని కాదనటం—అంతేతప్ప, జీవితాన్ని గురించి సీరియస్‌గా ఆలోచించావా?

సరే, యింతవరకూ ఆలోచించి వుండవు ఇప్పుడయినా ఆలోచించు శ్రీకాంత్‌కి ఏం తక్కువ? ఆస్తి వుంది అందం వుంది. అధికారంగల హోదా వుంది అన్నిటినీమించిన అందమైన హృదయం వుంది. నీకూ, అతని మీద అత్యంత ప్రేమాభిమానాలు వున్నాయ్! మరెందుకు కాదనాలి? సమాజం ఏదో అంటుందనేనా ??

స్వప్నా! ఒకటిమాత్రం జ్ఞాపకం వుంచుకో!! మనం తీసుకొనే నిర్ణయాల మీదే ఆధారపడి వుంటుంది మన జీవిత పురోగమనం. ఒకోక్షణంలో తీసుకొనే నిర్ణయాలు జీవితంలో చందమామ చల్లదనాన్ని చిందించనూగలవు — లేదా భగ్గున మండే బడబాగ్నులని రగిలించనూ గలవు.

దేనికయినా బాధ్యులం మనం — మన నిర్ణయాలే!

ఇప్పటికయినా — ఓ మంచి నిర్ణయాన్ని తీసుకొని జీవితాన్ని నందన వనంలా తీర్చి దిద్దుకో స్వప్నా! ప్లీజ్ !!"

ఉద్వేగంతో ప్రబోధనాత్మకంగా చెప్పుకుపోయిన జయ మాటలు విని చలించిపోయింది తను. ఇప్పటికి కూడా జయ ఎదురుగా వుండి చెబుతున్నట్లుగా వుంది తనకు.

నిజమేనేమో!

సమాజం-సమాజం అంటూ, ఇలావచ్చిన అవకాశాలన్నీ జారవిడుచుకుంటే చివరికి తన బ్రతుకేమయిపోతుంది? ఇంకా అపహాస్యం పాలయిపోదూ ?

అప్పుడు మాత్రం యీ సమాజం వూరుకుంటుందా ?

"నీకీజన్మలో పెళ్ళి కాదు" అంటూ కాకుల్లా పొడిచేయరూ తనని! తనకి పెళ్ళి కాని రోజు, తన చెల్లెళ్ళకి మాత్రం ఎలా జరుగుతుంది పెళ్ళి ?

తన బ్రతుకుతోబాటు, వాళ్ళ బ్రతుకులు కూడా...

"నో! అలా జరగటానికి వీల్లేదు !!"

గట్టిగా అరిచింది— ఊహాలోకాల్లోంచి యీ లోకంలోకి వచ్చిన స్వప్న ఆవేశంగా. వాచీ చూసుకుంది. అయిదు అవస్తోంది. శ్రీకాంత్ వచ్చే టైమయ్యింది. తననిర్ణయం తెలుసుకోవాలనే ఆత్రుతతో మరి కొంచెం ముందే రావచ్చు శ్రీకాంత్. ఖంగారుగా డ్రస్సింగ్ టేబుల్ ముందుకు వెళ్ళింది. ఐదు నిముషాల్లో అప్సరసలా తయారయ్యింది. అంతలోనే స్కూటరు హారన్ విన్పించడంతో బయటకు పరుగు తీసింది.

శ్రీకాంత్ !

ఆమె హృదయం ఆనందంతో రెపరెపలాడింది. హుషారుగా—ఎదురు వెళ్ళి ఆహ్వానించింది స్కూటర్ పార్కు చేసి, చిరునవ్వుతో ఆమెను అనుసరించాడు, శ్రీకాంత్.

డ్రాయింగ్ రూమ్ నీట్‌గా వుంది. రూమ్‌లోని అలంకారాలని పరిశీలనగా చూస్తూ, స్వప్న చూపిన కుర్చీలో కూర్చున్నాడు శ్రీకాంత్.

"చాలా నీట్‌గా వుంచారే గదిని!"

శ్రీకాంత్ మాటకి, సిగ్గుతో నవ్వుతూ, "మన ఇంటిని యింతకంటె నీట్‌గా ఉంచుతానులెండి!" అంటూ లోనికి వెళ్ళింది స్వప్న కాఫీ తెచ్చేందుకు.

ఆమె సమాధానంవిని ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాడు శ్రీకాంత్. ఒక్కమాటలో తన నిర్ణయాన్ని తెల్పిన స్వప్నకు కృతజ్ఞతలు తెల్పాడు.

"థాంక్స్ చెప్పవలసింది మీరు కాదు! నేను!! కాఫీ తీసుకోండి." అంటూ కప్పు అందించింది స్వప్న.

సంతోషంతో కాఫీ కప్పు అందుకొని, సిప్ చేస్తూ టేబుల్‌మీది కవరు చూసి,

"అరె! ఇది నాకు రాసినకవరే!" అంటూ అందుకోబోయాడు ఆత్రుతగా.

"అది మీకు రాసిన కవరే అయినా, మీరు మాత్రం చదవకూడని కవరు!" అంటూ, అతని చేతిలోని కవరు అందుకొని, ముక్కముక్కలుగా చించి చెత్తబుట్టలోకి విసిరింది స్వప్న చిరునవ్వుతో.

అయోమయంగా ముఖం పెట్టిన శ్రీకాంత్‌తో,

"అది అంతే! అంతా తర్వాత చెబుతాను!! ఇహ పోదాంపదండి. పిక్చరుకు టైం అయ్యింది" అంటూ లేచింది.

శ్రీకాంత్ కూడా లేచి బయటకు నడిచాడు.

రూమ్‌కి తాళంవేసి, శ్రీకాంత్ వెనుక నడిచింది స్వప్న.

స్కూటరు మీద శ్రీకాంత్ విలాసంగా కూర్చున్నాడు.

అతని వెనుక స్వప్న!


హొందికగా కూర్చుంది.

హాయిగా వుందామె మనసుకు.

స్కూటరు కదిలింది స్పీడుగా.

సున్నితమయిన తన చేతితో — శ్రీకాంత్ నడుము చుట్టింది, స్వప్న సిగ్గుపడుతూనే.

స్కూటరు మరింత స్పీడందుకుంది!



హైదరాబాదు నోట్‌బుక్

ఉత్తమ కళా ప్రదర్శనం :


కొప్పున్నమ్మ ఏటు తిప్పినా అందమే అన్నది ఆడువారి సామెత. సమర్థుడైన వాడు ఏమిచేసినా బాగుంటుందన్నది ఈ సామెత సారాంశం. లక్నో విశ్వ విద్యాలయం కళావృత్తి కళాశాలలో లలిత కళాశాఖాధ్యక్షులైన ఆచార్య మదన్‌లాల్ నాగర్ వ్యష్టి చిత్ర ప్రదర్శనం చూచినప్పుడు నాకు పైన పేర్కొన్న సామెత జ్ఞాపకం వచ్చింది. మదన్ లాల్ సిద్ధహస్తుడైన కళాకారులు. ఆయనవ్యష్టి చిత్ర ప్రదర్శనాన్ని ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమీ, ఉత్తర ప్రదేశ్ లలిత కళాఅకాడెమీ సంయు



ఆచార్య మదన్‌లాల్ నాగర్

క్తంగా జూన్ 23వ తేదీనుంచి 29వ తేదీవరకు కళాభవన్‌లో నిర్వహించింది. ఈ ప్రదర్శనంలో మదన్‌లాల్ నాగర్ జలవర్ణ, తైలవర్ణ, గవాచవర్ణ [గ్వాష్]కలిసి వర్ణ [టెంపెరా] రేఖా చిత్రాలు 62 ఉన్నవి. ప్రాచీన సాంప్రదాయిక ఇతివృత్తాలు మొదలు నవీన ఇతివృత్తాలవరకు ఈ చిత్రాలు చిత్రించాయి. మొత్తంమీద తైలవర్ణచిత్రాలసంఖ్యే ఎక్కువ. ఆచార్య నాగర్ సమకాలీన ప్రకృతి దృశ్య చిత్రణను ప్రభావితంచేసిన ప్రముఖ ఉత్తర ప్రదేశ్ కళాకారులలో ఒకరు. లక్నో లలిత కళాశాల పట్టభద్రులు అనిల్‌కుమార్ హాల్దార్, ఎల్. ఎం. సేన్, బీరేశ్వర్ సేన్ వంటి సుప్రసిద్ధ కళాచార్యుల అంతేవాసిత్వంతో వివిధ ప్రక్రియల అంతు చూచిన వారు, దేశం నలుమూలలాపర్యటించి వివిధ దృశ్యాలనుచిత్రించి ప్రకృతిని ఆరాధించిన వారు కనుకనే ప్రకృతి దృశ్య చిత్రణంలో పరాకాష్ఠనందుకొన్నారు. తొలిరచనలలో

ఆయన ఉజ్జ్వల వర్ణాలను వాడారు. తర్వాతి రచనలలో రంగుల వాడకంలో నియంత్రణం చూపారు. కాని ఈ రెండు ప్రక్రియలలోను తను అంత రంగాన్ని ప్రకటించడంలో సఫలులయ్యారు. 35 సంవత్సరాల నిరంతరాన్వేషణలో విశిష్ట వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా నిరంతరం వికసిస్తూ, ఉన్నతకళాశిఖరాలను అందుకొన్నారు. ఆధునికకళావిమర్శకుల చూపును ఆయన క్రమపరిణామం తప్పించుకొనిపోవడం కష్టం. ఆయన రాష్ట్ర, కేంద్ర సన్మానాలు పొందారు. దేశ విదేశాలలోని వివిధ కేంద్రాలను ఆయన చిత్రాలు అలంకరించాయి. ఈ ప్రదర్శనంలోని గ్రామీణ జీవన చిత్రాలలో కిసాన్ తైలవర్ణ చిత్రం సహజతను పుక్కిలిస్తున్నది. ఎద్దు, దానిగంగడోలు ఊగిసలాడడం కనులగడుతున్నవి. కీర్తన్ — భజన కేవలం రేఖలతో సూచితమైన సుందర జలవర్ణ చిత్రం "సాకారస్వప్న"లో తల్లి తన తియ్యని కలలపంటను ముద్దాడడం సహజాతి సహజం. 'భారత వర్ష'కు ఎద్దును ప్రతీకగా చిత్రించడం చిత్రకారుని ఊహకు గొప్ప ఉదాహరణ. సహానుభూతి-



'దున్నపోతు' చిత్రం

చిత్రం ఎండిబీటలు వారిన భూమితో నిజంగా సానుభూతి కలిగిస్తున్నది. విజేత తైలవర్ణ చిత్రం అహంకారానికి మూర్తిగా చాల ఆకర్షిస్తుంది. 'పసనా' [స్వప్నం]లో కలలు కంటున్న వృషభం కలలుగనే నిరంతర కార్మికునికి ప్రతీకగా గొప్ప భావాన్ని వ్యక్తం చేస్తున్నది. నైనితాల్, కొండలపై మెట్లుమెట్ల వ్యవసాయం, గ్రామంలో ప్రాతఃకాలం, పల్లె వారిపల్లె, పంటచేలు, ధర్తీమా మున్నగు ప్రకృతి దృశ్య చిత్రాలు నేటి నగరాల వ్యంగ్య చిత్రాలవంటివి ఆచార్యనాగర్ సొత్తు. ఈ ప్రదర్శనను జూన్ 23వ తేదీన ప్రారంభించారు.

గంగా కావేరి పథకం :

సుప్రసిద్ధ ఇంజనీరు డాక్టర్ కె. ఎల్. రావు కేంద్రంలో మంత్రిగా ఉన్నప్పుడు గంగాకావేరి లింక్ పథకం రూపొందించారు. దానికి దాదాపు ఇరవై వేలకోట్ల రూపాయలు వ్యయమవుతుంది. ఇంత పెద్ద మొత్తం ఒకేసారి మదుపు పెట్టడం సాధ్యం కాదు గనుక దశలవారీగా ఈ పథకాన్ని అమలు చేయవలసి ఉంటుంది. దేశంలోని ఉత్తర

హైదరాబాద్ నోట్ బుక్

దక్షిణ పథాలలోని ముఖ్యనదులను కలుపుతూ ప్రధాన ప్రాంతాలలో జలాశయాలను నిర్మించి నీటిని నిలిపివేసి, అవసరమైనప్పుడు ఆ నీటిని విడ వడం ఈ పథకం ప్రధానాశయం. ఈ పథకంవల్ల నదీజలాలు వ్యర్థంకావు. భారతదేశంలో ఏటా తొంభయి జిల్లాల్లో కరువు ఏర్పడుతూంది. వీటిలో సగం జిల్లాలు దక్షిణ భారతంలోని కరువు నివారణ కోసం ఏటా కొన్నివందలకోట్లు వ్యయమవుతూంది. ఈ సంవత్సరం 500 కోట్లు ఖర్చుపెట్టారు. గంగా కావేరీ లింక్ పథకం అమలు పరిస్తే కరువు కాటకాలు శాశ్వతంగా రూపుమాసి పోతాయి. ఈ పథకాన్ని డాక్టర్ కె. ఎల్. రావు జూన్22న ఒక సమావేశంలో మరొకమారు వివరించారు. ఈ పథకాన్ని ఎంతత్వరగాపూర్తిచేస్తే అంత ప్రయోగ కరమని ఆయన నొక్కి చెప్పారు.

జంటనగరాల పిల్లలకు మరో వినోదం :

జంటనగరాల పిల్లలకు - వారికే ఎందుకు? ఏ పిల్లలకయినా, త్వరలో జవాహర్ లాల్ భవన్‌లో మరొక ఆకర్షణ ఉంటుంది. అది బుజ్జి రైలు. దక్షిణమధ్యరైల్వేనుండి ఈబుజ్జి రైలును నాలుగు లక్షల రూపాయలకు కొని బాలలకు వినోదం కల్పిస్తామని బాల్‌భవన్ డైరెక్టరు శ్రీమతి లీలా రంగనాథస్వామి జూన్ 13న పత్రికా ప్రతినిధు లకు తెలియజేశారు. ఈ రైలులో 150 మంది పిల్లలు ప్రయాణించవచ్చునట. బాల్‌భవన్‌లోని ఇందిరా ప్రియదర్శిని హాలుకు ఎయిర్ కూలింగ్ సౌకర్యం కలిగించి, హాలులో 35 ఎం. ఎం. ప్రొజెక్టర్ ఏర్పాటుచేసి, బాలల చిత్రాలను కూడా ప్రదర్శిస్తామని, దీనికి రెండు, మూడు లక్షలు వ్యయం కాగలదని, ఆమె తెలిపారు. బాలభవన్‌లో పిల్లలకోసం అదనంగా ఎయిరోమాడలింగ్, ఎలెక్ట్రానిక్స్, టైలరింగ్ కోర్సులు ప్రారంభించ మన్నామని, యుటినల వయొలిన్, మృదంగం, హార్మోనియం కోర్సులు ప్రారంభించామనికూడా ఆమె తెలిపారు.

ఉపశ్రుతి :

వాకున్న ఏదేని లేకనే పోనీ
వాడు పెదవుల పైన నవ్వున్న చాలు
సిరి సంపదలే పోనీ
మురిపెములే పోనీ
వరుడు వీడొకడున్న
పేరున్న చాలు—

అని ఎంత బాగా చెప్పాడోయ్ మల్లాది శివ రామశాస్త్రి— అన్నాడు నా మిత్రుడొకడు. ఇది స్వాతంత్ర్య సమరం సాగుతున్న కాలపు కవిత్వ మండీ. ఇప్పుడు నవ్వు, పేరు కాదు కావలసింది ఐశ్వర్యం, అధికారం కావలసినవి, కావాలి— అన్నారు ఈ కవిత వింటున్న మరొకరు.

— తిరుమల రామచంద్ర.

ఫెల్కొష్ని డైరి

వింత అచారం!

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీలేరు అనే గ్రామంలో వింత ఆచారం వున్నదట. రాత్రి వేళ ఆ వూరిలో మగవాళ్లు తమకిష్టం వున్న ఏ ఆడవారితోనయినా గడప వచ్చుట. వివాహమైన వారు గానీ, కానివారు గానీ ఎవరైనా తేడా లేదట. ఆ వూరికు ఎవరైనా అతిథి వస్తే ఆతనికి చక్కని అందమైన కన్నె పిల్లను ఆ రాత్రికి యిస్తారట. ఈ సీలేరు విశాఖ పట్టణానికి దగ్గరలో వున్నదట.

పెరిగిపోతున్న జనాభా!

ప్రపంచజనాభా పోయినఏడు లెక్కల ప్రకారం నాలుగొందల నలభైమూడుకోట్లు ఉన్నదట. ఈ జనాభాను యిలాగే పెరగనిస్తే 2025వ సంవత్సరంనాటికిది 830 కోట్లుగా మారేప్రమాదం ఉన్నదని ఐక్యరాజ్యసమితి వెల్లడించిందట. బావుంది. ఎవరి పిల్లల కెవరుపెళ్లిళ్ళు మానార్తు? మనవల్ని ఎత్తుకోవాలని ఎవరికుండదు ? నారు పోసినవాడు నీరుపోయడా ? పోయలేడా ?

బాధని మరిపించే ప్రేమ!

ప్రేమకూ బాధకూ వ్యతిరేక సంబంధం వున్నదని రీట్‌గర్స్ విశ్వవిద్యాలయానికి చెందిన బారికోమిశర్క్ అనే విజ్ఞానవేత్త అన్నారట. ప్రేమ అనగా లైంగిక కలయికఅనివిశదంచేస్తూ ఆడవారిలో లైంగికానుభవం కాలంలో శారీరక బాధలు తగ్గుతాయని, శరీరంలో వారికి బాధలు గానీ, నొప్పులు గానీ యీ లైంగిక అనుభవం కాలంలో తగ్గిపోతాయని అన్నారట. ప్రప్రథమంగా ఆయన ఆడ ఎలుకల మీద యీ ప్రయోగాన్ని చేశారట. వో ఆడ ఎలుక తోకకు ఎలక్ట్రిక్ షాక్‌ను ఏర్పరచి, అది విలవిల్లాడుతున్నప్పుడు దానితో మగ ఎలుకనుకలిపే సరికి ఆ ఆడ ఎలుక విలవిల్లాడటం మానేసిందట. షాకు శక్తిని హెచ్చుచేసేసరికి చివరికా ఎలుక తోక కొంచెం కాలినా ఆ లైంగికశక్తితో ఎలుకకేం అవలేదట. —ఆశ్చర్యమ్!

బలాత్కరింప బోయి భంగపడ్డ ఎస్. ఐ.!

నెల్లూరుకు చెందిన కావలిలో సబ్ఇన్స్పెక్టరు ఆఫ్ పోలీసు మిస్టర్ కె. వి. రెడ్డి ఒక యింట్లో జొరబడి తన పిల్లలతో నిద్రపోతున్న ఒకామెను బలాత్కరింప శక్తివంచన లేకుండా ప్రయత్నించాడట. ఆమె అరుపుతో ఆమె భర్త, పక్కింటివారు వచ్చి ఆమెను రక్షించి ఆ అభినవ కీచకుణ్ణి పట్టుకున్నారట. ఆమె జర్నలిస్టట. ఇంతకీ రెడ్డిగారికా కోర్కె ఎందుకు పుట్టిందో!★

ఆరోగ్యం, మజా, జోరూ తోడు జోడుగా



మీ కుటుంబానికి రుచికరమైన బోర్న్‌విటా యివ్వండి. బోర్న్‌విటాలో ప్రకృతిలోని మంచి లక్షణాలుగల కోకో, మాల్ట్, పాలు, పంచదార సమృద్ధిగా వున్నాయి.

ఇప్పుడు! ఎంతో పొదుపు పూర్తిగా ఒక రూపాయి పొదుపు రీఫిల్ ప్యాక్ కొన్నప్పుడు

క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా

దీన్లోని మంచి లక్షణాలన్నీ మీకోసం


ఉత్తరాలు

కార్టూన్స్

శ్రీదేవి ముఖచిత్రంలో వెలువడిన ఆంధ్ర పత్రికలో వ్యాసాలు విజ్ఞానదాయకంగా ఉన్నాయి. వీరాజీగారి వెల్లుల్లిపాయపై ధర్మమీమాంస చదివాను. వెల్లుల్లి నేలలో దొరుకుతుంది. కాబట్టి మసాలాదినుసు కాయగూర అనేకన్నా దుంప అంటే బాగుంటుందేమో! బృహస్పతి తోకతో శని ని కొట్టబోతున్నాడు. నిజంగా ఇది అపూర్వమే విశేషాలను వివరంగా వ్రాసినందుకు అభినందనలు, 14 మొహాల గడియారం ఇంకా వివరంగా వ్రాస్తే బాగుండేది. ఈ వారం కార్టూన్స్ అన్నీ బాగున్నాయి. రిజల్ట్సపై కార్టూన్స్ హైటెగా ఉన్నాయి. లోకంపోకడ—వూ మెన్ కార్టూన్స్ వ్యంగ్యంగా ఉన్నాయి

వల్లభనేని హనుమయ్యచౌదరి (వడాలి) ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.



దర్శకత్వం: వి. మధుసూదనరావు నిర్మాతలు: జి. గోపీమురళి, 'జ్యోతి' కుమారస్వామి